PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 301 | విజయవాడ, బుధవారం 5 జూన్ 2024 | 10 పేజీలు + 8 వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 5 June 2024 | Rs



రాష్ట్రంలో ఇలా..

పార్టీ	అసెంబ్లీ	లోక్‌సభ
టిడిపి	135	16
జనసేన	21	2
బిజెపి	8	3
వైసిపి	11	4
మొత్తం	175	25

టిడిపి కూటమి ప్రభంజనం

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభంజనం సృష్టించింది. శాసనసభతో పాటు లోక్‌సభ స్థానాల్లోనూ కూటమి పూర్తిస్థాయిలో ఆధిక్యత సాధించింది. ఒక్కమాటలో చెప్పాలంటే వార్ వన్‌సైడ్‌గా మారింది. 'దేశం మొత్తం రాష్ట్రం వైపు చూసేలా..... ప్రపంచం నివ్వెరపోయేలా' అంటూ వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డే చెప్పిన విజయాన్ని టిడిపి కూటమి సొంతం చేసుకుంది. 175 అసెంబ్లీ స్థానాలకు గానూ టిడిపి కూటమి ఏకంగా 164 స్థానాలను దక్కించుకుంది. కూటమిలోని టిడిపి 135 స్థానాల్లో విజయం సాధించగా, పవన్‌కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పోటీచేసిన అన్ని స్థానాల్లోనూ విజయకేతనం ఎగురవేసి నూరుశాతం స్ట్రైక్‌రేట్‌ను సాధించింది. బిజెపి 8 స్థానాల్లో గెలుపొందింది. గత ఎన్నికల్లో 151 స్థానాల్లో విజయం సాధించి అధికారం చేపట్టిన వైసిపికి ఈసారి ప్రతిపక్ష పార్టీ హోదా కూడా దక్కలేదు. అధికారంలో ఉన్నన్నాళ్లు అవినీతికి, నిరంకుశత్వ విధానాలకు చిరునామాగా మారిన ఆ పార్టీ ప్రజలకు పూర్తిగా దూరమైంది. జిల్లాలకు జిల్లాలను టిడిపి కూటమి స్వీప్ చేస్తే వైసిపి కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ ముఖ్యనేతలతోపాటు గంపగుత్తగా మంత్రులందరూ ఓటమి పాలయ్యారు. సొంత నియోజకవర్గం పులివెందులలో గత ఎన్నికలతో పోలిస్తే జగన్ మెజార్టీ సైతం తగ్గింది. ఘోర ఓటమి అనంతరం జగన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను గవర్నర్‌కు పంపారు. లోక్‌సభ స్థానాల్లోనూ ఇదే పరిస్థితి. 16 స్థానాల్లో టిడిపి, రెండు స్థానాల్లో జనసేన గెలుపొందింది. రాష్ట్రానికి పదేపదే ద్రోహం చేసి, తాజా ఎన్నికల్లో కూటమి భాగస్వామిగా ఆరుస్థానాల్లో బరిలోకి దిగిన బిజెపిపై ప్రజాగ్రహం స్పష్టంగా కనిపించింది. మూడు లోక్‌సభ స్థానాల్లోనే బిజెపి అభ్యర్థులు విజయం సాధించారు. వైసిపి నాలుగు లోక్‌సభ స్థానాలతో సరిపెట్టుకుంది.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

ఎన్‌డిఎ	'ఇండియా'	ఇతరులు
293	233	17

(రాత్రి 11.45 గంటలకు ఉన్న సమాచారం - గెలుపు, ఆధిక్యం కలిపి)

బిజెపికి భంగపాటు

కూటమి గెలిచినా సొంతంగా మెజార్టీ కోల్పోయింది

యుపిలో గట్టి ఎదురుదెబ్బ

తెలుగునాట సీట్లు పెరగడం ప్రమాదానికి సంకేతం



పద్దెనిమిదో లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు మోడీ, బిజెపిలకు దిమ్మ తిరిగే తీర్పునిచ్చారు. ఈసారి 400 సీట్లు దాటుతాం అని ప్రగల్భాలు పలికిన మతతత్వ నిరంకుశ మోడీ అండ్ కోకు భారత ఓటర్లు కీలెరిగి వాత పెట్టారు. ఉన్న మెజార్టీని కూడా ఊడబెరికి సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు మిత్రుల మద్దతు కోసం వెంపర్లాడేలా చేశారు..బిజెపికి గుండెకాయ లాంటి హిందీ బెల్టులో అందునా 80 స్థానాలతో అతి పెద్ద రాష్ట్రంగా ఉన్న యుపిలో ఆ పార్టీకి కోలుకోలేని గట్టి ఎదురు దెబ్బ తగిలింది. రాముడి పేరుతో బిజెపి ఆడుతున్న రాజకీయాన్ని అయోధ్య ప్రజలు ఛీత్కరించారు. దక్షిణాదిలో కర్ణాటక, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలతో కలిసి బలం పెంచుకోవడం, ఒడిషా అసెంబ్లీలో మొన్నటివరకు మిత్రపక్షంగా ఉన్న బిజెడిని అణగదొక్కి అక్కడ అధికారం చేజిక్కించుకోవడం ఒకింత ఆందోళన కలిగించే పరిణామం. నిరుద్యోగం, అధిక ధరలు, అవినీతి, దిగజారుతున్న జీవన ప్రమాణాలు వంటి ప్రజా సమస్యలను గాలికొదిలేసి మత విద్వేషాలు రెచ్చగొట్టడం,ప్రతిపక్ష పార్టీ నాయకులపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు చేయించడం, ప్రజాస్వామ్యంపైన, రాజ్యాంగం పైన ఎడాపెడా దాడి చేయడం వంటి మోడీ ప్రభుత్వ నిరంకుశ పోకడలపై ప్రజల్లో గూడుకట్టుకున్న వ్యతిరేకతను ఈ తీర్పు ప్రతిబింబించింది. గత లోక్‌సభలో సొంతంగా 303 స్థానాలు కలిగిన బిజెపి ఈ సారి 241 వద్దే ఆగిపోయింది. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి కూడా చావు తప్పి కన్నులొట్టబోయిన చందంగా 292 సీట్ల మార్కుకు చేరింది. 2019లో ఎన్డీయే కూటమికి 353 సీట్లు లభించాయి. గత సారితో పోల్చితే ఎన్‌డిఎ సీట్ల సంఖ్య, ఓట్ల శాతం రెండు తగ్గాయి. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అన్న నినాదంతో ముందుకొచ్చిన 'ఇండియా బ్లాక్' మంచి ఫలితాలనే సాధించింది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వామపక్షాల బలం గత సారి కన్నా స్వల్పంగా మెరుగుపడింది. మొత్తం మీద ఈ తీర్పు మతోన్మాద, నిరంకుశ పార్టీలకు ఒక హెచ్చరిక.

(మరిన్ని వివరాలు లోపలి పేజీల్లో)

దుష్పరిపాలనపై ప్రజాగ్రహం : సిపిఎం




సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఆ పార్టీ కార్యదర్శి వి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన భారాలు, విచ్చలవిడి అవినీతి, అరాచక పాలన, నిరంకుశ విధానాల వల్ల ప్రజాగ్రహం వ్యక్తమైందని, అది ఫలితాల్లో కనిపించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో బిజెపి పోటీచేసిన ఆరు పార్లమెంటు స్థానాల్లో మూడు స్థానాల్లో ఓడించడం రాష్ట్రానికి కేంద్రం చేసిన ద్రోహానికి ప్రజల స్పందనని తెలిపారు. రాష్ట్రంలో రెండు శిబిరాల వారూ విచ్చలవిడిగా డబ్బు పంచారు. వారి మధ్య హోరాహోరీ పోటీ నడిచిన నేపథ్యంలో ఇండియా బ్లాకు పార్టీలకు ఆశించిన స్థాయిలో ఓట్లు రాలేదు. అయినా అరకు పార్లమెంటులో సిపిఎంకు లక్షకుపైనా ఓట్లు రావడం హర్షణీయమని పేర్కొన్నారు. రంపచోడవరం అసెంబ్లీ స్థానంలో గతంకన్నా ఓట్లు పెరిగాయని, సిపిఎం పోటీచేసిన ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు మిగిలిన రాష్ట్రంలో ఇండియా బ్లాకు పార్టీలకు ఓటు వేసిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నిరంకుశ పాలనకు తిరస్కారం : సిపిఐ




ఎపి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో వైసిపి ఓటమి.. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ నిరంకుశ పాలనకు ప్రజలిచ్చిన తిరస్కారమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తెలిపారు. కక్షసాధింపు రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజల తీర్పు అని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా ఉద్యమాలను అణచివేసి పోలీసు రాజ్యంగా నడిపించారని, ప్రతిపక్ష నేతలపై వేధింపులు, బెదిరింపులు, అక్రమ అరెస్టులు చేశారని అన్నారు. అమరావతి రాజధానిని నిర్వీర్యం చేసేలా మూడు ముక్కలాట ఆడారని పేర్కొన్నారు. పది లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాళా తీయించారని తెలిపారు. అన్ని రకాల భారాలు పెంచారని, అభివృద్ధి అనే మాటను జగన్ ప్రభుత్వం అటకెక్కించిందని, ఫలితంగా ఓటమి చవిచూసిందని పేర్కొన్నారు.

రాష్ట్రం గెలిచింది.. ప్రజలు గెలిచారు : టిడిపి



రాష్ట్రం గెలిచింది.. ప్రజలు గెలిచారు అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఓట్ల వెల్లువతో టిడిపి-జనసేన-బిజెపి కూటమిని ఆశీర్వదించిన రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు అని మంగళవారం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాడి గెలిచామని పేర్కొన్నారు. దెబ్బతిన్న రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకునేందుకు కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు కట్టుబడి ఉన్న నరేంద్ర మోడీ, అమిత్ షా, జెపి నడ్డాలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. తమ కూటమి కార్యకర్తలు, నేతల కఠోర శ్రమ, అంకితభావం ఫలితంగా ఈ చారిత్రాత్మక విజయం సాకారమైందని తెలిపారు. చివరి ఓటు కూడా పడే వరకు తెగించి పోరాడిన తీరు అద్భుతమని, కూటమి నేతలు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు.

మోడీకి నైతిక ఓటమి : కాంగ్రెస్



ప్రజా తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నాం. రాజ్యాంగాన్ని కాపాడటంలో తొలి విజయం సాధించాం. మోడీకి, ప్రజలకు మధ్యనే ఈ పోరు అని మొదటి నుంచి చెబుతున్నాం. ఈ సారి ప్రజలు ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వలేదు. కానీ ప్రజలు మోడీకి వ్యతిరేకంగా ఉన్నారని స్పష్టమైన సందేశమిచ్చారు. ఇది మోడీకి రాజకీయంగానే గాక, నైతిక పరాజయం కూడా. కాంగ్రెస్, ఇండియా ఫోరం ఈ ఎన్నికల్లో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంది. ప్రభుత్వ యంత్రాంగం అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా ప్రజలు ఇంతటి విజయాన్ని అందించారు. ఇది ప్రజాస్వామ్యానికి దక్కిన విజయం.

1లక్షా 23 వేల 129

- అరకు పార్లమెంట్‌లో సిపిఎం ఓట్లు
- అప్పలనర్సకు జనాదరణ

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

అరకు పార్లమెంట్ స్థానంలో సిపిఎం అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స 1,23,129 ఓట్లు తెచ్చుకొని మూడో స్థానంలో నిలిచారు. బిజెపి అభ్యర్థి కొత్తపల్లి గీతపై వైసిపి అభ్యర్థి గుమ్మ తనూజా రాణి 50,580 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తనుజా రాణికి మొత్తం 4,77,005 ఓట్లు, బిజెపి అభ్యర్థి కొత్తపల్లి గీతకు 4,26,425 ఓట్లు నమోదయ్యాయి. ఇక్కడ 13 మంది అభ్యర్థులు పోటీ చేశారు. గెలుపుకోసం వైసిపి, బిజెపి అభ్యర్థులు, పార్టీలు కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు. సిపిఎం అభ్యర్థి కోసం ఆ పార్టీ ప్రచార సామగ్రికి మినహా ఇతర ఖర్చులేవీ పెట్టకపోయినా లక్ష ఓట్లు దాటి రావడం గమనార్హం. గతం కన్నా సిపిఎంకు ఆదరణ పెరిగింది. గిరిజనులు, ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలపై సిపిఎం, గిరిజన సంఘం అనేక పోరాటాలు చేశాయి. జిఒ నెంబర్ 3 రద్దుకు వ్యతిరేకంగా గిరిజన సంఘం చేసిన పోరాటం కీలకమైనది. సవర భాషా విద్యా వలంటీర్లను కొనసాగించాలని పోరాడారు. అటవీ హక్కుల చట్టం, 1/70 చట్టం పరిరక్షణ కోసం, శతశాతం గిరిజనులు ఉన్న గ్రామాలను 5వ షెడ్యూల్‌లో చేర్చాలని అనేక ఉద్యమాలు నిర్వహించారు.

ఏజెన్సీలోని అనేక జీవగెడ్డలపై మినీ రిజర్వాయర్లు నిర్మించాలని, గిరిజన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ దీర్ఘకాలికంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. గిరిజన ప్రాంతంలో వైద్య, వైద్య సదుపాయాల మెరుగు కోసం, అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కోసం పోరాటాలు చేశారు. ఈ పోరాటాలన్నీ గిరిజనుల్లో సిపిఎంపైనా, అప్పలనర్సపైనా విశ్వాసాన్ని పెంచాయి. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇతర అభ్యర్థులకు ఓట్లు వేసినవారు సైతం ఎంపి స్థానంలో సిపిఎంకు ఓటు వేశారు. మతసామరస్యం కోసం గట్టిగా నిలిచే పార్టీ అదేనని మైనార్టీలు నమ్మారు. ఆదిమ గిరిజన తెగలవారు సైతం సిపిఎం అభ్యర్థికి పెద్ద సంఖ్యలో ఓట్లు వేశారు.

సిపిఎం అసెంబ్లీ అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు

సిపిఎం రంపచోడవరం అభ్యర్థి లోతా రామారావుకు 21,265 ఓట్లు, విజయవాడ సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావుకు 4,887, గాజువాక అభ్యర్థి ఎ.జగ్గునాయుడుకు 3,970, కురుపాం అభ్యర్థి మండంగి రమణకు 3,923, పాణ్యం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్‌కు 3,081, మంగళగిరి అభ్యర్థి జొన్నా శివశంకరరావుకు 2,629, నెల్లూరు సిటీ అభ్యర్థి మూలం రమేష్‌కు 2038, గన్నవరం అభ్యర్థికి 1,219 ఓట్లు వచ్చాయి.

బిజెపికి ఎదురు దెబ్బ

ప్రజా తీర్పుపై సిపిఎం

న్యూఢిల్లీ : 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బిజెపికి పెద్ద ఎదురు దెబ్బ అని సిపిఎం పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది. గత రెండు ఎన్నికల్లోనూ లోక్‌సభలో వచ్చిన మెజారిటీ ఈసారి తుడిచిపెట్టుకుపోయిందని పేర్కొంది. ఈ ఎన్నికల్లో 400సీట్లు గెలుస్తామని పదే పదే ప్రగల్భాలు పలికిన నరేంద్ర మోడీ చుట్టూ నిర్మించిన అజేయుడనే ఇమేజికి ఇది గట్టి ఎదురు దెబ్బ అని పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది.

ప్రతిపక్షాలపై దాడులు, కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం, ధన బలాన్ని విచ్చలవిడిగా ఉపయోగించిన నేపథ్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ నిరంకుశ దాడులకు దీటుగా ఎదురొడ్డి రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, పౌర హక్కుల పరిరక్షణ కోసం దృఢంగా నిలిచిన ప్రజలకు పొలిట్‌బ్యూరో అభినందనలు తెలియచేసింది. నిరుద్యోగం, ధరల పెరుగుదల, వ్యవసాయరంగ దుస్థితి, ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై దాడులు వంటి అంశాలను చేపడుతూ ఇండియా బ్లాక్ విశ్వసనీయమైన రీతిలో ప్రచారం నిర్వహించింది. మోడీ, బిజెపి సాగిస్తున్న మతోన్మాద విషపూరిత ప్రచారాన్ని గణనీయంగా అడ్డుకోగలిగింది.

అందరికీ సమాన అవకాశాలు వుండేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకున్నట్లైతే ఈ ఫలితాలు బిజెపికి, ఎన్‌డిఎకి మరింత ప్రతికూలంగా వుండేవని పొలిట్‌బ్యూరో పేర్కొంది. నరేంద్ర మోడీ రెచ్చగొట్టే రీతిలో సాగించిన మతోన్మాద, విద్వేష ప్రచారాన్ని అడ్డుకోవడంలో, ఎన్నికల నిబంధనావళిని కచ్చితంగా అమలు చేయడంలో ఘోరంగా విఫలమవడం ఎన్నికల కమిషన్ ప్రతిష్టకు మాయని మచ్చగా మిగిలిపోతుందని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

సిపిఎం, వామపక్షాలు ఈ ఎన్నికల్లో తమ సీట్ల సంఖ్యను స్వల్పంగా మెరుగుపరుచుకున్నాయి. పూర్తి స్థాయిలో ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత మరింత వివరణాత్మకమైన విశ్లేషణ వుంటుందని తెలిపింది.

ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, ప్రజల జీవనోపాధులపై జరిగే దాడులను ప్రజలు సహించరనడానికి ఈ తీర్పు ఒక స్పష్టమైన సంకేతమని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

ఊహించలేదు.. 'ఆ' ప్రేమ ఏమైందో...!

- జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



ఎన్నికల్లో ఇటువంటి ఫలితాలు వస్తాయని ఊహించలేదని వైసిపి అధినేత, సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ఫలితాలు తనను ఆశ్చర్య పరిచాయని, పెద్దపెద్దవారితో వున్న కూటమి గెలిచిందని అన్నారు. చంద్రబాబునాయుడుకు, పవన్‌కల్యాణ్‌కు, కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలిపారు. 'మహిళలకు, అవ్వాతాతలకు, వికలాంగులకు, రైతులకు ఎంతో చేశాం. వారి ప్రేమ అంతా ఏమైందో అర్థం కావడం లేదు' అని ఆయన అన్నారు. 54 లక్షల మంది రైతులకు మంచి చేశామన్నారు. రాష్ట్రంలో మొత్తం కోటి ఐదు లక్షల మంది పొదుపు మహిళలకు మంచిచేశామని తెలిపారు. పిల్లల భవిష్యత్ బాగుండాలని ఇంగ్లీష్‌మీడియంను ప్రవేశపెట్టామన్నారు. మేనిఫెస్టోను చిత్తశుద్ధితో 99శాతం అమలు చేశామన్నారు. ఇంత చేసినా ఆ ఓట్లు ఏమయ్యాయో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల తీర్పును అంగీకరిస్తున్నామని చెప్పారు. కూటమి ఎన్ని కుట్రలు చేసినా 40 శాతం ఓటు బ్యాంకు షేర్‌ను తగ్గించలేకపోయారని తెలిపారు. కిందపడినా గుండె ధైర్యంతో మళ్లీ పైకి లేస్తామన్నారు. ప్రతిపక్షంలో ఉండడం పోరాటాలు చేయడం తనకు కొత్త కాదని, ఎవరూ అనుభవించని రాజకీయ కష్టాలు అనుభవించానని తెలిపారు. భవిష్యత్తులో తనను రాజకీయంగా, వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టే పరిస్థితి వచ్చినా వెనక్కు తగ్గనని, ధైర్యంగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలుస్తానని చెప్పారు.



గన్నవరం ఎయిర్‌పోర్టులో పవన్ కల్యాణ్‌కు ఘనస్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

9న ప్రమాణ స్వీకారం..!

- పవన్‌తో చంద్రబాబు భేటీ
- నేడు ఢిల్లీకి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. మంగళవారం సాయంత్రం టిడిపి కార్యాలయం నుంచి నేరుగా జనసేన కార్యాలయానికి చంద్రబాబు వెళ్లారు. అక్కడ పవన్‌కల్యాణ్‌తో సమావేశమయ్యారు. ఎన్‌డిఎ ఎన్నికల్లో ఘనవిజయం సాధించడంతో పవన్, చంద్రబాబు ఇరువురూ పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ తన కొడుకు అకీరాను చంద్రబాబుకు పరిచయం చేశారు. ఈ నెల 9న ప్రమాణ స్వీకారం చేసే అంశంపై పవన్‌తో చర్చించినట్లు తెలిసింది. అమరావతిలోనే ప్రమాణ స్వీకారం నిర్వహించాలని పవన్‌తో చర్చించినట్లు సమాచారం. బిజెపి ఎపి వ్యవహారాల ఇన్‌ఛార్జి సిద్ధార్థ్‌నాథ్ సింగ్.. చంద్రబాబును కలిశారు. ఎన్‌డిఎ విజయం సాధించడంతో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు బుధవారం ఢిల్లీ వెళ్లనున్నారు. అక్కడ జరిగే ఎన్‌డిఎ కూటమి సమావేశానికి ఆయన హాజరు కానున్నారు.

చంద్రబాబుకు ఘన స్వాగతం

టిడిపి కార్యాలయంలో చంద్రబాబుకు ఘన స్వాగతం లభించింది. మంగళవారం సాయంత్రం ఉండవల్లి నివాసం నుంచి కార్యాలయానికి ఆయన చేరుకున్నారు. అప్పటికే పెద్దయెత్తున చేరుకున్న పార్టీ కార్యకర్తలు, నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా కార్యాలయంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'సిఎం సిఎం' అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం ఆయన పార్టీ ముఖ్యనేతలతో సమావేశం ఏర్పాటుచేసి పలు అంశాలపై చర్చించారు. టిడిపి కార్యాలయంలో సంబరాలు అంబరాన్నంటాయి. పలుచోట్ల నుంచి టిడిపి కార్యాలయానికి తరలివచ్చిన కార్యకర్తలు భారీగా బాణసంచా పేల్చారు. టిడిపి కార్యాలయం వద్ద, చంద్రబాబు నివాసం వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. అటువైపు వచ్చే వాహనాలను దారి మళ్లించారు.

సంబరాల్లో నారా-నందమూరి కుటుంబ సభ్యులు

ఎన్నికల్లో ఘన విజయం సాధించడంతో నారా-నందమూరి కుటుంబ సభ్యులు సంబరాలు చేసుకున్నారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఈ వేడుకలు జరిగాయి. చంద్రబాబు మనవడు దేవాన్ష్‌తో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి, వసుంధర, రామకృష్ణ తదితరులు ఉన్నారు.





తీర్పు - 2024



సిఎం పదవికి జగన్ రాజీనామా

- గవర్నర్ ఆమోదం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్నికల్లో ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌కు మంగళవారం పంపించారు. రాజీనామాను గవర్నర్ వెంటనే ఆమోదించారు, కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన కోరారు.



వైసిపి కార్యాలయం వద్ద ఉద్రిక్తత

- ప్రదర్శనగా వచ్చిన టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికల ఫలితాల వెల్లడి అనంతరం మంగళవారం వైసిపి కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కొందరు వైసిపి కార్యాలయం వద్దకు ప్రదర్శనగా వెళ్లి, అక్కడ సంబరాలు చేసుకున్నారు. వీరిలో కొందరు వైసిపి కార్యాలయంలోకి దూసుకువెళ్లి, దాడి చేయడానికి ప్రయత్నించారు. దీంతో కార్యాలయంలో ఉన్న వైసిపి శ్రేణులు కూడా ఎదురుదాడికి సిద్ధమయ్యారు. దీంతో అక్కడ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించే పోలీసులు అప్రమత్తం అయి తెలుగుదేశం కార్యకర్తలను అక్కడినుండి పంపించేశారు. అలాగే వైసిపి కార్యాలయంలో వున్న సిబ్బందిని, మీడియా ప్రతినిధులను బయటకు పంపివేశారు. వైసిపి కార్యాలయంవైపు వచ్చే రోడ్లకు ఇనుపకంచెతో భద్రత ఏర్పాట్లను చేశారు. ఆ కార్యాలయ పరిసరాల్లోకి ఎవరినీ వెళ్లనీయకుండా భద్రతా ఏర్పాట్లు చేశారు.

గుంటూరు లోక్‌సభ స్థానంలో సిపిఐ అభ్యర్థికి వచ్చిన ఓట్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గుంటూరు పార్లమెంట్‌లో సిపిఐకి 8,637 ఓట్లు పోలయ్యాయి. అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థులకు విజయవాడ వెస్ట్‌లో 3,723 ఓట్లు, అనంతపురం 2,838, రాజంపేట 1,009, విశాఖ వెస్ట్ 999, తిరుపతి 464, కమలాపురం 1,092, పత్తికొండలో 1,956 ఓట్లు పోలయ్యాయి. తెనాలిలో సిపిఐ ఎంఎల్ అభ్యర్థికి 307 ఓట్లు వచ్చాయి.

చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కెసిఆర్ అభినందనలు


ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

'ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో విజయం సాధించిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లకు నా అభినందనలు. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను కొనసాగిస్తూ...సమస్యలను పరిష్కరించుకుంటూ...అభివృద్ధి పథం వైపు సాగుదాం. అద్భుతమైన విజయాన్ని అందించిన ఓటర్లకు ధన్యవాదాలు' ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈమేరకు మంగళశారం ట్వీట్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లకు , బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

అమరావతికి మళ్లీ కళ

- ఐదేళ్లుగా ముళ్ల తుప్పలతో నిండిన నగరం
- ఆందోళన విరమణపై జెఎసి నిర్ణయం


సంబరాలు చేసుకుంటున్న రాజధాని జెఎసి నాయకులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఐదేళ్లుగా ముళ్ల తుప్పలతో నిండిన రాజధాని అమరావతికి మళ్లీ కళ వచ్చింది. ఈ ప్రాంతాన్ని గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. మూడు రాజధానుల పేరుతో అభివృద్ధిని పక్కనపెట్టింది. మాస్టర్ ప్లానులో మార్పులు చేర్పులు చేసింది. దీనిపై రైతులు ఐదేళ్లుగా ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో టిడిపి అధికారంలోకి రావడంతో మరలా అమరావతి వ్యవహారాన్ని ముందుకు తీసుకురానున్నారు. 9న అమరావతిలోనే ప్రమాణ స్వీకారం చేస్తారనే ప్రచారంతో నడుస్తోంది. దీంతో తుళ్లూరు, మందడం, వెంకటపాలెం, వెలగపూడితోపాటు అన్ని శిబిరాల్లోనూ రైతులు స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఇప్పటి వరకూ నిర్వహించిన శిబిరాల విరమణ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై త్వరలోనే తేదీ ప్రకటిస్తామని ఐక్య కార్యాచరణ సమితి నాయకులు తెలిపారు. ఈ ఐదేళ్లలో రైతులపైనా పోలీసులు పెద్దయెత్తున కేసులు నమోదు చేశారు. అరెస్టులు చేశారు. కనీస ప్రదర్శనలకు అనుమతినివ్వకుండా వేధింపులకు పాల్పడ్డారు. దీనిపై రైతులు కోర్టులను కూడా ఆశ్రయించారు. అలాగే సిఆర్‌డిఎ చేస్తున్న మాస్టర్‌ప్లాను మార్పులపైనా, మూడు రాజధానుల ప్రకటనపైనా రైతులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో కోర్టు మూడు రాజధానుల అంశానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. అంతకముందు ఇదే అంశంపై అసెంబ్లీలో బిల్లు పెట్టిన ప్రభుత్వం దాన్ని వెనక్కు తీసుకుంటూ ప్రకటన చేసింది. విశాఖలో రాజధాని అంటూ అక్కడ రిషికొండను ధ్వంసం చేసి భారీ ఎత్తున భవనాలు నిర్మించారు. వందల కోట్లు ఖర్చు చేశారు. అమరావతి నిర్మాణం కోసం తీసుకొచ్చిన వస్తువులను దొంగలు ఎత్తుకుపోతున్నా ప్రభుత్వం మిన్నకుండి పోయింది. చివరకు రైతులే వాటిని అడ్డుకోవాల్సి వచ్చింది. అలాగే చట్ట ప్రకారం రైతులకు చెల్లించాల్సిన వార్షిక కౌలు కూడా నిరంతరం పెండింగ్ పెడుతుండటంతో దానికోసమూ రైతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయాల్సి వచ్చింది. ఇలా ప్రభుత్వం చట్టపరంగా చేయాల్సిన పనులను పక్కనపెట్టేయడం, పట్టించుకునేవారు లేకపోవడంతో ప్రతిదీ కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రికీ వేయనన్ని మొట్టికాయలు హైకోర్టు సిఎంకు, వైసిపి ప్రభుత్వానికి వేసింది. ఎన్నికల్లో టిడిపి గెలవడంతో అమరావతికి మంచి రోజులు వచ్చాయని రైతు ప్రతినిధులు రామారావు, నరసింహారావు పేర్కొన్నారు.

భారీ మెజార్టీ సాధించిన అభ్యర్థులు

- విశాఖ పార్లమెంట్ 5,04,247, గాజువాక అసెంబ్లీ 95,235 ఓట్లు



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికల్లో పలువురు అభ్యర్థులు ఎవరూ ఊహించనంతగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేయడంతో పాటు పలువురు అభ్యర్థులు భారీ మెజార్టీని నమోదు చేసుకోవడం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 50వేల మెజార్టీ కంటే ఎక్కువ సాధించిన అభ్యర్థులు గణనీయంగానే ఉన్నారు. రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో గాజువాక టిడిపి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు 95,235 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఆయన తర్వాత భారీ మెజార్టీని భీమిలి టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు 92,401 ఓట్లు సాధించారు. మంగళగిరి నుంచి టిడిపి అభ్యర్థి నారా లోకేష్ 91,413 ఓట్ల తేడాతో విజయం సాధించారు. పోటీ చేసిన మహిళా అభ్యర్థులో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మాధవి 51,150 ఓట్ల మెజార్టీ సాధించి రికార్డు సృష్టించారు.

చంద్రబాబు, జగన్, పవన్ కల్యాణ్‌ల మెజారిటీ

పార్టీ అధ్యక్షులుగా విజయం సాధించిన వారిలో కుప్పం నుంచి చంద్రబాబునాయుడు 48,006 ఓట్లతో గెలుపొందారు. పులివెందుల నుంచి వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి 61,687తో గెలుపొందారు.. పిఠాపురం జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ 70,279 ఓట్లతో గెలుపొందారు.

నియోజకవర్గం పేరు	అభ్యర్థి పేరు	పార్టీ	మెజార్టీ
అనకాపల్లి	కొణతాల రామకృష్ణ	జనసేన	65,864
భీమవరం	పులపర్తి రామాంజనేయులు	జనసేన	66.974
ఏలూరు	బడేటి రాధాకృష్ణ	టిడిపి	62,388
గుడివాడ	వెనిగళ్ల రాము	టిడిపి	52000
జగ్గంపేట	జ్యోతుల నెహ్రూ	టిడిపి	52,676
కాకినాడ సిటీ	వనమాడి కొండబాబు	టిడిపి	56,572
కాకినాడ రూరల్	పంతం నానాజి	జనసేన	72,040
కొత్తపేట	బండారు సత్యానందరావు	టిడిపి	56,479
కోవూరు	వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి	టిడిపి	54,583
మచిలీపట్నం	కొల్లు రవీంద్ర	టిడిపి	50,242
నెల్లూరు సిటీ	పొంగూరు నారాయణ	టిడిపి	72,489
పాలకొల్లు	నిమ్మల రామానాయుడు	టిడిపి	67,945
పెనమలూరు	బోడె ప్రసాద్	టిడిపి	59.915
పెందుర్తి	పంచకర్ల రమేష్‌బాబు	జనసేన	81,870
రాజమండ్రిసిటీ	ఆదిరెడ్డి వాసు	టిడిపి	71,404
రాజమండ్రి రూరల్	గోరంట్ల బుచ్చయ్య చౌదరి	టిడిపి	64,090
శ్రీకాకుళం	గోండ్రు శంకర్	టిడిపి	52,521
తాడేపల్లి గూడెం	బొమ్మిశెట్టి శ్రీనివాస్	జనసేన	62,492
తిరుపతి	ఆరణి శ్రీనివాసులు	జనసేన	61,956
ఉండి	రఘురామకృష్ణమరాజు	టిడిపి	56,777
విజయవాడ సెంట్రల్	బొండా ఉమమహేశ్వరరావు	టిడిపి	68,886
విశాఖ ఈస్ట్	వెలగపూడి రామకృష్ణబాబు	టిడిపి	70,877
విశాఖ దక్షిణం	సిహెచ్ వంశీకృష్ణ	జనసేన	64,594
విజయనగరం	అతిది గజపతిరాజు	టిడిపి	60.609

పార్లమెంట్ సభ్యుల్లో అత్యధిక మెజార్టీ సాధించిన వారు

విశాఖ	మతుకుమిల్లి భరత్	టిడిపి	5,04,247
గుంటూరు	పెమ్మసాని చంద్రశేఖర్	టిడిపి	3,44,695
శ్రీకాకుళం	కింజరాపు రామ్మోహన్‌నాయుడు	టిడిపి	3,27,901
అమలాపురం	జిఎమ్ హరీష్		3,42,196
రాజమండ్రి	దగ్గుబాటి పురందేశ్వరి	బిజెపి	2,39,139
నరసాపురం	భూపతిరాజు శ్రీనివాసవర్మ	బిజెపి	2,76,802
మచిలీపట్నం	వల్లభనేని బాలశౌరి	జనసేన	2,23,179
కాకినాడ	టి. ఉదయ్‌శ్రీనివాస్	జనసేన	2,29,491

హెల్త్ వర్సిటీ వద్ద ఉద్రిక్తత

- బోర్డు ధ్వంసం చేసిన టిడిపి శ్రేణులు
- వైఎస్ఆర్ పేరు స్థానంలో ఎన్‌టిఆర్‌గా మార్పు



ప్రజాశక్తి- విజయవాడ అర్బన్

విజయవాడలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వద్ద మంగళవారం తీవ్ర ఉద్రికత్త చోటుచేసుకుంది. కొందరు టిడిపి కార్యకర్తలు వర్సిటీలోకి ప్రవేశించి భయానక వాతావరణం సృష్టించారు. భవనంపైకెక్కి డాక్టర్ వైఎస్ఆర్ అని ఉన్న బోర్డును ధ్వంసం చేశారు. దాని స్థానంలో ఎన్‌టిఆర్ అని మార్పు చేశారు. రాష్ట్రంలో టిడిపి ఘన విజయం సాధించడంతో ఆ పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు రెచ్చిపోయారు. ఒక్కసారిగా వర్సిటీలోకి ప్రవేశించి దౌర్జన్యానికి దిగారు. వర్సిటీ గేటు బయట ఉన్న సెక్యూరిటీ గార్డు అడ్డు చెప్పినా వినకుండా జై ఎన్‌టిఆర్ అంటూ నినాదాలు చేసూకుంటూ లోపలికి ప్రవేశించారు. దీంతో, ఉద్యోగులు, ఇతర సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. ప్రధాన భవనం పైకెక్కి వర్సిటీ నేమ్ బోర్డును ధ్వంసం చేశారు. బోర్డులో వైఎస్ఆర్ అని ఉన్న అక్షరాలను పగులగొట్టి వాటి స్థానంలో ఎన్‌టిఆర్ అనే అక్షరాలను ఏర్పాటు చేశారు. వర్సిటీ ఆవరణలోని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం శిలాఫలకాన్ని ధ్వంసం చేసి కాళ్లతో తొక్కారు. ఆ విగ్రహానికి టిడిపి జెండాను కట్టే ప్రయత్నం చేశారు. వర్సిటీ బయట ప్రధాన ద్వారం వద్ద ఉన్న బోర్డునూ పగులగొట్టారు. పోలీసులు అక్కడికి చేరుకునేలోపు వెళ్లిపోయారు. 1983లో నగరంలో తొలి ఆరోగ్య విశ్వవిద్యాలయాలన్ని అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ ప్రారంభించారు. అప్పటి నుండి డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంగా కొనసాగింది. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాని పేరును డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్మాయలయంగా మారుస్తూ జిఒ జారీ చేసింది. దీంతో, అప్పట్లో టిడిపి కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున నిరసనకు దిగిన విషయం తెలిసిందే.

వైసిపికి ఘోర ఓటమి

- 8 ఉమ్మడి జిల్లాల్లో ఖాతా తెరవనే లేదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గత సార్వత్రిక ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని నమోదు చేసిన వైసిపి.. 2024 ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైంది. 2019లో 175 స్థానాల్లో రికార్డు స్థాయిలో 151 స్థానాల్లో గెలుపొందిన వైసిపి, ఇపుడు ఎనిమిది ఉమ్మడి జిల్లాల్లో ఖాతా తెరవకుండానే 11 స్థానాలకు పరిమితమైంది. గతంలో 25 పార్లమెంటు స్థానాలకు 22 స్థానాలను గెలుపొందిన వైసిపి, ఇపుడు నాలుగు స్థానాల్లోనే గెలుపొందింది. చివరకు ప్రతిపక్ష హోదాకు తగ్గ సీట్లను కూడా పొందలేక చతికిలపడింది. వైసిపిని స్థాపించినప్పటి నుంచి అతి ఘోరమైన ఓటమి ఇదే కావడం ఆ పార్టీ శ్రేణులను కలవరపరుస్తోంది. 18 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి 2012లో జరిగిన ఉప ఎన్నికల్లో 16 మందిని జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించుకున్నారు. ఆ తర్వాత 2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో 44.6 శాతం ఓటు షేర్‌తో 67 స్థానాలు గెలుపొంది బలమైన ప్రతిపక్షంగా వైసిపి నిలిచింది. ఐదేళ్లపాటు ప్రతిపక్ష హోదాలో వున్న ఆ పార్టీ 2019 ఎన్నికలు వచ్చే నాటికి దాదాపు 51 శాతం ఓటుషేర్‌తో 151 స్థానాల్లో గెలుపొంది రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేసుకుంది. 2019 తర్వాత రాష్ట్రంలో జరిగిన అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి క్లీన్‌స్వీప్ చేసి టిడిపిని గట్టి దెబ్బ తీసింది. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్ల కాలంలో సంక్షేమ పథకాలను అమలు చేసినా, ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ధరలు, విద్యుత్, ఆర్‌టిసి ఛార్జీలు, ఇసుక కొరత, ల్యాండ్ టైట్లింగ్ యాక్టు, నాసిరకం మద్యం వంటి అంశాలను ఎన్‌డిఎ అజెండాగా చేసింది. అలాగే ప్రతిపక్షాలను కేసులు పెట్టి వేధించడం వంటి చర్యలు ప్రజల్లో నెలకొన్న అసంతృప్తికి కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. 175కు 175 స్థానాలు గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్న వైసిపి, చివరకు ప్రతిపక్ష పార్టీ హోదాకు కూడా అందనంత దూరంలో నిలిచిపోయింది. ప్రతిపక్ష హోదాకు కనీసం 18 స్థానాలు రావాల్సి వుండగా, కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. ఉమ్మడి జిల్లాలు అనంతపురం, నెల్లూరు, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళంలో ఖాతా తెరవనే లేదు. కర్నూలు, కడప, చిత్తూరు, ప్రకాశం, విశాఖపట్నం జిల్లాల్లో మాత్రమే వైసిపికి ప్రాతినిధ్యం లభించింది.


పెద్దిరెడ్డి మినహా మంత్రులంతా ఓటమి బాటే

జగన్‌మోహన్‌రెడ్డి కేబినెట్‌లోని 26 మంది మంత్రుల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మినహా మంత్రులంతా దారుణంగా ఓడిపోయారు. ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, బొత్స సత్యనారాయణ, పీడిక రాజన్నదొర, గుడివాడ అమర్‌నాథ్, దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, కొట్టు సత్యనారాయణ, అంబటి రాంబాబు, జోగి రమేష్, ఆదిమూలపు సురేశ్, ఆర్‌కె రోజా, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, విడదల రజిని, మేరుగ నాగార్జున, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, తానేటి వనిత, అంజాద్ బాషా, ఉషశ్రీ చరణ్ ఓడిపోయారు. మంత్రి నారాయణస్వామి తనకు బదులు తన కూతురు కృపాలక్ష్మిని పోటీ చేయించగా, ఆమె ఓటమి పాలయ్యారు.

వివాదాస్పద ఎమ్మెల్యేలకు తప్పని దారుణ ఓటమి

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయడు, నారా లోకేష్, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను వ్యక్తిగతంగా దూషించిన నేతలు దారుణంగా ఓడిపోయారు. మంత్రులు ఆర్‌కె రోజా, గుడివాడ అమర్‌నాథ్, సీదిరి అప్పలరాజు, జోగి రమేష్, మాజీ మంత్రులు అనిల్‌కుమార్ యాదవ్, కొడాలి నాని, ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, మార్గాని భరత్, బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఓటమి పాలయ్యారు. అలాగే మాజీ మంత్రి పేర్ని నాని తనకు బదులుగా కుమారుడు కృష్ణమూర్తిని మచిలీపట్నం స్థానం నుండి పోటీ చేయించినా ఓటమి పాలయ్యారు.

ఎంజి ఇండియా నుంచి న్యూగ్లోస్టర్ విడుదల



న్యూఢిల్లీ : స్మార్ట్ సీరిస్‌లో న్యూ గ్లోస్టర్‌ను విడుదల చేసినట్లు ఎంజి మోటార్ ఇండియా తెలిపింది. దీన్ని 30 భద్రత ఫీచర్లలతో ఆవిష్కరించినట్లు ఆ కంపెనీ పేర్కొంది. ఎస్‌యువి ఔత్సాహికుల కోసం విశాలమైన, బోల్డ్, ప్రీమియం అనుభవంతో ఎంజీ గ్లోస్టర్ రేంజ్ ధరను రూ.38.80 లక్షలుగా నిర్ణయించినట్లు వెల్లడించింది. తాము కొత్త గ్లోస్టర్ డిజర్ట్ స్టార్మ్, స్నోస్టార్మ్ విడుదలతో మరొక మైలురాయిని చేరుకున్నామని ఆ కంపెనీ ప్రతినిధి సతీందర్ సింగ్ బజ్వా పేర్కొన్నారు. గతేడాది సంస్థ ఆవిష్కరించిన గ్లోస్టర్‌కు మరిన్ని ఫీచర్లను జోడించామన్నారు.

సలసార్ టెక్నోకు రూ.17 కోట్ల లాభాలు

న్యూఢిల్లీ : సలసార్ టెక్నో ఇంజనీరింగ్ లిమిటెడ్ (ఎస్‌టిఇఎల్) 2024 మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.16.97 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.14.73 కోట్ల లాభాలు ఆర్జించింది. అదే సమయంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.296.32 కోట్లుగా ఉండగా.. గడిచిన త్రైమాసికంలో రూ.369.53 కోట్ల ఆదాయాన్ని ప్రకటించింది. ఇదే సమయంలో కంపెనీ వ్యయం రూ.276.46 కోట్ల నుంచి రూ.369.53 కోట్లకు పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మొత్తం నికర లాభాలు రూ.52.93 కోట్లకు పెరిగాయి. 2022-23లో రూ.40.25 కోట్ల లాభాలు నమోదయ్యాయి.


టిడిపి కార్యాలయం వద్ద అభివాదం చేస్తున్న చంద్రబాబు

చంద్రబాబు, పవన్‌లకు పలువురు అభినందనలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు పలువురు అభినందనలు తెలిపారు. ఎన్‌డిఎ విజయం సాధించిన నేపథ్యంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లకు అభినందిస్తున్నట్లు ఎక్స్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. విజయం సాధించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు అభినందనలు అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను కొనసాగిస్తూ సమస్యలను పరిష్కరించుకుంటూ అభివృద్ధి పథం వైపు సాగుదామని కోరారు. చంద్రబాబు, టిడిపి విజయదుందుభి మోగించడం శుభాభినందనలు అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర పురోగతి సాధించాలని, రాష్ట్రంలో శ్రేయస్సు వెల్లివెరియాలని కోరారు. రాష్ట్ర ప్రజల ఆశలు, కలలను సాకారం చేస్తారని ఆకాంక్షించారు. టిఆర్ఎస్ అధినేత కె చంద్రశేఖరరావు కూడా చంద్రబాబు, పవన్‌లకు అభినందనలు తెలిపారు. సినీ నటుడు, కేంద్ర మాజీ మంత్రి చిరంజీవి కూడా అభినందనలు తెలియజేశారు. మోడీ, అమిత్‌షాలకు చంద్రబాబు ఫోన్ చేసి ధన్యవాదాలు తెలిపారు.

టిడిపికి 45.59శాతం ఓట్లు

అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 45.59 శాతం ఓట్లు సాధించింది. మంగళవారం రాత్రి 11 గంటల సమయానికి ఎన్నికల కమిషన్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం రాష్ట్రంలోని 135 సీట్లలో విజయం సాధించిన ఆ పార్టీకి ఆ మేరకు ఓట్ల శాతం దక్కింది. వైసిపికి 39.74 శాతం ఓట్లు దక్కాయి. 21 సీట్లలో గెలుపొందిన జనసేన జనసేన 8.54 శాతం, బిజెపి 2.83,కాంగ్రెస్ పార్టీ 1.72 శాతం, సిపిఎం 0.13 శాతం, సిపిఐ 0.04 బిఎస్‌పి 0.60 శాతం ఓట్లు పొందాయి. నోటా కు 1.09 శాతం ఓట్లు పొందింది.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం

- పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్‌డిఎ ప్రభుత్వం పనిచేస్తుందని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించడం సాధారణ విషయం కాదన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన పార్టీ శ్రేణులనుద్దేశించి మాట్లాడారు. జనసేన నూటికి నూరు శాతం విజయం సాధించడం అపూర్వమన్నారు. రాష్ట్రానికి బలమైన పునాదులు నిర్మించేలా పాలన ఉంటుందని పవన్‌కల్యాణ్ తెలిపారు. చీకటి రోజులు పోయాయని, కలిసి కట్టుగా పనిచేసే రోజులు వచ్చాయని అన్నారు. వైసిపిపై కక్ష సాధింపు ఉండదని, వ్యవస్థలో రాజకీయ ప్రమేయం తగ్గిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల ముందిచ్చిన ప్రతి మాటకూ కట్టుబడి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజలకు జవాబుదారీ పాలన తమ ఎన్‌డిఎ ప్రభుత్వంలో ఉంటుందన్నారు. జగన్‌పై తనకు వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా గౌరవిస్తామని, ఎన్‌డిఎ సాధించిన అపూర్వ విజయానికి కృషి చేసిన జనసైనికులు, వీర మహిళలు, టిడిపి నేతలు, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

సలహాదారుల రాజీనామాలు!

- నామినేటెడ్ ఛైర్మన్లు కూడా..
- జాబితా తయారుచేస్తున్న జిఎడి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న సలహాదారులు రాజీనామాలకు సిద్ధపడుతున్నారు. వైసిపి ఘోరంగా పరాజయంపాలు కావడంతో వారు రాజీనామా తప్పనిసరిగా భావిస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు ముగ్గురు సలహాదారులు తమ రాజీనామాలపై సాధారణ పరిపాలనశాఖ వద్ద ప్రస్తావించినట్లు తెలిసింది. ఇదే సమయంలో వివిధ కార్పొరేషన్లలో ఛైర్మన్లుగా, డైరెక్టర్లుగా నామినేటెడ్ పోస్టుల్లో పనిచేస్తున్న వారు కూడా రాజీనామాలు చేయాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇష్టానురాజ్యంగా సలహాదారుల నియామకం జరిగింది. ప్రతి శాఖకూ ఒక సలహాదారు నియామకం జరిగింది. ఈ నియామకాలపై గతంలో హైకోర్టు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 60 మందికిపైగా సలహాదారులున్నట్లు అధికారులు చెబుతున్నారు. అందులో ఎనిమిదిమంది వరకు క్యాబినెట్ హోదా లభించగా, మరికొంతమందికి కేటగిరి-1 వేతనాలు ఇస్తున్నారు. ఇలా వారికోసం ఏటా కోట్లాది రూపాయలను ఖర్చు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో కొంతమంది తమను తీసివేయడానికి ముందుగానే పదవులను విడిచిపెట్టేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఇదే సమయంలో మొత్తం సలహాదారుల వివరాలను, వారికి ఇస్తున్న వేతనాలు, అలవెన్సులు, ఇతర సౌకర్యాలపై సాధారణ పరిపాలనశాఖ నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కొత్త ప్రభుత్వం నిర్ణయం కోసం ఈ వివరాలను సమర్పించాలని జిఎడి అధికారులు నిర్ణయించారు. ముందుగానే సమర్పించిన సలహాదారుల రాజీనామాలను ఆమోదించి, మిగిలిన వారిని తొలగించే యోచన చేయనున్నట్లు అధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

16 నెలల కనిష్టానికి రూపాయి

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ వెలవెల పోయింది. స్టాక్ మార్కెట్ల భారీ పతనం, ఎఫ్ఐఐలు తరలిపోవడంతో మంగళవారం రూపాయి మారకం విలువ 16 నెలల కనిష్టానికి పడిపోయింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 45 పైసలు పతనమై 83.59కి పరిమితమయ్యింది. ఒక్క రోజులో ఇంత పతనం కావడం ఇదే తొలిసారి. రూపాయి విలువ క్షీణించడం ద్వారా అనేక దిగుమతుల ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. మరోవైపు వాణిజ్య లోటు పెరుగుతుంది. అంతర్జాతీయ అప్పులు, వడ్డీల చెల్లింపుల భారం అధికం కానున్నాయి.

'ఉక్కు' జోలికొస్తే చరిత్రహీనులుగా మిగులుతారు


ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జోలికొస్తే చరిత్రహీనులుగా మిగులుతారని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి ఆదినారాయణ, వి శ్రీనివాసరావు, నీరుకొండ రామచంద్రరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1209వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ ఎంఎంఎస్ఎం, ఎస్‌టిఎం విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించని వైసిపికి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు.


విజయవాడలోని సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో ఎన్నికల ఫలితాలను వీక్షిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

రాష్ట్రానికి మతోన్మాద ముప్పు!

- తెలుగునాట బిజెపి గెలుపుతో ఆందోళన
- ఉద్రిక్తతల ప్రేరణకు ఆస్కారం
- అప్రమత్తంగా ఉండాలంటున్న లౌకికవాదులు



ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ప్రస్తుత ఎన్నికల ఫలితాలు ఆంధ్రప్రదేశ్‌కు ఇంటా బయటా మతోన్మాద ముప్పును తెచ్చిపెట్టాయి. టిడిపి-జనసేన-బిజెపి కూటమి కట్టగా, వైసిపి ప్రభుత్వ నిరంకుశ, విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ప్రజలు పొత్తులో పోటీ చేసిన బిజెపికి కొన్ని చోట్ల ఓటేసి గెలుపునందించారు. ఆ పార్టీ పది అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి ఎనిమిది చోట్ల గెలిచింది. ఆరు ఎంపి స్థానాల్లో పోటీ చేసి మూడు చోట్ల నెగ్గింది. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. నోటా కంటే తక్కువగా, ఒక్క శాతం లోపు ఓట్లే బిజెపికి వచ్చాయి. కూటమి కట్టి ఈమారు ఆ పార్టీ లాభపడింది. రెండున్నర శాతానికిపైగా ఓట్లు తెచ్చుకున్నట్లు ప్రాథమిక సమాచారం. కేంద్రంలో మోడీ సారథ్యంలో బిజెపి అధికారంలోకొచ్చాక ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి ఒక పథకం ప్రకారం దేశ వ్యాప్తంగా హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు యత్నిస్తోంది. ఎ.పి.లోనూ అటువంటి ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. ఎలాగైనా సరే దక్షిణాదిలో సీట్లు పెంచుకోవాలని ఎప్పటి నుంచో ఎత్తులేస్తోంది.

మత భావనల వ్యాప్తి

టిడిపి హయాంలో విజయవాడలో రోడ్ల విస్తరణలో హిందూ దేవాలయాలను కూలగొట్టారని బిజెపి, పరివారం నానా యాగీ చేసింది. వైసిపి వచ్చాక అంతర్వేదిలో రథం దగ్ధం హిందూ వ్యతిరేకుల కుట్ర అంటూ సాధు సంతులను పోగేసి గోల చేసింది. రామతీర్థంలో విగ్రహాలు, ఇంకా పలు ప్రదేశాల్లో హిందూ దేవుళ్ల విగ్రహాల ధ్వంసం వంటి సంఘటనలపై కృత్రిమ ఆందోళనలను ప్రేరేపించింది. తిరుమలలో వెంకటేశ్వర స్వామికి అపచారం జరిగిందని వాపోయింది. జగన్ క్రైస్తవాన్ని అనుసరిస్తూ హిందువులపై దాడులు చేయిస్తున్నారని ఆరోపణలు గుప్పించింది. వీలు చిక్కినప్పుడల్లా బిజెపి, సంఘ్‌లు ప్రజల్లో మతోన్మాద భావనలను రెచ్చగొడుతున్నా వైసిపి పెద్దగా పట్టించుకోలేదు.

పైన బిజెపితో ఉన్న లాలూచీ వల్లనే జగన్ సర్కారు మతోన్మాద ప్రేరేపిత చర్యలపై సావివేతగా ఉందని ఆరోపణలూ వచ్చాయి. దాదాపు రెండు దశాబ్దాల క్రితం హిందూపురంలో హిందువులు, ముస్లింల మధ్య ఘర్షణలను బిజెపి లేవదీసింది. అప్పుడు కేంద్రంలో వాజపేయి ప్రభుత్వం, రాష్ట్రంలో టిడిపి సర్కారు ఉంది. అప్పుడు కూడా టిడిపి ఎన్‌డిఎలో ఉంది. కదిరిలోనూ గొడవలు జరిగాయి. ఈ పూర్వరంగంలో ఈసారి రాష్ట్రంలో సీట్లు తెచ్చుకున్న బిజెపి ఊరికినే ఉండదని, ఏదొక వంకతో ప్రజల మధ్య విద్వేషాలకు ఒడిగడుతుందన్న ఆందోళనలు పౌరసంఘాలు, లౌకిక వాదుల నుంచి వ్యక్తమవుతున్నాయి. అస్సలు బిజెపి అంటే తెలియని ధర్మవరం, జమ్మలమడుగు అసెంబ్లీ సీట్లలో ఆ పార్టీ గెలిచింది. బిజెపి జాతీయ కార్యదర్శి, సంఘ్‌తో సంబంధాలున్న సత్యకుమార్ ధర్మవరంలో గెలిచారు. అలాగే నర్సాపురం ఎంపిగా గెలిచిన వర్మ సైతం సంఘ్‌కు అత్యంత ప్రీతిపాత్రుడని లౌకిక వాదులు గుర్తు చేస్తున్నారు.

పొరుగు నుంచీ...

ఒక్క మన రాష్ట్రంలోనే కాకుండా చుట్టూ ఉన్న ఒడిశా, తెలంగాణాలలో బిజెపి సీట్లను పెంచుకుంది. ఒడిశాలో గత అసెంబ్లీ ఎన్నికల్లో 23 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన బిజెపి అనూహ్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థాయికి పెరిగింది. ఆ రాష్ట్రంలోని 21 ఎంపి స్థానాలకుగాను 2019 ఎన్నికల్లో 8 గెలిచిన ఆ పార్టీ, ఇప్పుడు 19 సీట్లకు ఎగబాకింది. తెలంగాణాలో ఒక్క అసెంబ్లీ సీటు ఉన్న బిజెపి, 2023 ఎన్నికల్లో 8 సీట్లు తెచ్చుకుంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో అంతే సంఖ్యలో ఎంపి స్థానాలను గెలిచింది. ఇక కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, ఇప్పటి లోక్‌సభ ఎన్నికల్లో 28 స్థానాలకుగాను 17 గెలిచింది. ఇటు రాష్ట్రం లోపల గతంలో లేని విధంగా ఎంఎల్‌ఎ, ఎంపి స్థానాలను తెచ్చుకున్న బిజెపి, పొరుగు రాష్ట్రాల్లోనూ ప్రాబల్యం చూపింది. ఈ పరిణామం మతోన్మాద జాడలు లేని ఎ.పి.లో ఉద్రిక్తతలు తలెత్తడానికి ఆస్కారం ఉందని, ప్రజలు, ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని లౌకిక, ప్రజాస్వామ్యవాదులు హెచ్చరిస్తున్నారు.

ఉరవకొండ సెంటిమెంట్ బద్దలు

రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ ఒకే పార్టీ గెలుపు

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో అనంతపురం జిల్లాలో ఉరవకొండ నియోజకవర్గం గత సెంటిమెంట్‌ను బద్దలు చేసింది. ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో ఏ పార్టీ గెలుస్తుందో ఆ పార్టీ రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉండడంతో గత 20 ఏళ్లగా ఉంటూ వస్తోంది. అందుకు భిన్నంగా రెండు దశాబ్దాల తరువాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే పార్టీనే ఇక్కడ విజయం సాధించింది. ఉరవకొండలో వరుసగా రెండవసారి టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ విజయం సాధించారు. 1994లో ఆయన తొలిసారిగా రాజకీయ రంగ ప్రవేశం చేసినప్పుడు గెలుపొందారు. అదే సమయంలో రాష్ట్రంలో టిడిపి వచ్చింది. ఆ తరువాత నుంచి భిన్నమైన ఫలితాలే వస్తూ వచ్చాయి. 1999లో టిడిపి అధికారంలోకొస్తే పయ్యావుల కేశవ్ కాంగ్రెస్ అభ్యర్థి వై.శివరామిరెడ్డి చేతిలో ఓటమి చెందారు. 2004లో ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారు.

ఆ సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. తిరిగి 2009లో ఆయన గెలుపొందారు. అప్పుడూ కాంగ్రెసు పార్టీనే అధికారంలోకి వచ్చింది. 2014లో టిడిపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే పయ్యావుల కేశవ్ వైసిపి అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి చేతిలో ఓటమి చెందారు. 2019లో ఆయన ఉరవకొండ ఎమ్మెల్యేగా గెలుపొందారు. అప్పుడు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈసారి మాత్రం అటు రాష్ట్రంలోనూ, ఇక్కడ ఈయన గెలుపొందారు. వైసిపి అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డిని 21,704 ఓట్ల తేడాతో ఓడించారు. ఈ గెలుపు ద్వారా సెంటిమెంట్‌ను రూపుమాపారు.



భూమన కరుణాకర్‌రెడ్డి రాజీనామా

ప్రజాశక్తి - తిరుమల

టిటిడి చైర్మన్ పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు భూమన కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు తన రాజీనామాను మోదించాలంటూ టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డికి లేఖను పంపారు. గత ఏడాది ఆగస్టులో టిటిడి చైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఆయన రాజీనామా చేశారు.

ఇండియా వేదిక నైతిక విజయం : కె నారాయణ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో : ఎన్‌డియే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా, ఆ ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరించేందుకు లేదని, ప్రతిపక్ష ఇండియా వేదిక కళ్లెం వేసేంత స్థాయిలో సీట్లు సాధించడం ఆనంద దాయకమని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ అన్నారు. ఇది ఓ రకంగా ఇండియా వేదిక నైతిక విజయమని, ఎన్‌డియే కూటమి అపజయంగా తాను భావిస్తున్నానని పేర్కొన్నారు. దేశం మొత్తం మీద మోడీ హవా కొనసాగుతుందని, 400 పైచిలుకు సీట్లు సాధిస్తామన్న ధీమాతో ఉన్న వారికి దేశ ప్రజలు గట్టి గుణపాఠాన్ని నేర్పించారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి నియంతృత్వ పోకడ వల్లే ఘోరంగా ఓడిపోయిందన్నారు. గెలుపొందిన టిడిపిని తాను అభినందిస్తున్నట్లు చెప్పారు. జగన్‌లా కక్షపూరితంగా వ్యవహరించకుండా, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. తెలంగాణా ఫలితాలపై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తమిళనాడులో డిఎంకె పార్టీలా మిగతా అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని తగు వ్యూహరచనతో ముందుకెళ్లి ఉంటే తప్పక విజయం సాధించేదన్నారు.

ఇండియా వేదికకు చంద్రబాబు మద్దతివ్వాలి

- మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, కార్మికులు, మహిళలు, నిరుద్యోగులు, బలహీనవర్గాలు అభ్యున్నతికి ప్రణాళికతో స్పష్టమైన గ్యారంటీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతో కూడిన ఇండియా వేదికకు చంద్రబాబు మద్దతివ్వాలని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు కోరారు. ఎన్నికల ఫలితాలపై మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వాదులు ఇండియా వేదికకు చంద్రబాబు మద్దతివ్వాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఐదేళ్ల జగన్ ప్రభుత్వం కొనసాగించిన అత్యంత అవినీతికర, అరాచక, అప్రజాస్వామిక దుష్ట పరిపాలనకు చరమ గీతం పాడినందుకు రాష్ట్ర ఓటర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఎగ్గొట్టి, అమరావతి రాజధానికి తగినన్ని నిధులు ఇవ్వకుండా పోలవరం ప్రాజెక్టు భూసేకరణ, పునరావాస ఖర్చు రాష్ట్ర ప్రభుత్వంపై మోపిన మోడీకి టిడిపి మద్దతివ్వడం ఏ మాత్రమూ సరైంది కాదని అన్నారు. జగన్ ప్రభుత్వానికి మోడీ పరోక్షంగా సపోర్టు ఇవ్వబట్టే జగన్ అనేక వేలకోట్ల రూపాయల మేర అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. ప్రతిపక్ష నాయకులను చిన్న చిన్న కారణాలకు జైల్లో పెట్టిన మోడీ, జగన్‌కు ఇష్టమొచ్చినట్లు రాష్ట్రాన్ని దోచుకునేందుకు లైసెన్సు ఇచ్చారని విమర్శించారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాలతో రైతులకు, ఎలక్ట్రిసిటీ బిల్లు-2020తో ట్రూఅప్ ఛార్జీలు, ప్రీపెయిడ్ స్మార్ట్‌మీటర్లు, నీతి ఆయోగ్ ద్వారా కంక్లూసివ్ ల్యాండ్ టైట్లింగ్ చట్టం, పెద్దనోట్ల రద్దు, సామాన్యులపై కూడా జిఎస్‌టి విధింపు వంటి చర్యలే కాకుండా రాజ్యాంగ మౌలిక సూత్రాలనూ దెబ్బతీశారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలందరి సౌభాగ్యం కోసం హామీ ఇస్తున్న ఇండియా వేదికకు మద్దతివ్వాలని చంద్రబాబును కోరారు.

సచివాలయంలో ఉద్యోగుల సంబరాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ విజయం సాధించడంతో మంగళవారం సచివాలయంలో ఎపి ఉద్యోగుల సంఘం మాజీ కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యాన సంబరాలు నిర్వహించారు. విజయ సంకేతాలను చూపిస్తూ సచివాలయం మెయిన్‌గేట్ వరకు ఉద్యోగులు ర్యాలీగా వెళ్లి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ఉద్యోగులకు అమరావతి, అమరావతిలో ఇళ్ల స్థలాలతోపాటు సమస్యలన్నింటినీ పరిష్కరించు కుంటామని సంఘం నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. అధికారం చేపట్టబోతున్న ఎన్‌డిఎ నేతలకు ఉద్యోగ సంఘ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

ఎపి అమరావతి హర్షం

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ జనరల్ సెక్రటరీ పలిశెట్టి దామోదరరావు, అసోసియేట్ చైర్మన్ టివి ఫణిపేర్రాజులు శుభాకాంక్షలు తెలిపారు. సంపూర్ణ మెజార్టీతో భారీ విజయాన్ని సాధించిన చంద్రబాబు నేతృత్వంలోని మిత్రపక్షాల నేతలకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎపి గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎమ్‌డి జాని పాషా పేర్కొన్నారు. ఈ మేరకు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. అలాగే విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల సహ ఇన్‌ఛార్జి సిద్ధార్థనాథ్ నేతృత్వంలో ఆ పార్టీ నేతలు సంబరాలు నిర్వహించారు.

సంపాదకీయం

ఫలితాలు - పాఠాలు

దేశంలో విద్వేష, విధ్వంస రాజకీయాలకు ప్రజలు బుద్ధి చెప్పారు. సొంతంగా 370 స్థానాలు సాధిస్తామని, మిత్రులతో కలిసి 400 మార్కు దాటేస్తామని బీరాలు పలికిన బిజెపికి మంగళవారం నాడు వెలువడ్డ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు గొప్ప గుణపాఠం. ఆ పార్టీ గతంలో సాధించిన 303 స్థానాల్లో 64 కోల్పోయి, సాధారణ మెజారిటీకి ఇవతల 239 దగ్గరే చతికిలపడింది. సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే బలాన్ని కోల్పోయింది. నిరంకుశ బిజెపిని ఓడించి, దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్న ఇండియా కూటమి పిలుపునకు ప్రజల మద్దతు లభించింది. అయితే, ఓటర్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత ఆధిక్యాన్ని ఇవ్వకున్నా... 234 స్థానాలతో నిరంకుశత్వాన్ని ఎదిరించే నైతిక బలాన్ని అందించారు. ఉత్తరప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో ఇండియా బ్లాక్ మంచి ఫలితాలను సాధించింది. నల్ల చట్టాలపై సమరశీలంగా సాగిన రైతుల పోరాటం చాలా స్థానాల్లో కాషాయ దళానికి ప్రతికూలంగా పనిచేసింది. ఉద్వేగం రగిలించి, విద్వేషం విరజిమ్మి ఓట్లు దండుకోవాలన్న బిజెపి దుష్ట పన్నాగం ఫలించలేదు. అయోధ్య రామాలయ నిర్మాణాన్ని తన అధికారం కోసం ఉపయోగించుకోవాలనుకున్న మోడీ కురచబుద్ధిని ప్రజలు మన్నించలేదు. రామాలయం ఉన్న ఫైజాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో బిజెపి ఓడిపోయింది!

ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి నాయకత్వంలోని కూటమి సాధించిన ఘన విజయం అపూర్వం. వైసిపి ప్రభుత్వ నిరంకుశ విధానాలకు ఇది చెంపపెట్టు. గత ఎన్నికల్లో 151 స్థానాల్లో గెలుపొందిన జగన్ పార్టీ ఈసారి ప్రతిపక్ష హోదాను సైతం కోల్పోయేంత ఘోరంగా ఓడిపోయింది. నిరంకుశ పాలనను, కక్షసాధింపు రాజకీయాలను జనం హర్షించబోరని ప్రజాతీర్పు స్పష్టం చేసింది. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్టు వంటి ప్రజావ్యతిరేక విధానాలను అత్యుత్సాహంతో అమలు చేయడం కూడా వైసిపి పుట్టి ముంచింది. వివిధ రూపాల్లో ప్రజలపై పెను భారాలు మోపడం, రాష్ట్ర రాజధానిపై యూటర్న్ తీసుకోవడం వంటివి జనాగ్రహానికి గురి చేశాయి. బిజెపి మతోన్మాద, విద్వేష రాజకీయాలను ఎండగట్టకుండా, ఎదిరించకుండా అవకాశవాదంతో వ్యవహరించిన పార్టీలన్నిటికీ ఈ ఎన్నికలు తగిన పాఠమే చెప్పాయి. తెలంగాణాలో బిఆర్ఎస్, ఆంధ్రాలో వైసిపి, ఒడిశాలో బిజెడి, జాతీయంగా బిఎస్‌పి ... ఈ విధంగా దెబ్బ తిన్నాయి. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ఉన్మాద శక్తుల నుంచి పెను ప్రమాదం వాటిల్లినప్పుడు- గోడ మీద పిల్లి వాటం హానికరం.

రాష్ట్రంలో అధికారంలోకొచ్చిన చంద్రబాబు ప్రభుత్వంపై ఎంతో గురుతరమైన బాధ్యత ఉంది. విభజిత ఆంధ్రప్రదేశ్‌కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధంగా ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేసేలా చూస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడి పదేళ్లయినా ఆ హామీలను నెరవేర్చటంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇసుమంత శ్రద్ధ కూడా చూపలేదు. గుప్పెడు మట్టి చెంబుడు నీరుతోనే మోడీ వితరణ ఆగిపోయింది. ప్రత్యేక హోదా, వెనకబడిన ప్రాంతాలకు నిధులు, విశాఖ రైల్వే జోన్, కడప స్టీలుప్లాంటు, పోలవరం ప్రాజెక్టు వంటి నిర్మాణయుత కార్యక్రమాలు చేపడితేనే రాష్ట్రానికి భవిష్యత్తు. ఈ ప్రకటిత పనులను బిజెపి విస్మరించినా గతంలో చంద్రబాబు, తరువాత జగనూ పల్లెత్తు మాటనకుండా ఈ పదేళ్లూ దాని అడుగులకు మడుగులొత్తారు. కొత్త ప్రభుత్వం ఆ తరహాగా కాక, గట్టిగా పోరాడి, రాష్ట్ర హక్కులను సాధించాలి. అయితే, రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి మూడు లోక్‌సభ, ఎనిమిది శాసనసభా స్థానాలతో ఇక్కడ అధికారం పొందటం ఓ విధంగా ప్రమాద ఘంటిక. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని, పోర్టులను, సహజ వనరులను కార్పొరేట్లకు ధారాదత్తం చేసే ప్రణాళికతో మోడీ ప్రభుత్వం చాలా కాలంగా పనిచేస్తోంది. ఎంపిక చేసుకున్న క్షేత్రాల్లో విద్వేషం రగిల్చే ప్రయత్నాలూ చేసింది. టిడిపి - జనసేన కల్పించిన చోటుతో కాషాయ పరివారం ఇప్పుడు రాష్ట్రంలో 'అధికార' స్థానం పొందింది. ఇది తన కార్పొరేట్ సేవని, విద్వేష కార్యకలాపాలను కొనసాగించటానికి అవకాశంగా వాడుకోవొచ్చు. వీటిన్నిటి పట్ల అప్రమత్తంగా ఉంటూనే, విజభన హామీలను అమలు చేయించటానికి, విశాఖ స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణను విరమింపచేయటానికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటానికి చంద్రబాబు ప్రభుత్వం కృషి చేయాలి. పాలకులు ఎవరైనా సరే, ప్రజాపక్షంగా వ్యవహరించేలా ప్రజాసంఘాలూ, మేధావులూ తమ పాత్రనీ, అప్రమత్తతనీ కొనసాగించాలి.

మహనీయుల మాట



సిద్ధాంతాలు లేని జీవితాన్ని గురించి చెప్పకోవడానికి ఏమీ ఉండదు. వాటి కోసం పోరాడటం కన్నా గొప్ప ఆనందం మరొకటి ఉండదు.

- ఫైడల్ కాస్ట్రో

విశ్లేషణ

బాలలు - పెరుగుతున్న నేరాలు



వి. రాంభూపాల్

ఈ నెల 19న మహారాష్ట్ర లోని పూణేలో ఓ మైనర్ అబ్బాయి మద్యం మత్తులో తన ముగ్గురు స్నేహితులతో కలిసి అత్యంత ఖరీదైన విదేశీ కారుతో ఘోర రోడ్డు ప్రమాదానికి కారణమై ఇద్దరి ప్రాణాలను బలి తీసుకున్నాడు. తప్పు చేసిన ఆ మైనర్ అబ్బాయిని చట్టం నుండి తప్పించడానికి ఆ ధనిక తండ్రి (రియల్ ఎస్టేట్ వ్యాపారి) తనకున్న రాజకీయ బలంతో పోలీసులను, వైద్యులను, న్యాయస్థానాన్ని ప్రభావితం చేశాడు. ప్రజలు ఉద్యమించడంతో ఇద్దరు పోలీసు అధికారులు, ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు వైద్య సిబ్బంది, మైనర్‌లకు మద్యం అమ్మినందుకు వైన్ షాపు యజమాని అరెస్టయి జైల్లో వున్నారు. నేరస్థునికి త్వరపడి బెయిల్ ఇచ్చిన కోర్టు బెయిల్‌ను రద్దు చేసుకోవలసి వచ్చింది. ఇలాంటి సంఘటన ఒక్క పూణేకు మాత్రమే పరిమితమైంది కాదు. ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లాంటి మహా నగరాలతో మొదలు కొని పట్టణ తరహా మేజర్ పంచాయితీల వరకు విస్తరిస్తున్నాయి. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన మైనర్ పిల్లలు చేస్తున్నది కేవలం రోడ్డు ప్రమాదాలే కాదు. హత్యలు, అత్యాచారాలు, కిడ్నాప్‌లు, దొంగతనాలు, అనేక రూపాల్లో నేర చర్యలకు పాల్పడుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. ఇటీవల మన రాష్ట్రంలో ఇంటర్ చదువుతున్న అబ్బాయి తాను ప్రేమించిన అమ్మాయి తనను ప్రేమించలేదని గొంతు కోసిన సంఘటన సంచలనం కలిగించింది. కార్పొరేట్ జూనియర్ కాలేజీ హాస్టల్ క్యాంపస్‌లలో గంజాయి, మద్యం బాటిల్స్ లాంటివి బయటపడ్డాయి. అతి వేగంగా వాహనాలు నడపడం, ఎవరినీ ఖాతరు చేయకపోవడం లాంటి అనేక వికృత పోకడలు మైనర్ పిల్లల్లో పెరుగుతున్నాయి. అందరూ ఇలా వున్నారని కాదు. కొందరైనా ఎందుకు ఇలా వుండాలి? మంచి భవిష్యత్ ఉన్న పిల్లలు చిన్న వయసులోనే నేరస్థులుగా ఎందుకు మారాలి? వీటికి కుటుంబం, సమాజం, ప్రభుత్వాలు, వ్యవస్థలు సరైన పరిష్కారాలు చేపట్టకపోతే బాలనేరాలను అరికట్టలేము.

దేశంలో మైనర్ పిల్లల్లో 40 లక్షల మంది గంజాయి, నల్లమందు, 30 లక్షల మంది మద్యం, మరో 72 లక్షల మంది వివిధ రకాల మత్తు పదార్థాలు, స్థానిక మద్యం తీసుకుంటున్నట్లు గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు నివేదించింది. ఈ లెక్కలు రిజిష్టర్ అయిన పోలీసు కేసుల ఆధారంగా నమోదైనవి. వాస్తవానికి ఈ సంఖ్య కోట్లలో వుండే అవకాశం వుంది. అత్యంత ప్రమాదకరమైన కొకైన్ లాంటి మత్తు మందులు కాలేజీలు, పాఠశాలల స్థాయిలో బయటపడుతున్న సంఘటనలు చూస్తున్నాము. సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. మత్తుమందుకు అలవాటు పడిన వారు ఎంతటి పాశవిక నేరాలకైనా తెగబడుతున్నారు. ఈ మత్తు పదార్థాలకు అలవాటుపడిన బాలలు చేస్తున్న నేరాలు 2001 నుండి 2021 నాటికి 74 శాతం పెరిగినట్లు జాతీయ నేర పరిశోధన (ఎన్‌సిఆర్‌బి) ప్రకటించింది. ఇంత పెద్ద స్థాయిలో నేరాల సంఖ్య పెరగడం తీవ్ర ఆందోళనకరం. మైనర్‌లు చేసిన నేరాలు కొన్ని దేశవ్యాప్తంగా సంచలనం కలిగించాయి. 2012 డిసెంబర్ 16న ఢిల్లీలో బస్సులో అమ్మాయిపై జరిగిన ఘోర అత్యాచార నేరస్థుల్లో ఇద్దరు మైనర్‌లు. 2019 నవంబర్‌లో హైద్రాబాద్‌లో డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్యలో ఒకరు మైనర్. ఈ సంఘటనలపై దేశవ్యాప్తంగా ప్రజాగ్రహం పెల్లుబికింది. కఠిన శిక్షలు వేసేందుకు చట్టాల్లో కొన్ని మార్పులు చేశారు. కానీ ఇలాంటి సంఘటనలు తగ్గకపోగా పెరుగుతూనే వున్నాయి. 2017-2019 మధ్య కాలంలో నేరాల్లో పాల్గొన్న బాల నేరస్థుల కేసుల సంఖ్యను ఆయా ప్రభుత్వాలు ప్రకటించాయి. తమిళనాడులో ఆ మూడేళ్లలో వరుసగా 2,376, 2,304, 2,686 కేసులు నమోదయ్యాయి. మధ్యప్రదేశ్‌లో 6,491, 5,880, 5,522. మహారాష్ట్రలో 6,026, 5,232, 5,189. కేసులు నమోదయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ తరహా నేరాలు పెరుగుతున్నాయి. ఈ నేరాలకు పాల్పడిన పిల్లల్లో అత్యధిక మంది మత్తు పదార్థాలకు, జల్సాలకు అలవాటు పడినవారే.

ప్రపంచీకరణ విధానాల పేరుతో విదేశీ సంస్కృతిని దేశంలోకి దిగుమతి చేసుకున్నాము. అలవాట్లు, ఆలోచనల్లోను, కుటుంబ జీవితంలోను గణనీయమైన మార్పులు వచ్చాయి. వీటి ప్రభావం బాలల మీద ఎక్కువగా వుంటుంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ వున్నప్పుడు పిల్లలకు చిన్నప్పటి నుండే కొన్ని పద్ధతులు కథలు, అనుభవాల రూపంలో పెద్దలు చెప్పేవారు. టి.వి, సెల్ వచ్చిన తర్వాత చెప్పేవారు లేరు, చెప్పిన వినేవారు లేరు. వ్యాపార ధోరణి పెరిగే కొద్దీ దురలవాట్లు కూడా ఫ్యాషన్‌గా మారిపోయాయి. మైనర్ పిల్లలు గంటల కొద్ది టీ కేఫ్‌లో కూర్చోవడం, ప్రతి చిన్న సందర్భానికి మందు పార్టీలు, పబ్‌లకు, టూర్‌లకు వెళ్లడం పెరిగింది. ఇలాంటి వాటికి అవసరమైన డబ్బుల కోసం అనేక పద్ధతులకు తెగబడుతున్నారు. మైనర్ పిల్లల్లో పెరుగుతున్న వ్యసనాలు, దానివల్ల సమాజానికి కలిగే దుష్ఫలితాలు, నేరాల నుండి తమ పిల్లలను కాపాడుకునేందుకు తల్లిదండ్రులు చేస్తున్న వికృత సమర్థనలు, డబ్బుకు, రాజకీయ పలుకుబడికి లొంగుతూ వీటిని పరోక్షంగా ప్రోత్సహిస్తున్న పోలీసు, న్యాయ వ్యవస్థల్లో కొందరైనా తోడు కావడం పూణే సంఘటనలోనే కాదు అనేక సందర్భాల్లో చూస్తున్నాము.

> **మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన మైనర్ పిల్లలు చేస్తున్నది కేవలం రోడ్డు ప్రమాదాలే కాదు. హత్యలు, అత్యాచారాలు, కిడ్నాప్‌లు, దొంగతనాలు, అనేక రూపాల్లో నేర చర్యలకు పాల్పడుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. ఇటీవల మన రాష్ట్రంలో ఇంటర్ చదువుతున్న అబ్బాయి తాను ప్రేమించిన అమ్మాయి తనను ప్రేమించలేదని గొంతు కోసిన ఘటన సంచలనం కలిగించింది. కార్పొరేట్ జూనియర్ కాలేజీ హాస్టల్ క్యాంపస్‌లలో గంజాయి, మద్యం బాటిల్స్ లాంటివి బయటపడ్డాయి. అతి వేగంగా వాహనాలు నడపడం, ఎవరినీ ఖాతరు చేయకపోవడం లాంటి అనేక వికృత పోకడలు మైనర్ పిల్లల్లో పెరుగుతున్నాయి. అందరూ ఇలా వున్నారని కాదు. కొందరైనా ఎందుకు ఇలా వుండాలి? మంచి భవిష్యత్ ఉన్న పిల్లలు చిన్న వయసులోనే నేరస్థులుగా ఎందుకు మారాలి? వీటికి కుటుంబం, సమాజం, ప్రభుత్వాలు, వ్యవస్థలు సరైన పరిష్కారాలు చేపట్టకపోతే బాలనేరాలను అరికట్టలేము.**



యుక్తవయసు రాకనే నేరాలకు పాల్పడే పిల్లలను జువైనల్ అంటారు. దీని అర్థం పెద్దలు చేసే విధంగానే వీరి నేరాలు వుంటాయి గానీ వయసులోనే మైనర్‌లు. చట్టబద్ధంగా బాల నేరస్థుడుగా ప్రకటించడానికి కనీస వయసు 14, గరిష్ట వయసు 18 సంవత్సరాలు వుండాలి. బాల నేరస్థుల్లో ఎక్కువ మంది 16-18 సంవత్సరాల మధ్య వయసు వున్నవారే. ఈ తరహా నేరాలకు పాల్పడుతున్న వారి ఆలోచనల్లో క్రమంగా తీవ్రమైన మార్పులు రావడం, వారి జీవనశైలి ఆకస్మికంగా మార్పులకు గురికావడం, సిగరెట్లతో మొదలైన వీరి దురలవాట్లు మత్తుపానీయాలు, గంజాయి, నల్లమందు, కొకైన్ లాంటి వాటికి బానిసలుగా మారడం, విచ్చలవిడిగా అశ్లీల చిత్రాలు, వీడియోలు చూడడం అనే సాధారణ లక్షణాలు వీరందరిలో వున్నట్లు వివిధ అధ్యయనాలు తెలుపుతున్నాయి. కుటుంబ సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఈ అవసరాలను తీర్చుకోవడానికి ఎంతటి నేరానికైన పాల్పడే మనస్తత్వం పెరగడం పిల్లల ఆలోచనలు, జీవిత విధానంలో వస్తున్న మార్పులు, అందుబాటులో వున్న మద్యం, సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్ లాంటి సాంకేతిక సదుపాయాలు, అశ్లీల వీడియోలు, చిత్రాలు, స్నేహితుల ప్రభావాలు ప్రధానంగా వుంటున్నాయి.

బాలలు నేరస్థులుగా మారడంలో కుటుంబ పరిస్థితులు ప్రధాన కారణంగా వుంటున్నాయి. పేద కుటుంబాల్లో చదువు లేకపోవడం, ఆర్థిక పరిస్థితులే ఈ నేరాలకు కారణాలుగా ఇన్నాళ్లూ భావిస్తూ వచ్చారు. అయితే ఇటీవల వెలుగులోకి వచ్చిన కొన్ని కేసులలో ఎగువ మధ్యతరగతి, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన చదువుకున్న పిల్లలు వుంటున్నారు. తల్లిదండ్రులు తమ వృత్తిపరమైన ఒత్తిళ్ళ వల్ల పిల్లలతో ఎక్కువ సమయం గడపలేక పోతున్నారు. వున్న సమయంలో టి.వి, సెల్‌లు చూడడానికి ఎక్కువ సమయం ఇవ్వడం, పిల్లల్లో అలవాట్లలో, ఆలోచనల్లో వస్తున్న మార్పులను గమనించకపోవడం, వారు కోరిన వాటిని ఒకరికి తెలియకుండా మరొకరు ఏర్పాటు చేయడం, తమ పిల్లలు ఖరీదైన స్కూటర్లు, కార్లలో తిరగడం తమ హోదాగా భావించే మనస్తత్వం తల్లిదండ్రుల్లో పెరగడం ఈ తరహా నేరాలకు కారణాలుగా వుంటున్నాయి. విలాసవంతమైన జీవితానికి, వ్యసనాలకు అలవాట్లు పడిన వారు అవి తీర్చుకోవడానికి ఇంట్లో అవకాశం లేకపోతే వీధుల్లో తీర్చుకుంటారు. చైన్ స్నాచింగ్‌లు, స్కూటర్‌ల దొంగతనాల కేసుల్లో ఇంటర్, ఇంజనీరింగ్ చదువుతున్న పిల్లలు పట్టుబడడం ఇందులో భాగమే. నేరానికి పాల్పడిన తమ పిల్లలను ఆ అలవాట్ల నుండి మార్చుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించడానికి బదులు స్నేహితులు, పరిస్థితులు కారణాలుగా చూపి తమ పిల్లలను సమర్థించుకుంటున్న తల్లిదండ్రులు వున్నారు. ఇలాంటి పిల్లలు ఒకటికి మించిన నేరాలకు పాల్పడతున్నట్లు నేర పరిశోధనలు చెబుతున్నాయి.

బాల నేరాలను అరికట్టడానికి ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. కుటుంబ సభ్యులతో పాటు, పోలీసు వ్యవస్థ ఈ తరహా నేరాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. అందుకు అవసరమైన సిబ్బందిని నియమించాలి. మేధావులు, ప్రజాతంత్రవాదులు నేరం జరిగినప్పుడు స్పందించడం కాకుండా బాలల వికాసానికి అవసరమైన విజ్ఞాన, వినోద కార్యక్రమాలను ప్రోత్సహించాలి. బాలల భవితను కాపాడుకోవడంలోనే సమాజ భవిష్యత్ వుంది.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

అంతర్జాతీయం

యుద్ధ పిపాసి అమెరికా!

తదుపరి లక్ష్యం చైనా?

> **డోనాల్డ్ ట్రంప్ చైనా మీద ప్రారంభించిన వాణిజ్య యుద్ధాన్ని జో బైడెన్ కూడా కొనసాగించాడు. ఉక్రెయిన్ వివాదంతో రష్యా మీద వాణిజ్య ఆంక్షలను అమలు జరుపుతున్న సంగతి తెలిసిందే. అణు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నదనే సాకుతో ఇరాన్‌పై అంతకు ముందు నుంచే ఆంక్షలు ఉన్నాయి. పశ్చిమ దేశాలు చైనా మీద ఒక వైపు ఆధారపడుతూనే మరోవైపు దాన్ని దెబ్బ తీసేందుకు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో తన ఉత్పత్తులకు చైనా కొత్త మార్కెట్లను వెతుకుతోంది. వర్ధమాన, పేద దేశాల మీద ఎక్కువగా కేంద్రీకరిస్తోంది. డాలరుకు బదులు ప్రత్యామ్నాయ నగదు లావాదేవీలను ముందుకు తెచ్చేందుకు అనేక దేశాలు చూస్తున్నాయి. పరిస్థితులు ఆందోళనకర స్థాయికి చేరినట్లు చెప్పలేము గానీ ఆందోళన కలిగిస్తున్నాయని, ప్రపంచ దేశాలు అమెరికా, చైనా, అలీన దేశాల కూటములుగా చీలిపోతున్నాయని ఐఎంఎఫ్ అధికారిణి గీతా గోపినాథ్ చెప్పారు. తగ్గుతున్న తన పట్టు నిలుపుకొనేందుకు అమెరికా చూస్తుండగా, చైనా, రష్యా దాన్ని అడ్డుకొనేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా విజయం సాధిస్తే ఇతర దేశాల మీద కేంద్రీకరిస్తాడంటూ పుతిన్ గురించి పశ్చిమ దేశాలు రెచ్చగొడుతున్నాయి.**





ఎం. కోటేశ్వరరావు

డోనాల్డ్ ట్రంప్ చైనా మీద ప్రారంభించిన వాణిజ్య యుద్ధాన్ని జో బైడెన్ కూడా కొనసాగించాడు. ఉక్రెయిన్ వివాదంతో రష్యా మీద వాణిజ్య ఆంక్షలను అమలు జరుపుతున్న సంగతి తెలిసిందే. అణు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నదనే సాకుతో ఇరాన్‌పై అంతకు ముందు నుంచే ఆంక్షలు ఉన్నాయి. పశ్చిమ దేశాలు చైనా మీద ఒక వైపు ఆధారపడుతూనే మరోవైపు దాన్ని దెబ్బ తీసేందుకు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో తన ఉత్పత్తులకు చైనా కొత్త మార్కెట్లను వెతుకుతోంది. వర్ధమాన, పేద దేశాల మీద ఎక్కువగా కేంద్రీకరిస్తోంది. డాలరుకు బదులు ప్రత్యామ్నాయ నగదు లావాదేవీలను ముందుకు తెచ్చేందుకు అనేక దేశాలు చూస్తున్నాయి. పరిస్థితులు ఆందోళనకర స్థాయికి చేరినట్లు చెప్పలేము గానీ ఆందోళన కలిగిస్తున్నాయని, ప్రపంచ దేశాలు అమెరికా, చైనా, అలీన దేశాల కూటములుగా చీలిపోతున్నాయని ఐఎంఎఫ్ అధికారిణి గీతా గోపీనాథ్ చెప్పారు. తగ్గుతున్న తన పట్టు నిలుపుకొనేందుకు అమెరికా చూస్తుండగా, చైనా, రష్యా దాన్ని అడ్డుకొనేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా విజయం సాధిస్తే ఇతర దేశాల మీద కేంద్రీకరిస్తాడంటూ పుతిన్ గురించి పశ్చిమ దేశాలు రెచ్చగొడుతున్నాయి.

తాము అందించిన ఆయుధాలతో రష్యా మీద పరిమిత దాడులు చేయవచ్చని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్‌కు అధికారమిచ్చాడు. దీని గురించి ఎలాంటి ఆర్భాటం లేకుండా అమెరికా చూసింది. ఎప్పటి నుంచో జెలెన్స్కీ ఈ మేరకు నాటో కూటమి దేశాలకు విన్నవించుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఉక్రెయిన్ భూభాగం మీద మిలిటరీ చర్యకు దిగిన రష్యా మిలిటరీని ఎదుర్కొనేందుకు మాత్రమే నాటో ఆయుధాలను వినియోగిస్తున్నారు. బైడెన్ నిర్ణయానికి ముందు ఫ్రెంచి నేత మక్రాన్, కెనడాతో సహా పన్నెండు దేశాలు కూడా అదే పద్ధతిలో అనుమతులు ఇచ్చినట్లు వార్తలు. దాని ప్రకారం రష్యా భూ భాగాలపై ఉక్రెయిన్ దాడులు చేయటానికి వీలుకలుగుతుంది. నిజంగా అదే జరిగితే ఏ పరిణామాలు, పర్యవసానాలకు దారి తీస్తుందో చూడాల్సి ఉంది. నాటో ఆయుధాలతో దాడులు జరిపితే ఆ కూటమి దేశాలు ప్రత్యక్షంగా దాడులకు దిగినట్లుగానే పరిగణిస్తామని గతంలోనే రష్యా అధినేత పుతిన్ ప్రకటించాడు. కొన్ని వందల కిలోమీటర్ల దూరంలో లక్ష్యాలను దెబ్బతీసే క్షిపణులను ఇప్పటికే అందచేయటమే గాక వాటి ప్రయోగానికి అవసరమైన శిక్షణ కూడా ఇస్తున్నారు. ఇప్పటికే క్రిమియా ప్రాంతంపై ప్రయోగించిన క్షిపణులను మధ్యలోనే అడ్డుకొని రష్యా కూల్చివేసింది. దీర్ఘ శ్రేణి క్షిపణులకు అనుమతి ఇవ్వలేదని అమెరికా చెబుతోంది. డ్రోన్లు, యుద్ధ విమానాలను కూడా ఉక్రెయిన్‌కు సరఫరా చేశారు. ఎఫ్ 16 విమానాలను ప్రయోగించాలంటే అవసరమైన రన్‌వేలు ఉక్రెయిన్లో లేవు. వాటిని నిర్మిస్తే రష్యా చూస్తూ ఊరుకొనే అవకాశాలు లేవు.

పశ్చిమ దేశాల నిర్ణయాలు, కదలికల గురించి రష్యా అప్రమత్తం అవుతోంది. ఒక వేళ నాటో కూటమి దేశాలు గనుక తమపై దాడులకు తెగిస్తే అది మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని పుతిన్ హెచ్చరికలు జారీ చేశాడు. అలాంటి పరిస్థితే వస్తే ఒక్క రోజులోనే బ్రిటన్, ఫ్రాన్స్ వద్ద ఉన్న అణ్వాయుధాల సామర్థ్యాన్ని దెబ్బతీయగలమని రష్యా మిలిటరీ నిపుణుడు యూరీ బరాన్‌చిక్ చెప్పినట్లు మిర్రర్ పత్రిక రాసింది. అణ్వాయుధాల సామర్థ్యం ఉన్న దేశాల సంఖ్య తొమ్మిది నుంచి ఏడుకు తగ్గుతుంది అని కూడా చెప్పాడు. ముందు జాగ్రత్తగా పెద్ద పట్టణాలలో సంచార అణు రక్షణ ఏర్పాట్లు చేస్తున్నట్లు నాటో దేశాల పత్రికలు రాస్తున్నాయి.

ఇప్పుడు ఉక్రెయిన్‌లో జరుగుతున్న సైనిక చర్యను పశ్చిమ దేశాలన్నీ వ్యతిరేకిస్తున్నాయి. చైనా తటస్థంగా ఉన్నప్పటికీ రష్యాకు అవసరమైన ఆర్థిక మద్దతు ఇస్తున్నది. ఇరాన్, ఉత్తర కొరియా ఆయుధాలు అందచేస్తున్న సంగతి తెలిసిందే. ఉక్రెయిన్‌కు మద్దతుగా నాటో దేశాలు సైనికులను పంపితే పరిస్థితి ఏమిటన్న ప్రశ్న ముందుకు వస్తున్నది. గాజాలో జరుగుతున్న మారణకాండపై పశ్చిమ దేశాలు ఇజ్రాయిల్‌కు మద్దతు ఇస్తుండగా, మిగిలిన దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. తిరుగుబాటు రాష్ట్రమైన తైవాన్ చైనాలో అంతర్భాగమని అంగీకరిస్తూనే విలీనానికి తగిన తరుణం ఆసన్నం కాలేదని పశ్చిమ దేశాలు విలీనాన్ని వ్యతిరేకించే శక్తులకు ఆయుధాలు అందచేస్తున్నాయి. దక్షిణ చైనా సముద్రంలో కొన్ని దేశాలను రెచ్చగొట్టి చైనాతో కవ్వింపుకు పూనుకున్నాయి. అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, ఫిలిప్పైన్స్ సంయుక్తంగా మిలిటరీ విన్యాసాల పేరుతో బల ప్రదర్శన చేశాయి.

గతంలో దేశాలను ఆక్రమించుకొనేందుకు పోరు జరగ్గా ఇప్పుడు అలాంటి అవకాశం లేకపోవటంతో మార్కెట్లను ఆక్రమించుకొనేందుకు చూస్తున్నారు. దానికి అనుగుణంగానే పెట్టుబడిదారీ దేశాలు ముందుకు తెచ్చిన ప్రపంచీకరణ. అది కూడా వాటికి ఆశించిన మాదిరి లాభాలు తేలేదు. దాన్ని పక్కన పెట్టి రక్షణాత్మక చర్యలకు తెరలేపారు. వాటిలో ఒకటే దిగుమతి పన్నుల వడ్డింపు, దీన్నే వాణిజ్య యుద్ధం అని కూడా అంటున్నారు. దీనికి అనుబంధంగానే సాంకేతిక పరిజ్ఞాన బదిలీని అడ్డుకొనేందుకు సాంకేతిక యుద్ధాన్ని కూడా ప్రారంభించారు. వాణిజ్య ఆంక్షల కారణంగా ఆర్థిక వ్యవస్థలు మరింత దగ్గర కావటానికి బదులు దూరం జరుగుతున్నాయి. కొత్త సమస్యలు, సవాళ్లను ముందుకు తెస్తున్నాయి. ఆంక్షల కారణంగా దీర్ఘకాలంలో ప్రపంచ ఆర్థిక ఉత్పత్తి ఏడు శాతం లేదా 7.4 లక్షల కోట్ల డాలర్ల మేరకు తగ్గుతుందని గతేడాది ఆగస్టులో ఒక అంచనా వెలువడింది. 2019 తరువాత వాణిజ్య ఆంక్షలు మూడింతలు పెరిగి 2022 నాటికే మూడు వేలకు పెరిగినట్లు ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జియేవా పేర్కొన్నారు.

ప్రపంచంలో కొన్ని పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నప్పటికీ అవి ప్రపంచ యుద్ధానికి దారితీసేవిగా లేవన్నది ఒక అభిప్రాయం. రెండు ప్రపంచ యుద్ధాలూ ప్రపంచ దేశాల ఆక్రమణల కోసం సామ్రాజ్యవాద దేశాల మధ్య వచ్చిన తగాదా కారణంగా జరిగాయి. గతంలో సోవియట్, తూర్పు ఐరోపా దేశాల మాదిరి ఒక సోషలిస్టు కూటమి వంటిది లేకపోయినప్పటికీ ప్రధాన వైరుధ్యం సోషలిజం-పెట్టుబడిదారీ విధానం మధ్యనే ఉంది. సామ్రాజ్యవాద దేశాలు జి7 కూటమి పేరుతో ఒక్కటిగా ఉంటూ ప్రపంచ మార్కెట్లను ఆక్రమించుకొనేందుకు చూస్తున్నాయి తప్ప దెబ్బలాడుకోవటం లేదు. చైనా, వియత్నాం, క్యూబాలను దెబ్బ తీసేందుకు విడివిడిగా, ఉమ్మడిగా ప్రయత్నిస్తున్నాయి. జి7 దేశాలు రష్యాను కూడా తమతో కలుపుకొని జి8గా మారి జూనియర్ భాగస్వామిగా చేసుకొనేందుకు చూడటంతో రష్యా అంగీకరించలేదు. అందుకే దాన్ని పక్కన పెట్టి కత్తిగట్టాయి. తరువాత ఏం జరుగుతుందో తెలియదుగాని ప్రస్తుతానికి అనివార్య స్థితిలో చైనాకు రష్యా దగ్గరకావాల్సి వచ్చింది. అమెరికాను ఎదుర్కొనేందుకు చైనాకూ రష్యా, ఇరాన్ వంటి దేశాల అవసరం ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో కూడా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు నాజీ కూటమిని ఓడించేందుకు సోవియట్‌తో చేతులు కలపాల్సి వచ్చిన సంగతి తెలిసిందే. పెట్టుబడిదారీ విధానం ముందుకు పోవటానికి, నూతన మార్కెట్ల వేటలో ప్రపంచీకరణను ముందుకు తెచ్చింది. అది కూడా ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. దాంతో పెట్టుబడిదారీ దేశాలు గతం మాదిరి రక్షణ చర్యలకు దిగాయి. గడచిన పది సంవత్సరాల్లో అమెరికాలో ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ ఉత్పాదక రంగంలో పెరుగుదల దాదాపు లేదు. అమెరికా వాణిజ్య లోటును తగ్గించటంలో కూడా ట్రంప్, బైడెన్ విఫలమయ్యారు. రక్షణాత్మక చర్యలు కూడా విఫలమయ్యాయి. సోషలిస్టు దేశాలు యుద్ధాన్ని కోరుకోవటం లేదు. అదిరించి బెదిరించి తమ ఉత్పత్తులను అమ్ముకొనేందుకు చూస్తున్నాయి తప్ప సామ్రాజ్యవాదులు యుద్ధం చేసే స్థితిలో లేరు. ఈ పూర్వరంగంలో కుట్ర సిద్ధాంతాలు చెబుతున్నట్లు ఇప్పటికైతే మూడవ ప్రపంచ యుద్ధం వచ్చే స్థితి లేదు. అయితే పెట్టుబడిదారీ విధానం సంక్షోభం, వైఫల్యాన్ని అధిగమించేందుకు ఎంతకైనా తెగిస్తుందనే అంశాన్ని సదా గమనంలో ఉంచుకోవాలి. ●

సందర్భం

ప్రమాదంలో పర్యావరణం



ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5) అనేది మన పర్యావరణాన్ని రక్షించడానికి ప్రపంచవ్యాప్త అవగాహన, కార్యాచరణను ప్రోత్సహించడానికి ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన రోజు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సానుకూల మార్పును ప్రేరేపించడానికి ప్రపంచ వేదిక. 150 కంటే ఎక్కువ దేశాల నుండి ప్రజలు ఈ ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ దినోత్సవంలో పాల్గొంటారు. పర్యావరణ రక్షణ చర్యలు చేపట్టడానికి, మరింత స్థిరమైన ప్రపంచాన్ని ఏర్పరచడానికి ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు జరుపుకునే కార్యక్రమం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణంపై దృష్టి సారించిన అతి పెద్ద అంతర్జాతీయ కార్యక్రమం.

ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రచారం "మన భూమి" అనే నినాదంతో...భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తి, పద్ధతులపై దృష్టి సారిస్తుంది. మన భవిష్యత్తు, మన తరం, భూమి పునరుద్ధరణ ప్రధానాంశాలు. సౌదీ అరేబియా 2024 ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రపంచ వేడుకలను నిర్వహించనుంది.

వాతావరణ మార్పు, పర్యావరణ వ్యవస్థ నష్టం, భూమి ఎడారీకరణ వంటి తీవ్రమైన పరిణామాలతో మానవ-ప్రేరిత పర్యావరణ నష్టం పెరుగుతుంది. పర్యావరణాన్ని పరిరక్షించడం, భూమి మరియు ప్రకృతిని వాటి సహజ స్థితికి పునరుద్ధరించడం ప్రస్తుత తరంగా మన కర్తవ్యం. ఉత్పాదక భూమిని రక్షించడానికి, పునరుద్ధరించడానికి జీవనోపాధిని పెంచడానికి, ఆహార భద్రతకు మద్దతు ఇవ్వడానికి, పెంచడానికి నిర్దేశించబడింది. మన భూమి భవిష్యత్తు ప్రమాదంలో పడింది. ఎడారీకరణ, భూమి క్షీణత, కరువు అనేది మన కాలంలోని అత్యంత ముఖ్యమైన పర్యావరణ సవాళ్లలో ఒకటి.

మన దేశంలో కూడా "మన భూమి" అనే నినాదంతో భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తిపై దృష్టి సారించాలి. ప్రభుత్వాలు ఆ వైపు కార్యాచరణను రూపొందించి కచ్చితంగా అమలు చేయాలి. పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు, సైన్సు సంస్థలు ప్రచారం విస్తృతంగా నిర్వహించాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా యువతను ఈ కార్యక్రమాల్లో ఇముడ్చుకుని కలసి పనిచేయాలి. అంతర్జాతీయ నిబంధనలు ప్రభుత్వాలు పాటించేలా ప్రజా ఉద్యమం దిశా నిర్దేశం చేయాలి. అన్ని పర్యావరణ పరిరక్షణ సంస్థలు, వ్యక్తులు ఒక ఉద్యమంలా ఐక్యంగా పనిచేయాలి.

- కె.వి.వి. సత్యనారాయణ,
రాష్ట్ర పర్యావరణ కమిటీ కన్వీనర్, సెల్ : 8500004953

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com





తీర్పు - 2024



విజయవాడ

ఇచ్ఛాపురం
బెందాళం అశోక్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,10,612
2.పిరియా విజయ (వైసిపి)- 70,829
3.ఎస్.చక్రవర్తి రెడ్డి (కాంగ్రెస్)- 792

పలాస
గౌతు శిరీష (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,01,560
2.సీదిరి అప్పలరాజు (వైసిపి) - 61,210
3. మజ్జి త్రినాథరావు (కాంగ్రెస్) - 1064

టెక్కలి
కె.అచ్చెన్నాయుడు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,07,923
2.దువ్వాడ శ్రీనివాస్ (వైసిపి) - 73,488
3.కిల్లి కృపారాణి (కాంగ్రెస్)- 2684

పాతపట్నం
మామిడి గోవిందరావు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 89,452
2.రెడ్డి శాంతి (వైసిపి) - 62,925
3. వెంకటరావు (కాంగ్రెస్)- 3565

శ్రీకాకుళం
గొండు శంకర్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,17,091
2.ధర్మాన ప్రసాదరావు (వైసిపి) : 64,570
3.అంబటి కృష్ణారావు (కాంగ్రెస్) : 4353

ఆమదాలవలస
కూన రవికుమార్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 88,003
2.తమ్మినేని సీతారాం (వైసిపి) : 52,971
3.సువ్వారి గాంధీ (ఇండిపెండెంట్)

ఎచ్చెర్ల
ఎన్.ఈశ్వరరావు (బిజెపి)
వచ్చిన ఓట్లు : 1,12,770
2.గొర్లె కిరణ్‌కుమార్ (వైసిపి) : 83,681
2. మల్లేశ్వరరావు (కాంగ్రెస్) : 2452

నర్సన్నపేట
బగ్గు రమణమూర్తి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 99,951
2.ధర్మాన కృష్ణదాస్ (వైసిపి) : 70,580
3. నరసింహమూర్తి (కాంగ్రెస్) : 2225

రాజాం (ఎస్‌సి)
కోండ్రు మురళీ మోహన్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 94,385
2. తలే రాజేష్ (వైసిపి) : 73,663
3. కంబాల రాజవర్ధన (కాంగ్రెస్) : 3684

పాలకొండ (ఎస్‌టి)
నిమ్మక జయకృష్ణ (జనసేన)
వచ్చిన ఓట్లు : 75,208
2. వి.కళావతి (వైసిపి) : 61,917
3. సవర చంటిబాబు (కాంగ్రెస్) : 2041

కురుపాం (ఎస్‌టి)
తోయిక జగదీశ్వరి (జనసేన)
వచ్చిన ఓట్లు : 83,355
2. పి.పుష్ప శ్రీవాణి (వైసిపి) : 59,855
3.మండంగి రమణ (సిపిఎం) : 3923

పార్వతీపురం (ఎస్‌సి)
బోనెల విజయచంద్ర (టిడిపి)
వచ్చిన ఓట్లు : 83,905
2.అలజంగి జోగారావు(వైసిపి) : 59,491
3. బత్తిన మోహనరావు (కాంగ్రెస్) : 1640

సాలూరు (ఎస్‌టి)
గుమ్మడి సంధ్యారాణి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 80,211
2. పి.రాజన్నదొర (వైసిపి) : 66,478
3. ముచ్చల పుష్పారావు (కాంగ్రెస్) : 2239

బొబ్బిలి
ఆర్‌విఎస్‌కెకె రంగారావు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,12,366
2. అప్పలనాయుడు (వైసిపి) : 67,718
3. మరిపి విద్యాసాగర్ (కాంగ్రెస్) : 4782

చీపురుపల్లి
కళావెంకటరావు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 88,225
2. బొత్స సత్యనారాయణ (వైసిపి) 76,254
3. జమ్ము ఆదినారాయణ (కాంగ్రెస్) : 4087

గజపతినగరం
కొండపల్లి శ్రీనివాస్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 98,051
2. బొత్స అప్పలనర్సయ్య (వైసిపి) 72,750
3. దోల శ్రీనివాస్ (కాంగ్రెస్) : 1315

నెల్లిమర్ల
లోకం నాగమాధవి (జనసేన)
వచ్చిన ఓట్లు : 1,09,915
2. బి.అప్పలనాయుడు (వైసిపి) 70,086
3. సరగడ రమేష్‌కుమార్ (కాంగ్రెస్) : 1667

విజయనగరం
పి.అదితి గజపతిరాజు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,21,241
2. వీరభద్రస్వామి (వైసిపి)- 60,632
3. మీసాల గీత (స్వతంత్ర అభ్యర్థి) : 2054

శృంగవరపుకోట
కోళ్ల లలితకుమారి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,11,026
2. కె.శ్రీనివాసరావు (వైసిపి) : 72,236
3. గేదెల తిరుపతి (కాంగ్రెస్) : 1918

భీమిలి
గంటా శ్రీనివాసరావు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,76,230
2.ఎం.శ్రీనివాసరావు (వైసిపి) : 83,829
3.ఎవి.వర్మరాజు (కాంగ్రెస్) : 5147

విశాఖపట్నం తూర్పు
రామకృష్ణబాబు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,32,047
2. సత్యనారాయణ (వైసిపి) : 61,170
3.వి.శిరీష (ఇండిపెండెంట్) : 3503

విశాఖపట్నం దక్షిణం
వంశీకృష్ణ శ్రీనివాస్ (జనసేన)
వచ్చిన ఓట్లు : 97,868
2. వాసుపల్లి గణేష్ (వైసిపి) : 33,274
3. వి.సంతోష్‌కుమార్ (కాంగ్రెస్) : 3940

విశాఖపట్నం ఉత్తరం
పి.విష్ణుకుమార్ రాజు (బిజెపి)
వచ్చిన ఓట్లు : 1,08,801
2.కెకె.రాజు (వైసిపి) : 61,267
3.వి.శిరీష (ఇండిపెండెంట్) : 5311

విశాఖపట్నం పశ్చిమ
పి.గణబాబు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 90,805
2. ఆనంద్ కుమార్ (వైసిపి) : 55,621
3. ఎ.రామచంద్రరావు (బిఎస్‌పి) : 1157

గాజువాక
పల్లా శ్రీనివాసరావు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,57,703
2.గుడివాడ అమర్‌నాథ్ (వైసిపి) : 62,468
3.కెకె.ప్రదీప్ (ఇండిపెండెంట్) : 4316

చోడవరం
కెఎస్ఎన్ఎస్.రాజు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,09,651
2. కరణం ధర్మశ్రీ (వైసిపి) : 67,462
3. జె.శ్రీనివాసరావు (కాంగ్రెస్) : 2527

మాడుగల
సత్యనారాయణ మూర్తి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 91,869
2.అనురాధ (వైసిపి) : 63,843
3.బి.శ్రీనివాస్ (కాంగ్రెస్) : 1784

అరకువ్యాలి (ఎస్‌టి)
ఆర్.మత్స్యలింగం (వైసిపి)
వచ్చిన ఓట్లు : 65,658
2.పాంగి రాజారావు (బిజెపి) : 33,781
3.రామన్న (ఇండిపెండెంట్) : 13,555

పాడేరు (ఎస్‌టి)
విశ్వేశ్వరరాజు (వైసిపి)
వచ్చిన ఓట్లు : 68,170
2.గిడ్డి ఈశ్వరి (టిడిపి) : 48,832
3.వి.సుబ్బారావు (ఇండిపెండెంట్) : 15935

అనకాపల్లి
కొణతాల రామకృష్ణ (జనసేన)
వచ్చిన ఓట్లు : 1,15,126
2.ఎం.భరత్ కుమార్ (వైసిపి) : 49,362
3.ఐఆర్.గంగాధర్ (కాంగ్రెస్) : 1895

పెందుర్తి
పి.రమేష్‌బాబు (జనసేన)
వచ్చిన ఓట్లు : 1,49,611
2.అదీప్‌రాజ్ (వైసిపి) : 67,741
3.పి.భగత్ (కాంగ్రెస్) : 4224

యలమంచిలి
ఎస్.విజయ్‌కుమార్ (జనసేన)
వచ్చిన ఓట్లు : 1,09,443
2.కన్నబాబు రాజు (వైసిపి) : 60,487
3.టిఆర్.నర్సింగరావు (కాంగ్రెస్) : 1822

పాయకరావుపేట
వి.అనిత (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,20,042
2.కంబాల జోగులు (వైసిపి) : 76,315
3.బి.తాతారావు (కాంగ్రెస్) : 2087

నర్సీపట్నం
అయ్యన్నపాత్రుడు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 99,849
2.పి.ఉమాశంకర్‌గణేష్ (వైసిపి) : 75,173
3.బి.నాగరాజు (బిఎస్‌పి) : 1244

తుని
యనమల దివ్య (టిడిపి)
వచ్చిన ఓట్లు : 97,206
2.దాడిశెట్టి రాజా (వైసిపి) : 82,029
3.జి.శ్రీనివాసరావు (కాంగ్రెస్) :1923

ప్రత్తిపాడు
వరుపుల సత్యప్రభ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,03,002
2. వి.సుబ్బారావు (వైసిపి) : 64,234
3. సత్యనారాయణ (కాంగ్రెస్) : 1354

పీఠాపురం
కె.పవన్‌కళ్యాణ్ (జనసేన)
వచ్చిన ఓట్లు : 1,34,394
2. వంగా గీత (వైసిపి) : 64,115
3.గౌరిమణి (ఇండిపెండెంట్) : (1495)

కాకినాడ(రూరల్)
పంతం నానాజీ (జనసేన)
వచ్చిన ఓట్లు : 1,34,414
2. కె.కన్నబాబు (వైసిపి) : 62,374
3.వీరాస్వామి (నవరంగ్ కాంగ్రెస్ పార్టీ) : 2365

పెద్దాపురం
నిమ్మకాయల చినరాజప్ప (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,05,685
2. డి.దొరబాబు (వైసిపి) : 65,235
3. తుమ్మల దొరబాబు (కాంగ్రెస్) : 2168

అనపర్తి
నల్లమిల్లి రామకృష్ణారెడ్డి (బిజెపి)
వచ్చిన ఓట్లు : 1,05,720
2.సూర్యనారాయణ (వైసిపి) : 84,870
3.వై.శ్రీనివాసరావు (కాంగ్రెస్) : 1300

కాకినాడ సిటీ
వి.వెంకటేశ్వరరావు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,13,014
2.డి.చంద్రశేఖర్‌రెడ్డి (వైసిపి) : 56,442
3. చెక్కా నూకరాజు (కాంగ్రెస్) : 2138

రామచంద్రాపురం
వాసంశెట్టి సుభాష్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 97,652
2. పిల్లి సూర్యప్రకాష్ (వైసిపి) : 71,365
3.రాణి (బిఎస్‌పి) : 1206

ముమ్మిడివరం
దాట్ల సుబ్బరాజు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,18,687
2. పి.సతీష్‌కుమార్ (వైసిపి) : 79,951
3. వాకపల్లి భీమారావు (బిఎస్‌పి) : 2782

అమలాపురం (ఎస్‌సి)
అయితాబత్తుల ఆనందరావు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,04,022
2.పినిపే విశ్వరూప్ (వైసిపి) : 65,394
3. మోహన్‌బాబు (బిఎస్‌పి) : 1991

రాజోలు (ఎస్‌సి)
దేవ వరప్రసాదరావు (జనసేన)
వచ్చిన ఓట్లు : 95,514
2. జి.సూర్యారావు (వైసిపి) : 56,503
3. ప్రసన్నకుమార్ (కాంగ్రెస్) : 1435

పి గన్నవరం (ఎస్‌సి)
గిడ్డి సత్యనారాయణ (జనసేన)
వచ్చిన ఓట్లు : 96,108
2.వి. వేణుగోపాలరావు (వైసిపి) : 62,741
3. కొల్లాబత్తుల సత్యం (బిఎస్‌పి) : 1819

కొత్తపేట
బి.సత్యానందరావు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,34,286
2.చిర్ల జగ్గిరెడ్డి (వైసిపి) : 77,807
3. ఈశ్వరరావు (కాంగ్రెస్) : 1169

మండపేట
వేగుళ్ల జోగేశ్వరరావు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,16,309
2. తోట త్రిమూర్తులు (వైసిపి) : 71,874
3. కె.ప్రభాకర్‌రావు (కాంగ్రెస్) : 1484

రాజానగరం
బత్తుల బలరామకృష్ణ (జనసేన)
వచ్చిన ఓట్లు : 1,05,995
2. జక్కంపూడి రాజా (వైసిపి) : 71,946
3. వెంకటశ్రీనివాస్ (కాంగ్రెస్) :1901

రాజమండ్రి సిటీ
ఆదిరెడ్డి శ్రీనివాస్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,23,291
2. మార్గాని భరత్ (వైసిపి) : 51,887
3. బోడా వెంకట్ (కాంగ్రెస్) : 1918

రాజమండ్రి రూరల్
గోరంట్ల బుచ్చియ్యచౌదరి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,29,060
2. వేణుగోపాలకృష్ణ (వైసిపి) : 64,970
3. మురళీధర్ (కాంగ్రెస్) : 2728

జగ్గంపేట
జ్యోతుల నెహ్రూ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,13,593
2.తోట నరసింహం (వైసిపి) : 60,917
3. సూర్యచంద్ర (ఇండిపెండెంట్) : 12531

రంపచోడవరం (ఎస్‌టి)
ఎం.శిరీషా దేవి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 90,087
2.ఎన్.ధనలక్ష్మి (వైసిపి) : 80,948
3.లోతా రామారావు(సిపిఎం) : 21265

కొవ్వూరు (ఎస్‌సి)
ముప్పిడి వెంకటేశ్వరరావు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 92,743
2.తలారి వెంకట్రావు (వైసిపి) : 58,797
3.అరుణకుమారి (కాంగ్రెస్) : 1897

నిడదవోలు
కందుల దుర్గేష్ (జనసేన)
వచ్చిన ఓట్లు : 1,02,699
2.జి.శ్రీనివాస్ (వైసిపి) : 69,395
3. సత్యప్రసాద్ (ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్) : 1691

ఆచంట
పితాని సత్యనారాయణ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 85,402
2.శ్రీరంగనాథరాజు (వైసిపి) : 58,848
3. సత్యనారాయణ (కాంగ్రెస్) : 1872

పాలకొల్లు
రామానాయుడు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,13,114
2. గుడాల గోపీ (వైసిపి) : 45,169
3.కె.అర్జునరావు(కాంగ్రెస్) : 1945

నరసాపురం
బొమ్మిడి నాయకర్ (జనసేన)
వచ్చిన ఓట్లు : 94,116
2.ప్రసాదరాజు (వైసిపి) : 44,378
3. కృష్ణప్రసాద్(కాంగ్రెస్) : 1915

భీమవరం
రామాంజనేయులు (జనసేన)
వచ్చిన ఓట్లు : 1,30,424
2. గ్రంథి శ్రీనివాస్ (వైసిపి) : 63,450
3. అంకెం సీతారాం (కాంగ్రెస్) : 3252

ఉండి
రఘురామకృష్ణంరాజు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,16,902
2.నర్సింహరాజు (వైసిపి) : 60,125
3.శివరామరాజు (ఫార్వర్డ్ బ్లాక్) : 13260

తణుకు
ఆరిమిల్లి రాధాకృష్ణ (టిడిపి)
వచ్చిన ఓట్లు:1,29,547
2. కె.వి.నాగేశ్వరరావు (వైసిపి) : 57,426
3. కడలి రామారావు(కాంగ్రెస్) : 2422

తాడేపల్లిగూడెం
బొలిశెట్టి శ్రీనివాస్ (జనసేన)
వచ్చిన ఓట్లు : 1,16,443
2.సత్యనారాయణ (వైసిపి) : 53,951
3. మార్నీడు శేఖర్ (కాంగ్రెస్): 1901

ఉంగుటూరు
పత్సమట్ల ధర్మరాజు (జనసేన)
వచ్చిన ఓట్లు : 1,08,894
2. పి. వాసుబాబు (వైసిపి) : 63,949
3. హరికుమార్‌రాజు(కాంగ్రెస్) : 3130

దెందులూరు
చింతమనేని ప్రభాకర్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,07,287
2. అబ్బాయిచౌదరి (వైసిపి) : 81,021
3. రమేష్‌బాబు (కాంగ్రెస్) : 1607

ఏలూరు
బడేటి రాధాకృష్ణ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,11,562
2.ఆళ్ల నాని (వైసిపి) : 49174
3. మత్తే బాబు (రిపబ్లికన్ పార్టీ) : 1770

గోపాలపురం (ఎస్‌సి)
మద్దిపాటి వెంకట్రాజు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,14,420
2. తానేటి వనిత (వైసిపి) : 87,636
3. ఎస్.మార్టిన్‌లూథర్ (కాంగ్రెస్) 2387

పోలవరం (ఎస్‌సి)
చిర్రి బాలరాజు (జనసేన)
వచ్చిన ఓట్లు : 1,01,453
2. తెల్లం రాజ్యలక్ష్మి (వైసిపి) : 93,518
3. ఎస్.రామ్మోహన్ (ఇండిపెండెట్) 3811

చింతలపూడి (ఎస్‌సి)
సొంగా రోషన్‌కుమార్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,20,126
2. విజయరాజు (వైసిపి) : 92,360
3.ఉన్నమట్ల ఎలిజా (కాంగ్రెస్) : 4958

తిరువూరు (ఎస్‌సి)
కొలికపూడి శ్రీనివాసరావు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,00,719
2.నల్లగట్ల స్వామిదాసు (వైసిపి) : 78,845
3. తాంతియా కుమారి (కాంగ్రెస్) : 1329

నూజివీడు
కొలుసు పార్థసారథి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,08,229
2. ప్రతాప్ అప్పారావు (వైసిపి) : 95,851
3. మరీదు కృష్ణ(కాంగ్రెస్) : 2405

గన్నవరం
యార్లగడ్డ వెంకట్రావు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,35,552
2.వల్లభనేని వంశీ (వైసిపి) : 97,924
3.కళ్లం వెంకటేశ్వరరావు (సిపిఎం) : 1219

గుడివాడ
వెనిగండ్ల రాము (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,09,980
2.కొడాలి నాని (వైసిపి) : 56,940
3.వడ్డాది గోవిందరావు(కాంగ్రెస్) : 1333

కైకలూరు
కామినేని శ్రీనివాస్ (బిజెపి)
వచ్చిన ఓట్లు : 1,09,280
2. నాగేశ్వరరావు (వైసిపి) : 64,007
3.బి.నోబుల్ (కాంగ్రెస్) : 2480

పెడన
కాగిత కృష్ణ ప్రసాద్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 91,394
2.ఉప్పాల రమేష్ (వైసిపి) : 53,271
3.శౌరి నాగరాజు (కాంగ్రెస్) : 1354

మచిలీపట్నం
కొల్లు రవీంద్ర (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,05,044
2.పేర్ని కిట్టు (వైసిపి) : 54,802
3.మతీన్ ఖాన్ (కాంగ్రెస్) : 1443

అవనిగడ్డ
మండలి బుద్ధప్రసాద్ (జనసేన)
వచ్చిన ఓట్లు : 1,13,460
2.ఎస్ రమేష్ బాబు (వైసిపి) : 67,026
3.అందె శ్రీరామ్మూర్తి (కాంగ్రెస్) : 1068

పామర్రు (ఎస్‌సి)
వర్ల కుమార్ రాజా (టిడిపి)
వచ్చిన ఓట్లు : 94,189
2.కె.అనిల్ కుమార్ (వైసిపి) : 64,499
3.డి.వై.దాసు (కాంగ్రెస్) : 2233

పెనమలూరు
బోడే ప్రసాద్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,44,912
2.జోగి రమేష్ (వైసిపి) : 84,997
3.సుబ్రహ్మణ్యం (కాంగ్రెస్) : 2596

విజయవాడ పశ్చిమ
సుజనా చౌదరి (బిజెపి)
వచ్చిన ఓట్లు : 1,05,669
2.షేక్ ఆసీఫ్ (వైసిపి) : 58,637
3.జి.కోటేశ్వరరావు (సిపిఐ) : 3723

విజయవాడ తూర్పు
గద్దె రామమ్మోహనరావు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,18,841
2.దేవినేని అవినాష్ (వైసిపి) :69,201
3.డి.కూనపరెడ్డి (ఆల్ ఇండియా జైహింద్ పార్టీ) : 2765

మైలవరం
వసంత కృష్ణ ప్రసాద్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,37,338
2. తిరుపతిరావు (వైసిపి) : 94,509
3. బొర్రా కిరణ్ (కాంగ్రెస్) : 4652

నందిగామ (ఎస్‌సి)
తంగిరాల సౌమ్య (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,02,201
2.ఎం.జగన్మోహనరావు (వైసిపి) : 74,806
3.బర్రె ఉదయ్ కిరణ్ (బిఎస్‌పి) : 2148

జగ్గయ్యపేట
శ్రీరాం రాజగోపాల్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 98,479
2. ఉదయభాను (వైసిపి) : 82,502
3. కర్నాటి అప్పారావు (కాంగ్రెస్): 2527

విజయవాడ సెంట్రల్
బోండా ఉమా (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,30,034
2.వెలంపల్లి శ్రీనివాస్ (వైసిపి) : 61,148
3.సిహెచ్.బాబూరావు (సిపిఎం): 4887

రాత్రి 12 గంటల వరకు
అందిన సమాచారం

పెదకూరపాడు
బాష్యం ప్రవీణ్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,12,957
2.శంకరరావు (వైసిపి) : 91,868
3. నాగేశ్వరరావు (కాంగ్రెస్) : 1290

వేమూరు (ఎస్‌సి)
నక్కా ఆనందరాబాబు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 94922
2. వి.అశోక్‌బాబు (వైసిపి) : 72901
3. జి.సుబ్బారావు (కాంగ్రెస్) : 1664

రేపల్లె
అనగాని సత్య ప్రసాద్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,11,129
2. ఈవూరు గణేష్ (వైసిపి) : 71,182
3. ఎం.శ్రీనివాసరావు (కాంగ్రెస్) : 2841

తెనాలి
నాదెండ్ల మనోహర్ (జనసేన)
వచ్చిన ఓట్లు : 1,23,961
2.అన్నాబత్తుని శివ (వైసిపి) : 75,849
3.కారుమంచి సునీల్ (బిఎస్‌పి) : 2188

బాపట్ల
వి.నరేంద్రవర్మరాజు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 90,626
2. కోనా రఘుపతి (వైసిపి) : 62,858
3. జి అంజిబాబు (కాంగ్రెస్) : 4193

ప్రత్తిపాడు (ఎస్‌సి)
రామాంజనేయులు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,28,665
2.కిరణ్‌కుమార్ (వైసిపి) : 86,650
3.కొరివి వినయ్‌కుమార్ (కాంగ్రెస్) : 3491

గుంటూరు పశ్చిమ
గల్లా మాధవి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,16,067
2. విడదల రజిని (వైసిపి) : 64,917
3. ఆర్.జాన్‌బాబు (కాంగ్రెస్) : 3719

వినుకొండ
జీవీ ఆంజనేయులు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,31,438
2.బి.బ్రహ్మనాయుడు(వైసిపి) : 1,01,171
3.శ్రీనివాసరావు (కాంగ్రెస్) : 1902

మాచర్ల
బ్రహ్మానందరెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,22,413
2.పి.రామకృష్ణారెడ్డి (వైసిపి) : 89,095
3. గుండాల సైదులు (బిఎస్‌పి) : 2427

తాడికొండ (ఎస్‌సి)
తెనాలి శ్రావణ్‌కుమార్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,09,585
2. సుచరిత (వైసిపి) : 69,979
3. సుశీల్‌రాజా (కాంగ్రెస్) : 2514

మంగళగిరి
నారా లోకేష్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,67,710
2. మురుగుడు లావణ్య (వైసిపి) : 76,297
3. జొన్నా శివశంకరరావు (సిపిఎం) : 2629

పొన్నూరు
ధూళిపాళ్ల నరేంద్ర (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,10,410
2. అంబటి మురళీకృష్ణ (వైసిపి) : 77,495
3. జాక్కా రవీంద్రనాథ్ (కాంగ్రెస్) : 2400

గుంటూరు తూర్పు
మహ్మద్ నసీర్ అహ్మద్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,00,815
2. నూరీ ఫాతిమా (వైసిపి) : 68,853
3. షేక్ మస్తాన్ వలి (కాంగ్రెస్) : 5239

చిలకలూరిపేట
ప్రత్తిపాటి పుల్లారావు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,11,062
2.మనోహరనాయుడు (వైసిపి) 77,800
3.మద్దుగల రాధాకృష్ణ (కాంగ్రెస్) : 2270

నరసరావుపేట
అరవిందబాబు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,03,167
2.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి (వైసిపి) 83,462
3.మహబూబ్ బాషా (కాంగ్రెస్) : 1820

సత్తెనపల్లి
కన్నా లక్ష్మీనారాయణ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,17,965
2. అంబటి రాంబాబు (వైసిపి) : 90,129
3. చుక్కా చంద్రపాల్ (కాంగ్రెస్) : 1580

గురజాల
యరపతినేని శ్రీనివాస్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,28,201
2. కాసు మహేష్‌రెడ్డి (వైసిపి) : 98,715
3. ఎలమందారెడ్డి (కాంగ్రెస్) : 2156

తీర్పు - 2024

ఎర్రగొండపాలెం (ఎస్సీ)
చంద్రశేఖర్ తాటిపత్రి (వైసిపి)
వచ్చిన ఓట్లు 91,741
2. ఎరిక్సన్ బాబు (టిడిపి) 86,541
3. బి. అజితరావు (కాంగ్రెస్) 2192

దర్శి
శివప్రసాద్‌రెడ్డి (వైసిపి)
వచ్చిన ఓట్లు 99779
2.గొట్టిపాటి లక్ష్మి (టిడిపి) 97416
3.కొండారెడ్డి (కాంగ్రెస్) 1956

పర్చూరు
సాంబశివరావు (టిడిపి)
వచ్చిన ఓట్లు 110575
2.బాలాజీ (వైసిపి) 86562
3. శ్రీలక్ష్మి జ్యోతి (కాంగ్రెస్)2293

అద్దంకి
గొట్టిపాటి రవికుమార్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 116418
2.హనిమిరెడ్డి (వైసిపి)91528

చీరాల
ఎంఎం.కొండయ్య (టిడిపి)
వచ్చిన ఓట్లు : 71,360
2.కరణం వెంకటేష్ (వైసిపి) 50,802
3.ఆమంచి కృష్ణమోహన్ (కాంగ్రెస్) 41,295

సంతనూతలపాడు (ఎస్సీ)
బిఎన్.విజయ్‌కుమార్ (టిడిపి)
వచ్చిన ఓట్లు 105757
2. మేరుగ నాగార్జున (వైసిపి)75,372
3.కె. వెంకట్రావు (బిఎస్‌పి)3230

ఒంగోలు
దామచర్ల జనార్ధన్‌రావు (టిడిపి)
వచ్చిన ఓట్లు 118800
2. బాలినేని శ్రీనివాసరెడ్డి (వైసిపి) 84774
3.టి. నాగలక్ష్మి (కాంగ్రెస్)2067

కందుకూరు
ఇంటూరి నాగేశ్వరరావు (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,07,546
2.బుర్రా మధుసూదన్‌యాదవ్ (వైసిపి) 89,733
3. గౌస్‌మొహిద్దీన్ (కాంగ్రెస్) 2,281

కొండపి (ఎస్సీ)
డోలా వీరాంజనేయ స్వామి (టిడిపి)
వచ్చిన ఓట్లు116674
2. ఆదిమూలపు సురేష్ (వైసిపి) 91918
3.పి. సుధాకర్‌రావు (కాంగ్రెస్) 1666

మార్కాపురం
కందుల నారాయణరెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు 99005
2.అన్నా రాంబాబు (వైసిపి) 85026
3. సయ్యద్ జావీద్ అన్వర్ (కాంగ్రెస్) 2088

గిద్దలూరు
ఎం. అశోక్‌రెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు: 98463
2.కె. నాగార్జున రెడ్డి (వైసిపి) 97490
3.పి. రంగస్వామి (కాంగ్రెస్) 2879

కనిగిరి
ఉక్కు ఉగ్రనరసింహారెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 107045
2. దడాల నారాయణ (వైసిపి)92441
3.బి. సుబ్బారెడ్డి (కాంగ్రెస్)1838

కావలి
కావ్య కృష్ణారెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,06,536
2.రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి (వైసిపి) 75,588
3.పసుపులేటి సుధాకర్ (ఇండిపెండెట్) 11,111

ఆత్మకూరు
ఆనం రామనారాయణరెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు 91,165
2.మేకపాటి విక్రమ్‌రెడ్డి (వైసిపి) 83,589
3. చేవూరు శ్రీధర్‌రెడ్డి (కాంగ్రెస్)2915

కోవూరు
వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,30,623
2.నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి (వైసిపి) 76,040
3.నారపురెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి (కాంగ్రెస్) 3,203

నెల్లూరు సిటీ
పొంగూరు నారాయణ (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,20,551
2.ఎండి ఖలీల్ (వైసిపి) 48,062
3.మూలం రమేష్ (సిపిఎం) 2,038

నెల్లూరు రూరల్
కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,09,975
2.ఆదాల ప్రభాకర్‌రెడ్డి (వైసిపి) 75,495
3.ఎస్‌కె.ఫయాజ్ (కాంగ్రెస్) 4,280

సర్వేపల్లి
సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,03,278
2.కాకాణి గోవర్ధన్‌రెడ్డి (వైసిపి) 86,990
3.పూల చంద్రశేఖర్ (కాంగ్రెస్) 1,570

గూడూరు
పాశం సునీల్‌కుమార్ (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,02,675
2.మేరగ మురళీధర్ (వైసిపి) 81,483
3.డాక్టర్ యు.రామకృష్ణారావు (కాంగ్రెస్) 3,308

సూళ్లూరుపేట
నేదురుమల్లి విజయశ్రీ (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,11,048
2.కిలివేటి సంజీవయ్య (వైసిపి) 81,933
3.చందనమూడి శివ (కాంగ్రెస్) 4,124

వెంకటగిరి
కురుగొండ్ల రామకృష్ణ (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,04,398
2.నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి (వైసిపి) 88,104
3.పంటా శ్రీనివాసులురెడ్డి (కాంగ్రెస్) 1935

ఉదయగిరి
కాకర్ల సురేష్ (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,01,535
2. మేకపాటి రాజగోపాల్‌రెడ్డి (వైసిపి) 91,916
3.సోము అనిల్ కుమార్‌రెడ్డి (కాంగ్రెస్) 2,512

ఆళ్లగడ్డ
భూమా అఖిల ప్రియ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 98,881
2.గంగుల బ్రిజేంద్రా రెడ్డి (వైసిపి) 86,844
3. హుస్సేన్ బాషా (కాంగ్రెస్)6100

శ్రీశైలం
బుడ్డా రాజశేఖర్ రెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 81,699
2. శిల్పా చక్రపాణి రెడ్డి (వైసిపి) 75,314
3. ఇస్మాయిల్ (కాంగ్రెస్) 3429

నందికొట్కూరు (ఎస్సీ)
జి.జయసూర్య (టిడిపి)
వచ్చిన ఓట్లు : 92,004
2. దారా సుధీర్ (వైసిపి) 82,212
3. తొగూరు ఆర్థర్ (కాంగ్రెస్)7,949

కర్నూలు
టిజి భరత్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 91,690
2. ఎఎండి ఇంతియాజ్ (వైసిపి) 72,814
3. జిలానీ బాషా (కాంగ్రెస్) 9022

పాణ్యం
గౌరు చరిత రెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,41,272
2. కాటసాని రాంభూపాల్ రెడ్డి (వైసిపి) 1,00,681
3. డి.గౌస్ దేశాయ్ (సిపిఎం) 3081

నంద్యాల
ఎన్.ఎండి ఫరూక్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,03,075
2. శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి (వైసిపి) 90,742
3. జి.గోకులప్ కృష్ణారెడ్డి (కాంగ్రెస్)6418

బనగానపల్లి
బిసి జనార్ధన్ రెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు :1,10,603
2. కాటసాని రామిరెడ్డి (వైసిపి) 85,037
3. పుల్లయ్య యాదవ్ (కాంగ్రెస్) 3,344

డోన్
కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 93,523
2. బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి (వైసిపి) 87,474
3. మద్దిలేటి స్వామి (కాంగ్రెస్) 3988

పత్తికొండ
కెఇ. శ్యాం కుమార్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 98,849
2. కంగాటి శ్రీదేవి (వైసిపి) 84,638
3. రామచంద్రయ్య (సిపిఐ) 1956

కోడుమూరు (ఎస్సీ)
బొగ్గుల దస్తగిరి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,01,703
2.ఆదిమూలపు సతీష్ (వైసిపి) 80,120
3. పి.మురళీకృష్ణ (కాంగ్రెస్) 9,835

ఎమ్మిగన్నూరు
బి.జె. నాగేశ్వరరెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు :103089
2.బుట్టా రేణుక (వైసిపి)87252
3.కాశీం వలీ (కాంగ్రెస్) 7831

మంత్రాలయం
వై.బాలనాగిరెడ్డి (వైసిపి)
వచ్చిన ఓట్లు : 87,662
2. ఎన్.రాఘవేంద్ర రెడ్డి (టిడిపి) 74,857
3. మురళీ కృష్ణరాజు దొర (కాంగ్రెస్)4660

ఆదోని
వాల్మీకి పార్థసారథి (బిజెపి)
వచ్చిన ఓట్లు : 89,929
2. వై.సాయి ప్రసాద్ రెడ్డి (వైసిపి) 71,765
3. రమేష్ యాదవ్ (కాంగ్రెస్) 7,622

ఆలూరు
బి. విరూపాక్షి (వైసిపి)
వచ్చిన ఓట్లు : 100264
2.వీరభద్ర గౌడ్ (టిడిపి) 97,433
3.ఎ. నవీన్ కిశోర్ (కాంగ్రెస్) 5,772

రాయదుర్గం
కాలవ శ్రీనివాసులు (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,30,309
2.మెట్టు గోవిందరెడ్డి (వైసిపి) 88,650
3. ఎన్‌బి.చిన్నప్పయ్య (కాంగ్రెస్) 3,388

ఉరవకొండ
పయ్యావుల కేశవ్ (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,02,046
2.వై.విశ్వేశ్వరరెడ్డి (వైసిపి) 80,342
3.వై.మధుసూదన్‌రెడ్డి(కాంగ్రెస్) 4,529

గుంతకల్లు
గుమ్మనూరు జయరాం (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,01,700
2. వై.వెంకటరామిరెడ్డి (వైసిపి) 94,874
3. కె.ప్రభాకర్ (కాంగ్రెస్) 5,146

తాడిపత్రి
జెసి.అస్మిత్‌రెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 1,13,755
2.కేతిరెడ్డి పెద్దారెడ్డి (వైసిపి) 86,024
3.గుజ్జల నాగిరెడ్డి(కాంగ్రెస్) 2,628

సింగనమల (ఎస్సీ)
బండారు శ్రావణిశ్రీ (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,02,957
2.వీరాంజనేయులు (వైసిపి) 94,169
3. సుందరం గౌతమి (బీఎస్పీ) 3,896

అనంతపురం అర్బన్
దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,03,334
2.అనంత వెంకటరామిరెడ్డి (వైసిపి) 80,311
3.జాఫర్(సిపిఐ) 2,838

కళ్యాణదుర్గం
అమిలినేని సురేంద్రబాబు (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,18,878
2.తలారి రంగయ్య (వైసిపి) 81,144
3. రాంభూపాల్‌రెడ్డి (కాంగ్రెస్) 2,585

రాప్తాడు
పరిటాల సునీత (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,16,140
2.తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి (వైసిపి) 92,811
3. శంకరయ్య (కాంగ్రెస్) 3,456

మడకశిర (ఎస్సీ)
ఎం.ఎస్. రాజు (టిడిపి)
వచ్చిన ఓట్లు 79,983
2. ఎస్.ఎల్ ఇర్లకప్ప(వైసిపి)79,632
3.కె. సుధాకర్ (కాంగ్రెస్)17,380

హిందూపురం
నందమూరి బాలకృష్ణ (టిడిపి)
వచ్చిన ఓట్లు:107250
2.టి.ఎన్.దీపిక (వైసిపి) 74652
3.ఎం.హెచ్. హినాయతుల్లా (కాంగ్రెస్) 8958

పెనుగొండ
ఎన్. సవిత (టిడిపి)
వచ్చిన ఓట్లు 113832
2.కెవి. ఉష శ్రీ చరణ్ (వైసిపి) 80444
3. ఎం. ఆదినారాయణ (బిఎస్‌పి) 6201

పుట్టపర్తి
పల్లె సింధూరరెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 91741
2.బి. శ్రీధర్‌రెడ్డి (వైసిపి)82981
3.ఎం. గోవింద్ (బిఎస్‌పి) 3811

ధర్మవరం
సత్యకుమార్ యాదవ్ (బిజెపి)
వచ్చిన ఓట్లు 106544
2.కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి (వైసిపి) 102810
3. ఆర్. అశ్వర్థ నారాయణ (కాంగ్రెస్) 3758

కదిరి
కె.వెంకట ప్రసాద్(టిడిపి)
వచ్చిన ఓట్లు :103610
2.బి.ఎస్ మగ్బూల్ (వైసిపి)97345
3.కె.ఎస్. శానవాజ్ (కాంగ్రెస్) 3314

తంబళ్లపల్లి
పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి (వైసిపి)
వచ్చిన ఓట్లు 94,136
2.డి.జయచంద్రారెడ్డి (టిడిపి) 84,033
3. చంద్రశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్) 3,444

పీలేరు
నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,05,582
2.చింతల రామచంద్రారెడ్డి (వైసిపి) 80,501
3.సోమశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్) 3,403

మదనపల్లి
షాజహాన్ బాషా (టిడిపి)
వచ్చిన ఓట్లు 97,980
2.నిస్సార్ అహ్మద్ (వైసిపి) 92,471
3. మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి (కాంగ్రెస్) 6,051

పుంగనూరు
పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి (వైసిపి)
వచ్చిన ఓట్లు 1,00793
2.చల్లా రామచంద్రారెడ్డి (టిడిపి) 94,698
3. రామచంద్రయాదవ్ (బిసివైపి) 4,559

చంద్రగిరి
పులివర్తి నాని (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,43,667
2.చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి (వైసిపి) 99,817
3.కె. శ్రీనివాస్ (కాంగ్రెస్)2,971

తిరుపతి
ఆరణి శ్రీనివాసులు (జనసేన)
వచ్చిన ఓట్లు 1,24,107
2.భూమన అభినయ్‌రెడ్డి (వైసిపి) 62,151
3.ఎ. శ్రీనివాసులు (జెజెఎస్‌పి) 938

శ్రీకాళహస్తి
బొజ్జల సుధీర్‌రెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,21,565
2. బియ్యపు మధుసూదన్‌రెడ్డి (వైసిపి) 78,261
3. రాజేష్‌నాయుడు (కాంగ్రెస్)3,002

సత్యవేడు (ఎస్సీ)
కోనేటి ఆదిమూలం (టిడిపి)
వచ్చిన ఓట్లు 85,471
2.ఎన్.రాజేష్ (వైసిపి) 81,732
3. బాల గురవం బాబు (కాంగ్రెస్) 5,444

నగరి
గాలి భానుప్రకాష్ (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,07,797
2. రోజా (వైసిపి) 62,793
3. రాకేష్‌రెడ్డి (కాంగ్రెస్) 4551

గంగాధర నెల్లూరు (ఎస్సీ)
థామస్ (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,01,176
2.కృపాలక్ష్మి (వైసిపి) 75,165
3.రమేష్ బాబు (కాంగ్రెస్) 2,682

చిత్తూరు
జగన్ మోహన్ (టిడిపి)
వచ్చిన ఓట్లు 88,066
2. విజయానందరెడ్డి (వైసిపి) 73,462
3. తిక్కారం (కాంగ్రెస్) 3264

పూతలపట్టు (ఎస్సీ)
మురళీమోహన్ (టిడిపి
వచ్చిన ఓట్లు :1,02,137
2.సునీల్ కుమార్ (వైసిపి) 86,503
3.బాబు (కాంగ్రెస్) 2,820

పలమనేరు
అమర్‌నాథ్‌రెడ్డి (టిడిపి
వచ్చిన ఓట్లు :1,23,232
2. వెంకటగౌడ (వైసిపి)1,03,110
3.బి.శివకుమార్ (కాంగ్రెస్)4,015

కుప్పం
నారా చంద్రబాబు నాయుడు (టిడిపి
వచ్చిన ఓట్లు 1,21,929
2. భరత్ (వైసిపి) 73,923
3.గోవిందరాజులు (కాంగ్రెస్)2,574

బద్వేల్ (ఎస్సీ)
డాక్టర్ సుధా (వైసిపి)
వచ్చిన ఓట్లు 90,410
2. బి.రోషన్ (బిజెపి) 71,843
3.ఎన్.డి.విజయజ్యోతి (కాంగ్రెస్) 7,366

రాజంపేట
ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి (వైసిపి)
వచ్చిన ఓట్లు 92,609
2. సుగవాసి బాలసుబ్రమణ్యం (టిడిపి) 85,593
3. బుక్కే విశ్వనాథ్‌నాయక్ (సిపిఐ) 1,019

కడప
ఆర్.మాధవి (టిడిపి)
వచ్చిన ఓట్లు 90,988
2. షేక్ బేపారి అంజద్‌బాషా (వైసిపి) 72,128
3. అఫ్జల్‌ఖాన్ (కాంగ్రెస్) 24,500

రైల్వే కోడూరు (ఎస్సీ)
ఆరవ శ్రీధర్ (జనసేన)
వచ్చిన ఓట్లు 78,594
2. కొరముట్ల శ్రీనివాసులు (వైసిపి) 67,493
3. గోశాల దేవి (కాంగ్రెస్) 2,132

రాయచోటి
మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు 95,925
2. గండికోట శ్రీకాంతరెడ్డి (వైసిపి) 93,430
3. అల్లాబకాష్ (కాంగ్రెస్) 5,571

జమ్మలమడుగు
సి.ఆదినారాయణరెడ్డి (బిజెపి)
వచ్చిన ఓట్లు 1,09,640
2. ఎం సుధీర్‌రెడ్డి (వైసిపి) 92,499
3. బ్రహ్మానందరెడ్డి (కాంగ్రెస్) 4,222

పులివెందుల
వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (వైసిపి)
వచ్చిన ఓట్లు 1,16,315
2.ఎం.రవీంద్రనాథ్‌రెడ్డి (టిడిపి) 54,628
3.ధృవకుమార్‌రెడ్డి (కాంగ్రెస్) 10,083

ప్రొద్దుటూరు
నంద్యాల వరదరాజులరెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు 1,06,712
2. రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి (వైసిపి) 83,968
3. పూల మహమ్మద్ నజీర్ (కాంగ్రెస్) 6,016

కమలాపురం
పుత్తా చైతన్య రెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు 95,207
2. పి.రవీంద్రనాథ్‌రెడ్డి (వైసిపి) 69,850
3. సి.బాలచెన్నయ్య (బిఎస్‌పి) 2,261

మైదుకూరు
పుట్టా సుధాకర్ యాదవ్ (టిడిపి)
వచ్చిన ఓట్లు 96,181
2. ఎస్.రఘురామిరెడ్డి (వైసిపి) 75,231
3. జి.శ్రీరాములు (కాంగ్రెస్) 4,579

మొత్తం స్థానాలు175

లోక్‌సభ

అరకు (ఎస్టీ)
తనుజా రాణి (వైసిపి)
వచ్చిన ఓట్లు 4,77,005 ఓట్లు,
2.కొత్తపల్లి గీత (బిజెపి) 4,26,425
3.పాచిపెంట అప్పలనర్స (సిపిఎం) 1,23,129

శ్రీకాకుళం
రామ్మోహన్ నాయుడు (టిడిపి)
వచ్చిన ఓట్లు 7,54,328
2.పేరాడ తిలక్ (వైసిపి) 4,26,427
3.పేడాడ పరమేశ్వరరావు (కాంగ్రెస్)7171

విజయనగరం
కె. అప్పలనాయుడు (టిడిపి)
వచ్చిన ఓట్లు 7,43,113
2.బి. చంద్రశేఖర్ (వైసిపి)4,93,762
3. బొబ్బిలి శీను (కాంగ్రెస్)10,623

విశాఖపట్టణం
ఎం.శ్రీభరత్ (టిడిపి)
వచ్చిన ఓట్లు 9,07,467
2.బొత్స ఝాన్సీలక్ష్మి (వైసిపి) - 4,03,220
3.పి.సత్యారెడ్డి (కాంగ్రెస్) - 30,267

అనకాపల్లి
సిఎం.రమేష్ (బిజెపి)
వచ్చిన ఓట్లు 7,62,069
2.బూడి ముత్యాలనాయుడు (వైసిపి) 4,65,539
3.వేగి వెంకటేష్ (కాంగ్రెస్) 25,651

అమలాపురం(ఎస్సీ)
గంటి హరీష్ మాథూర్ (టిడిపి)
వచ్చిన ఓట్లు 7,96,981
2.రాపాక వరప్రసాదరావు (వైసిపి) 4,54,785
3. జంగా గౌతమ్ (కాంగ్రెస్) 15,082

రాజమండ్రి
దగ్గుపాటి పురంధేశ్వరి (బిజెపి)
వచ్చిన ఓట్లు 7,26,515
2. గూడూరు శ్రీనివాస్ (వైసిపి) 4,87,376
3. గిడుగు రుద్రరాజు 32,508

కాకినాడ
తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ (జనసేన)
వచ్చిన ఓట్లు 7,29,699
2. చలమలశెట్టి సునీల్ (వైసిపి) 5.00,208
3.ఎంఎం.పల్లంరాజు (కాంగ్రెస్) 21,109

ఏలూరు
పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ (టిడిపి)
వచ్చిన ఓట్లు 7,46,351
2.కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ (వైసిపి)5,64,494
3.కావూరి లావణ్య(కాంగ్రెస్)20,826

నర్సాపురం
భూపతిరాజు శ్రీనివాసవర్మ (బిజెపి)
వచ్చిన ఓట్లు 7,07,343
2.గూడూరి ఉమాబాల (వైసిపి) 4,30,541
3.కెబిఆర్‌నాయుడు (కాంగ్రెస్) 35,213

మచిలీపట్నం
వల్లభనేనిబాలశౌరి (జనసేన)
వచ్చిన ఓట్లు :7,24,439
2.సింహాద్రి చంద్రశేఖర్ (వైసిపి) 5,01,260
3.గొల్లు కృష్ణ (కాంగ్రెస్) 31,825

విజయవాడ
కేశినేని శివనాథ్ (చిన్ని) (టిడిపి)
వచ్చిన ఓట్లు :7,94,154
2.కేశినేని శ్రీనివాస్ (నాని) (వైసిపి) 5,12,069
3.వల్లూరు భార్గవ్ (కాంగ్రెస్) 24,106

గుంటూరు
పెమ్మసాని చంద్రశేఖర్ (టిడిపి)
వచ్చిన ఓట్లు 8,64,948
2.కిలారు రోశయ్య (వైసిపి) 5,20,253
3.జంగాల అజయ్‌కుమార్ (సిపిఐ) 8,634

బాపట్ల (ఎస్సీ)
టి.కృష్ణ ప్రసాద్ (టిడిపి)
వచ్చిన ఓట్లు : 7,17,493
2.నందిగామ సురేష్‌బాబు (వైసిపి)5,09, 462
3.జెడి శీలం (కాంగ్రెస్) 43,259

నర్సరావుపేట
లావు శ్రీకృష్ణదేవరాయులు (టిడిపి)
వచ్చిన ఓట్లు 8.07,996
2పోలుబోయినఅనిల్‌కుమార్ యాదవ్ (వైసిపి) 6,48,267
3. గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ (కాంగ్రెస్) 18,046

ఒంగోలు
మాగుంట శ్రీనివాసరెడ్డి (టిడిపి)
వచ్చిన ఓట్లు 6,85,829
2.చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి (వైసిపి) 6,38,785
3.ఈద సుధాకర్‌రెడ్డి (కాంగ్రెస్)25,655

నెల్లూరు
వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి (
వచ్చిన ఓట్లు 7,66,202
2.వేణుంబాక విజయసాయిరెడ్డి (వైసి
3.కొప్పుల రాజు (కాంగ్రెస్) 54,844

చిత్తూరు (ఎస్సీ)
డి. ప్రసాద్‌రావు (టిడిపి)
వచ్చిన ఓట్లు : 7,78,071
2.ఎన్. రెడ్డెప్ప (వైసిపి) 5,57,592
3. ఎం. జగపతి (కాంగ్రెస్)30,150

తిరుపతి (ఎస్సీ)
ఎం. గురుమూర్తి (వైసిపి)
వచ్చిన ఓట్లు : 6,32,228
2. వరప్రసాద్‌రావు (బిజెపి) 6,17,65
3.చింతామోహన్ (కాంగ్రెస్)65,523

కడప
వైఎస్.అవినాష్‌రెడ్డి (వైసిపి)
వచ్చిన ఓట్లు 6,05,143
2.సి.భూపేష్‌రెడ్డి (టిడిపి) 5,42,448
3వైఎస్.షర్మిల(కాంగ్రెస్) 1,41,039

రాజంపేట
పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి (వైసిపి)
వచ్చిన ఓట్లు 6,44,804
2. నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి (బిజెపి) 5,68,773
3. ఎస్.కె.బాషిద్ (కాంగ్రెస్) 53,300

కర్నూలు
బస్తిపాటి నాగరాజు (టిడిపి)
వచ్చిన ఓట్లు 6,58,914
2. బివై రామయ్య (వైసిపి) 5,47,61
3. రాంపుల్లయ్య యాదవ్ (కాంగ్రెస్)

నంద్యాల
బైరెడ్డి శబరి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 7,01,131
2.టి.బ్రహ్మానందరెడ్డి (వైసిపి) 5,89,156
3.జె. లక్ష్మీనరసింహ యాదవ్ (కాంగ్రెస్) 56,204

అనంతపురం
అంబికా లక్ష్మీనారాయణ (టిడిపి)
వచ్చిన ఓట్లు :7,68,245
2.ఎం.శంకర నారాయణ (వైసిపి) 5,79,690
3.వి. మల్లిఖార్జున (కాంగ్రెస్) 43,217

హిందూపురం
బికె. పార్థసారథి (టిడిపి)
వచ్చిన ఓట్లు : 7,25,534
2. జె. శాంత (వైసిపి) 5,93,107
3.బి.ఎ.సమద్ సాహిన్ (కాంగ్రెస్) 55,509

మొత్తం స్థానాలు : 25

ఉమ్మడి జిల్లాల వారీగా బలాబలాలు

జిల్లా	టిడిపి కూటమి	వైసిపి
శ్రీకాకుళం	10	-
విజయనగరం	9	-
విశాఖపట్నం	13	2
పశ్చిమగోదావరి	15	-
తూర్పు గోదావరి	19	-
కృష్ణా	16	-
గుంటూరు	17	-
ప్రకాశం	11	1
నెల్లూరు	10	-
చిత్తూరు	12	2
అనంతపురం	14	-
కడప	7	3
కర్నూలు	12	2
మొత్తం	165	10

ప్రజా సంక్షేమం, రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యం


- టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజా సంక్షేమం, రాష్ట్ర పునర్నిర్మాణం తమ లక్ష్యమని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తమ కూటమికి అద్భుత విజయాన్ని అందించిన ప్రజానీకానికి హృదయపూర్వక కృతజ్ఞతలు అని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అద్భుత విజయం ప్రజా ఆకాంక్షలకు ప్రతిరూపమని తెలిపారు. సమిష్టిగా పనిచేస్తూ ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆదరించిన ప్రజలు, అహర్నిశలు పనిచేసిన టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలతోపాటు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చిన ఫలితాలు ఐదేళ్ల అరాచక పాలనకు నిదర్శనమని అన్నారు.

గోదావరిలో కూటమి గలగలలు

- 35 అసెంబ్లీ, 5 పార్లమెంటు స్థానాల్లో క్లీన్ స్వీప్
- ఐదుగురు మంత్రులు, విప్‌ల పరాజయం



ప్రజాశక్తి- పశ్చిమగోదావరి డెస్క్

గోదావరి జిల్లాలు మరోసారి ఏకపక్షంగా టిడిపి కూటమికి జై కొట్టాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా టిడిపి కూటమి ఉభయగోదావరి జిల్లాల్లోని 35 సీట్లు కైవసం చేసుకుని రికార్డు సృష్టించింది. కూటమి ప్రభంజనానికి వైసిపి పత్తా లేకుండా పోవడం గమనార్హం. ఏలూరు జిల్లాలోని పోలవరం మినహా మిగిలిన అన్ని స్థానాల్లోనూ మొదటి నుంచి కూటమి అభ్యర్థులే ఆధిపత్యం కనబర్చారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 21 అసెంబ్లీ స్థానాల్లో 14 టిడిపి, ఆరు జనసేన, ఒక స్థానం బిజెపి కైవసం చేసుకున్నాయి. మూడు ఎంపీ స్థానాల్లో రెండు టిడిపి, ఒకటి బిజెపి చేజిక్కించుకున్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాలకుగాను ఎనిమిది టిడిపి, ఐదు జనసేన, ఒకటి బిజెపి కైవసం చేసుకోగా, రెండు ఎంపీ స్థానాల్లో టిడిపి, బిజెపి చెరొకటి గెలుపొందాయి. ఈ రెండు జిల్లాల్లో ఆరుగురు మంత్రులు పరాజయం పాలవ్వగా, మాజీ మంత్రులు సైతం కనీస పోటీ ఇవ్వలేని పరిస్థితి కన్పించింది.

గోదావరి జిల్లాల్లో అత్యధిక స్థానాలు గెలుచుకున్న పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందనే నానుడి చాలా కాలంగా ఉంది. ప్రస్తుతం అదేరీతిగా ఈ రెండు జిల్లాల్లోనూ క్లీన్ స్వీప్ చేసిన టిడిపి కూటమి రాష్ట్రంలో అధికారం చేపట్టబోతోంది. గోదావరి జిల్లాలు ప్రతి ఎన్నికల్లో ఏదోక పక్షం వైపు మొగ్గు చూపుతాయనేది గత లెక్కలు చెబుతున్నాయి. అయితే, ఈసారి దానికి మించి మొత్తంగా టిడిపి కూటమికే జై కొట్టడం రాజకీయ పరిశీలకుల అంచనాలకూ అందకుండాపోయింది.

రాష్ట్ర స్థాయిలో అందరి దృష్టి ఆకర్షించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురంలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఊహించిన విధంగానే 70 వేలకుపైగా మెజార్టీతో విజయఢంకా మోగించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని ఉండి నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా బరిలోకి దిగిన కనుమూరి రఘు రామకృష్ణంరాజు సైతం విజయకేతనం ఎగురవేశారు. గతంలో పవన్ కల్యాణ్ పోటీ చేసి ఓటమి పాలైన పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం స్థానం నుంచి జనసేన తరపున బరిలోకి దిగిన మాజీ ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు విజయం సాధించడం విశేషం. కృష్ణా జిల్లా పెనమలూరు సిట్టింగ్ ఎంఎల్ఎ, మాజీ మంత్రి కొలుసు పార్థసారథి వైసిపి నుంచి టిడిపి గూటికి చేరి నూజివీడు ఎంఎల్ఎ అభ్యర్థిగా బరిలోకి దిగి విజయ కేతనం ఎగురవేశారు.

తండ్రీ కొడుకులు ఓడారు... గెలిచారు

మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు వైసిపి అభ్యర్థిగా తణుకు నుంచి బరిలోకి దిగగా, ఆయన కుమారుడు కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ ఏలూరు ఎంపీ అభ్యర్థిగా బరిలోకి ఉన్నారు. ఇరువురూ ఓటమి పాలయ్యారు. టిడిపి ఏలూరు ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ గెలుపొందగా, ఆయన తండ్రి పుట్టా సుధాకర్ యాదవ్ కడప జిల్లా మైదుకూరు నుంచి ఎంఎల్ఏగా విజయం సాధించారు.

వైసిపి ఘోర ఓటమికి కారణాలెన్నో!

గోదావరి జిల్లాల్లో ప్రతి ఎన్నికల్లో ఏదోక పక్షం వైపు మొగ్గు చూపడం సర్వసాధారణం. అయితే, గతంలో ఎన్నడూ లేనంతగా ఒక పక్షమే క్లీన్ స్వీప్ చేసిన దాఖలాలు టిడిపి ఆవిర్భావించాక చోటుచేసుకోలేదు. అధికారపక్షం ఇంత ఘోర ఓటమిని మూటగట్టుకున్న పరిస్థితి లేదు. ప్రధానంగా గోదావరి జిల్లాలు వరి, ఆక్వా, ఉద్యాన పంటలకు నిలయాలు. డబ్ల్యుటిఒ షరతులు అమల్లోకి వచ్చినప్పటి నుంచి ధాన్యం అమ్ముకోవడానికి ఇబ్బందులు ఉంటున్నాయి.

అయితే, వైసిపి ప్రభుత్వ హయాంలో ధాన్యం అమ్ముకోవడానికి ముందస్తుగా మిల్లర్లకు రైతులు సొమ్ము కట్టాల్సిన పరిస్థితి ఎదురైంది. ఇది రైతులతోపాటు సామాన్య ప్రజానీకాన్ని కలిచివేసింది. దీంతోపాటు డెల్టా ఆధునికీకరణ చేపట్టకపోవడం, రైతు భరోసా లబ్ధిదారుల కోత, ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకపోవడం, ఆక్వా రంగంలో సీడ్, ఫీడ్ ధరలు గణనీయంగా పెరగ్గా ఉత్పత్తులకు గిట్టుబాటు ధర దక్కకపోవడం, జోన్ల పేరుతో విద్యుత్ సబ్సిడీ తొలగించడం వంటి అనేక అంశాలు రైతాంగంలో తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఇక జిల్లాల్లో రోడ్ల వ్యవస్థ అధ్వానంగా మారడం తీవ్ర అసంతృప్తిని పెంచింది. వీటికి తోడు అభివృద్ధి లేమి, స్థానిక నేతల తీరుతో విసుగు చెందిన గోదావరి ప్రజలు ప్రత్యామ్నాయంగా కన్పించిన టిడిపి కూటమికి జై కొట్టారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.



విజయనగరంలో తన స్వగృహంలో కార్యకర్తలు, కుటుంబ సభ్యులతో కలిసి ఫలితాలను వీక్షిస్తున్న సీనియర్ నాయకులు అశోకగజపతిరాజు

ఉత్తరాంధ్ర 'వన్‌సైడ్'

- ప్రభావం చూపని జగన్ నినాదం విశాఖ రాజధాని

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

ఉత్తరాంధ్ర జిల్లాల్లో వైసిపి ప్రభావం మచ్చుకైనా కానరాలేదు. ఉత్తరాంధ్ర జిల్లాలైన ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, ఉమ్మడి విశాఖపట్నం జిల్లాల్లో టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. 34 అసెంబ్లీ స్థానాల్లో కేవలం రెండు (పాడేరు, అరకు) స్థానాల్లోనే వైసిపి అభ్యర్థులు గెలుపొందారు. శ్రీకాకుళం జిల్లాలో పది అసెంబ్లీ సీట్లు, ఒక ఎంపి సీటును, విజయనగరం జిల్లాలో తొమ్మిది అసెంబ్లీ సీట్లు, ఒక ఎంపీ సీటు టిడిపి కూటమి కైవసం చేసుకుంది. ఉమ్మడి విశాఖ జిల్లాలోని అనకాపల్లి జిల్లాలో ఏడు, విశాఖ జిల్లాలో ఆరు అసెంబ్లీ సీట్లు టిడిపి కూటమి గెలుచుకోగా, అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు (పాడేరు, అరకు) మాత్రమే వైసిపి గెలుచుకుంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో మూడు పార్లమెంట్ స్థానాలు ఉండగా, అనకాపల్లి ఎంపీ సీటు బిజెపి గెలుచుకోగా, విశాఖ పార్లమెంట్‌ను టిడిపి కైవసం చేసుకుంది. అరకు పార్లమెంట్ వైసిపికి దక్కింది. 15 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి 13 కూటమి గెల్చుకుంది. ఇందులో పది స్థానాల్లో టిడిపి, మూడు స్థానాల్లో (పెందుర్తి, యలమంచిలి, విశాఖ దక్షిణం) జనసేన విజయం సాధించాయి.

పనిచేయని జగన్ నినాదాలు...

ఈ ఫలితాలతో ఉత్తరాంధ్ర అంతా కూటమికి 'వన్‌సైడ్' అయిపోయింది. మూడు రాజధానుల నినాదంతో విశాఖను పరిపాలనా రాజధానిగా మార్చుతానని వైఎస్ జగన్ ప్రకటించినప్పటికీ జనం ఆహ్వానించలేదన్నది స్పష్టమైంది. సాధారణ ఎన్నికలకు ముందు ఏడాదిన్నర క్రితం జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లోనూ వైసిపి ఘోరంగా ఓటమి చవిచూసింది. వైసిపికి రాష్ట్రంలో కూడా ఇలాంటి రాజకీయ వ్యతిరేక పవనాలు ఉండబోతున్నాయన్న సంకేతాలు ఆ ఎన్నికల్లో ప్రజలు తెలియజేశారు. అభ్యర్థుల మార్పు కొంత ప్రభావం చూపింది. రాష్ట్రంలో సుమారు 80 మంది అభ్యర్థులను జగన్ మార్చినట్లే ఎఫెక్ట్ తగిలింది. విజయనగరం జిల్లాకు చెందిన బొత్స ఝాన్సీలక్ష్మిని విశాఖపట్నం ఎంపీగా బరిలోకి దించారు. టిడిపి నుంచి ఎం భరత్ ఈమెపై 4 లక్షలా 4 వేల పైచిలుకు మెజారిటీతో విజయం సాధించారు. విశాఖ నగరంలోని వైసిపి నేతలు సీతంరాజు సుధాకర్, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, అక్కరమాని వెంకటరావుకు టికెట్లు ఇవ్వకపోవడంతో టిడిపిలోకి వెళ్లిపోవడంతో విశాఖ నగరంలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లపైనా వీరి ప్రభావం కనిపించింది.

ఆ చట్టం ప్రభావం పనిచేసిందా?

ఉత్తరాంధ్రలో ల్యాండ్ టైట్లింగ్ చట్టం ప్రభావం కూడా వైసిపిని దెబ్బతీసిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సర్వే పుస్తకాల్లో జగన్ ఫొటో కూడా ఉండడంతో కూటమి ఏదైతే ప్రచారం చేసిందో జగన్‌కు 2024లో ఓటేస్తే 'మీ భూమి, మీ ఇల్లు, మీ స్థలం' ఏదీ భవిష్యత్‌లో మీవి కాకుండా పోతాయని ఆ నోటా ఈనోటా ఈ ప్రచారం గ్రామీణ ప్రాంతాలకు సైతం తాకింది. దీంతో, ఉత్తరాంధ్రలో 34 సీట్లలో కనీసం 15 నుంచి 20 సీట్లు వస్తాయని భావించిన వైసిపికి ఎదురుదెబ్బ తగిలింది.



ఆస్ట్రేలియాలో గాజుగ్లాసును చూపుతూ హర్షం వ్యక్తం చేస్తున్న జనసేన అభిమానులు

పిఠాపురంలో పవన్ హవా

- 70 వేలకు పైగా మెజార్టీ

ప్రజాశక్తి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం కోటపై పవన్ కల్యాణ్ జనసేన జెండాను ఎగురవేశారు. జనసేనానికి 1,34,304 ఓట్లు పోలవ్వగా సమీప వైసిపి ప్రత్యర్థి కాకినాడ ఎంపి వంగా గీత 64,115 ఓట్లను సాధించారు. 70,279 ఓట్ల మెజార్టీతో ఆయన భారీ విజయం అందుకున్నారు. నియోజకవర్గ కౌంటింగ్ ప్రక్రియ మొత్తం 18 రౌండ్లలో సాగింది. మొదటి రౌండ్ నుంచి పవన్ తన ఆధిక్యతను కనబర్చారు. ప్రతి రౌండ్‌లోనూ మూడు వేల నుంచి ఆరు వేల పైచిలుకు ఓట్ల వరకూ ఆయన అధిక్యంలోనే కొనసాగారు. జనసేన అధినేత పోటీచేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టి పిఠాపురం నియోజకవర్గంపై ప గతంలో రెండు నియోజవర్గాల్లో ఓటమి చవిచూసిన ఆయన పిఠాపురంలో గెలుపుతో మొదటిసారి అసెంబ్లీ గడప తొక్కనున్నారు. దీంతో పిఠాపురంలో టిడిపి, జనసేన శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. టిడిపి పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎస్‌విఎస్‌ఎస్ వర్మ ఆధ్వర్యంలో స్వీట్లు పంచారు. జనసేనాని గెలుపుతో స్థానికులతో పాటూ ఆస్ట్రేలియాలో ఎన్‌ఆర్‌ఐలు సంబరాలు చేసుకున్నారు.

రాజధాని జిల్లాల్లో వైసిపి ఓటమి

- ఐదు పార్లమెంటు స్థానాల్లో కూటమి క్లీన్ స్వీప్
- 33 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి,బిజెపి, జనసేన అభ్యర్థుల విజయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మూడు రాజధానుల నినాదం వైసిపి కొంప ముంచింది. రాజధాని అమరావతి మార్పు ప్రభావం కేవలం గుంటూరు జిల్లాలోనే కొంత ఉంటుందని మిగతా జిల్లాల్లో పెద్దగా ఉండదని అతివిశ్వాసంతో ఉన్న వైసిపికి ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో కూడా ఘోర పరాజయం ఎదురైంది. 2019 ఎన్నికల్లో ఎన్నికల్లో జనసేన విడిగా పోటీ చేయడం, బిజెపితో టిడిపి విభేదించడం వల్ల కొన్ని సామాజిక తరగతుల ఓట్లు వైసిపికి అనుకూలంగా వచ్చాయి. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో మారిన రాజకీయ సమీకరణలతో వైసిపికి కొన్ని తరగతుల ప్రజలు దూరమయ్యారు. జనసేన, బిజెపికి అభిమానించే సామాజిక తరగతుల ఓట్లు టిడిపికి అనుకూలంగా రావడం వల్ల ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో వైసిపి ఘోర పరాజయం పాలైంది. రాజధాని జిల్లాల్లో వైసిపికి ఎదురీత తప్పదని ముందే భావించినా ఈ స్థాయిలో ఓటమి ఎదురవుతుందని ఊహించలేకపోయామని వైసిపి అభ్యర్థులు పలువురు వ్యాఖ్యానించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత 2019 డిసెంబరు 17న అసెంబ్లీలో సిఎం జగన్ మూడు రాజధానుల బిల్లు ప్రవేశపెట్టారు. దీంతో అమరావతి నిర్వీర్యం అయిందంటూ రైతులు ఆందోళన బాటపట్టారు. ఏకైక రాజధానిగా అమరావతి కొనసాగించాలని కోరుతూ రైతులు 1630 రోజులపాటు సుదీర్ఘకాలం ఉద్యమం నిర్వహించారు. గత నాలుగున్నర ఏళ్లుగా ఉద్యమం జరుగుతున్నా ఈ ఉద్యమాన్ని హేళన చేయడం, పెయిడ్ ఆర్టిస్టులంటూ రైతులపై నిందలు వేయడం, రియల్టర్లు నడిపిస్తున్నారని ఎదురుదాడి చేయడం ద్వారా వైసిపికి తీవ్ర నష్టం జరిగింది. రాజధాని నిర్మాణానికి 34 వేల ఎకరాల భూములు ఇచ్చిన రైతులకు ఇంత వరకు రిటర్నబుల్ ప్లాట్లు దక్కలేదు. కాగితాల్లో ఈ ప్లాట్లు ఇచ్చారు. అభివృద్ధి చేసి అప్పగించలేదు. రిటర్నబుల్ ప్లాట్లు అప్పగించడం తమ వల్ల కాదని, ఇందుకు రూ.లక్ష కోట్లు అవసరం అవుతాయని, అంతనిధులు తమ వద్దలేవని ప్రభుత్వం హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. దీంతో, మళ్లీ వైసిపి అధికారంలోకి వస్తే తమకు ప్లాట్లు ఇప్పట్లో దక్కవని భావించిన రైతులు పూర్తి స్థాయిలో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేశారు. వీరితో పాటు రాజధానిలో స్థలాలు, పొలాలు కొనుగోలు చేసిన వారు కూడా ఈ ప్రభుత్వం ఉంటే రాజధాని అభివృద్ధి చెందదని భావించి వైసిపికి వ్యతిరేకంగా ఓటు వేశారు. రాజధాని నిర్వీర్యం వల్ల నిర్మాణ రంగం దెబ్బతినడంతో భవన నిర్మాణ కార్మికులు, నిర్మాణదారులు, ఈ రంగాలపై ఆధారపడిన ఇతర వర్గాలు వారు కూడా వైసిపికి దూరమయ్యారు. రాజధాని ప్రాంతంతోపాటు గుంటూరు, కృష్ణా జిల్లాల్లో పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండటం వల్ల ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర సామాజిక తరగతుల వారు వ్యతిరేకంగా పనిచేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలపై వ్యతిరేకతతోపాటు అభ్యర్థుల ఎంపికపై స్థానిక నేతలతో కనీసం చర్చించకుండా ఏకపక్షంగా చేశారన్న అసంతృప్తితో చాలా నియోజకవర్గాల్లో అభ్యర్థులకు స్థానిక నేతలు సహకరించలేదు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఎంపి అభ్యర్థుల ఎంపికలో జరిగిన పొరపాట్లు వైసిపికి తీవ్రంగా నష్టపరిచాయి. బాపట్ల అభ్యర్థి నందిగం సురేష్ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉండగా, ఆయనను కొనసాగించి సానుకూలత ఉన్న వి.బాలశౌరి, లావు శ్రీకృష్ణదేవరాయులను మార్చడం కూడా తీవ్ర నష్టం జరిగింది. గుంటూరు, విజయవాడ లోక్‌సభ స్థానాల్లో పట్టణ ప్రాంత ప్రభావం ఎక్కువగా ఉండటం, వైసిపి అభ్యర్థులపై అప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉండడం టిడిపికి సానుకూలంగా మారింది. మంగళగిరిలో గత ఐదేళ్లుగా నియోజకవర్గ ప్రజలతో సంబంధాలు కొనసాగించిన టిడిపి అభ్యర్థి నారా లోకేష్ 91 వేల ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు.



నెల్లూరులో కార్యకర్తల సంబరాలు

దక్షిణ కోస్తాలో కూటమి హవా

- ముగ్గురు మంత్రుల ఘోర పరాజయం
- ప్రభుత్వ వ్యతిరేక ఓటులో ఐక్యత

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో టిడిపి కూటమి హవా సాగింది. ఎన్నికల్లో తెలుగుదేశం భారీ ఆధికత్యను సాధించింది. ఊహించని ఫలితాలు వచ్చాయి. రెండు జిల్లాల్లో ముగ్గురు మంత్రుల ఘోరంగా ఓడిపోయారు. అనేక ప్రయోగాలు చేసినా వైసిపి ఉన్న స్థానాలను కూడా నిలబెట్టుకోలేకపోయింది. వైసిపి ప్రముఖులందరూ ఓటమి పాలయ్యారు. నెల్లూరు జిల్లాలో మొత్తం 10 స్థానాలు కైవసం చేసుకోగా ఉమ్మడి ప్రకాశంలోనూ 10 స్థానాల్లో స్పష్టమైన మెజార్టీలో గెలుపొందారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి విజయం సాధించారు. దర్శిలో ఫలితం చివరివరకూ నువ్వానేనా అన్నట్లుగానే సాగింది. ఇక్కడ తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. పోస్టల్ బ్యాలెట్‌లోనూ కూటమికి మెజార్టీలు కనిపించాయి. పేదలున్న మురికివాడల్లోనూ కూటమికే ఓటు పడింది. అన్ని వర్గాల నుంచీ కూటమికి ఓటు లభించింది. సామాజిక విభజన స్పష్టంగా ముందుకు వచ్చింది. దీనికి వ్యతిరేకంగా ఓటర్లు తీర్పునిచ్చారు. కులాలను తెరపైకి తెచ్చి టిక్కెట్లు ఇవ్వడంతో వైసిపికి బెడిసికొట్టింది. ఇక రెండు జిల్లాల్లో ముగ్గురు మంత్రులు ఓడిపోయారు. సంతనూతలపాడు నుంచి మంత్రి మేరుగు నాగార్జున 30 వేలకు పైగా ఓట్ల తేడాతో తెలుగుదేశం అభ్యర్థి బిఎన్ విజయ్‌కుమార్ చేతిలో ఓడిపోయారు. కొండపి నుంచి పోటీచేసిన మరో మంత్రి ఆదిమూలపు సురేష్ కూడా 23 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. నెల్లూరు జిల్లాలో మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ఓటమి చవిచూశారు. ఒంగోలులో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఓటమి పాలయ్యారు. ఎంపీల విషయానికి వస్తే నెల్లూరు నుంచి వైసిపి ముఖ్య నేత విజయసాయిరెడ్డి ఓడిపోగా.. ఒంగోలులో పోటీ చేసిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఓటమి పాలయ్యారు. ఎన్నికలకు ముందు వరకూ వైసిపి ఎంపీలుగా ఉన్న మాగుంట శ్రీనివాసులరెడ్డికి టిక్కెట్టు ఇవ్వలేదు. ఆయన టిడిపిలో చేరి విజయం సాధించారు. నెల్లూరు జిల్లాలోనూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసిపిని వీడి తెలుగుదేశంలో చేరారు.

ఆయన ప్రభావం ఆ జిల్లాపై స్పష్టంగా ఉంది. ఇక కూటమి అనూహ్య విజయానికి కారణాలను చూస్తే ప్రధానంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలలేదు. చదువుకున్న యువత కూటమికి భారీగా ఓటేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అందరూ టిడిపి వైపు మొగ్గుచూపారు. మహిళల ఓట్లు తమకు పడ్డాయని చెప్పుకున్న వైసిపి అభ్యర్థులు ఫలితాలను చూశాక పరిస్థితి ఏమిటో తేటతెల్లమైంది. బటన్ నొక్కుడు పనిచేయలేదు. మద్యం తాగేవాళ్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేశారు. ఇక కొన్ని సామాజికవర్గాలూ కూటమి వైపు తిరిగాయి. జనసేన వల్ల కాపులు పూర్తిగా కూటమికి జైకొట్టారు. పట్టణాల్లోనూ అన్ని సామాజికవర్గాల్లోనూ ఇదే ధోరణి కనిపించింది. రెండు నియోజకవర్గాల్లో ఇద్దరు ఎస్సీ మంత్రులు ఓడిపోయారు. ఎస్సీ ఓటింగు కూడా తెలుగుదేశం వైపు మళ్లింది. ధరలు, ఇసుక, ఉపాధి, అభివృద్ధి లేకపోవడం ఇలా అనేక అంశాలు కూటమి విజయానికి కారణాలుగా ఉన్నాయి. వైసిపి దౌర్జన్యాలు పెరిగాయి. పట్టణాల్లో గంజాయి సమస్య తీవ్రంగా మారింది. శాంతిభద్రతలపైనా ఆందోళన పెరిగింది. మద్యంపై ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం కూడా ఒక కారణంగా కనిపిస్తోంది. ఏదేమైనా కూటమి ఊహించని ఫలితాలను సాధించింది.

రాయలసీమలో వైసిపికి షాక్

- హేమాహేమీలంతా ఓటమే
- ఏడు నియోజకవర్గాల్లోనే గెలుపు
- 'అనంత'లో సైకిల్ క్లీన్ స్వీప్

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

రాయలసీమలో వైసిపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మంచి పట్టున్న ఈ ప్రాంతంలోనే వైసిపికి ఘోరంగా సీట్లు తగ్గిపోయాయి. వైసిపి ముఖ్య నాయకులుగా ఉన్న వారు, మంత్రులుగా పనిచేసిన వారు అందరూ ఓటమిని చవిచూశారు. రాయలసీమ ప్రాంతమంతా కలిపి 52 అసెంబ్లీ స్థానాలుంటే కేవలం ఏడు చోట్ల మాత్రం గెలుపొందింది. అనంతపురం జిల్లాలో పూర్తిగా సైకిల్ క్లీన్‌స్వీప్ చేసేసింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలుంటే ఒక్క స్థానంలోనూ వైసిపి గెలుపొందలేదు. కళ్యాణదుర్గం నుంచి మార్పు చేసి పెనుకొండ నుంచి మాజీ మంత్రి ఉషశ్రీచరణ్‌ని పోటీలో నిలిపినా ఆమెకు ఓటమి తప్పలేదు. టిడిపి అభ్యర్థి సవితమ్మ చేతిలో ఓడిపోయారు. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మూడవసారి బాలకృష్ణ విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టారు. కర్నూలు జిల్లాలో ఆలూరు, మంత్రాలయం మినహా తక్కిన 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ టిడిపియే విజయకేతనం ఎగురవేసింది. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కూడా ఓడిపోయారు. కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి చేతిలో 6,049 ఓట్ల తేడాతో ఓటమి చెందారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలోనూ వైసిపికి ఎదురుగాలే వీచింది. ఉమ్మడి కడప జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలుంటే పులివెందుల, రాజంపేట, బద్వేల్ నియోజకవర్గం



అనంతపురంలో పరిటాల సునీత ఇంటివద్దకు భారీగా చేరుకున్న టిడిపి కార్యకర్తలు

మూడింటిలోనే వైసిపి గెలిచింది. తక్కిన ఏడు నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులే గెలుపొందారు. ఇక్కడ కడప అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఉపముఖ్యమంత్రి అంజాత్ బాషా టిడిపి అభ్యర్థి రెడ్డిగారి మాధవి చేతిలో 18,860 ఓట్ల తేడాతో ఓటమి చెందారు. జమ్మలమడుగు నుంచి బిజెపి అభ్యర్థి ఆదినారాయణరెడ్డి గెలుపొందగా, కోడూరు నుంచి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ 11,101 ఓట్లతో గెలుపొందారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అతి కష్టం మీద పుంగనూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో వైసిపి గెలుపొందింది. తాజా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 6,538 ఓట్ల తేడాతో టిడిపి అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డిపై విజయం సాధించారు. ఈ జిల్లాలో నగరి నుంచి పోటీ చేసిన మంత్రి రోజాకూ ఓటమి తప్పలేదు. గాలి భానుప్రకాశ్ చేతిలో 44,644 ఓట్ల తేడాతో ఓటమి చెందారు. చంద్రగిరి నుంచి రాజకీయ ఆరంగేట్రం చేసిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ కూడా ఓడిపోయారు. ఆయనపై పులపర్తి వెంకటమణి ప్రసాద్ 43852 ఓట్ల తేడాతో గెలుపొందారు. కుప్పం నుంచి పోటీ చేసిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు 48,006 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మొత్తమ్మీద రాయలసీమ జిల్లాల్లో వైసిపి కేవలం ఏడు స్థానాలకే పరిమితమైంది. 2019 ఎన్నికల్లో చూస్తే 52 అసెంబ్లీ స్థానాలకుగానూ 49 స్థానాల్లో వైసిపి గెలుపొందింది. కుప్పం నుంచి చంద్రబాబు, హిందూపురం నుంచి బాలకృష్ణ, ఉరవకొండ నుంచి పయ్యావుల కేశవ్‌లు మాత్రమే గెలుపొందారు. కడప, కర్నూలు జిల్లాలో క్లీన్ స్వీప్ చేసింది. కానీ, ఈసారి వైసిపికి రాయలసీమలో గట్టి ఎదురుదెబ్బే తగిలింది.

పార్లమెంటులోనూ టిడిపికే ఆధికత్యం

రాయలసీమ జిల్లాల పరిధిలో ఎనిమిది పార్లమెంటు స్థానాలుంటే ఐదింటిలో టిడిపి ముందంజలో ఉండగా, మూడింటిలో వైసిపి ఉంది. కడప పార్లమెంట్ స్థానంలో వైసిపి అభ్యర్థి వైఎస్.అవినాశ్‌రెడ్డి 66,048 ఓట్ల ముందంజలో ఉన్నారు. ఇక్కడ ద్వితీయ స్థానంలో టిడిపి అభ్యర్థి సి.భూపేష్ సుబ్బిరామిరెడ్డి నిలిచారు. మూడవ స్థానంలో కాంగ్రెసు అభ్యర్థి పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిలారెడ్డి ఉన్నారు. ఆమెకు 1,36,395 ఓట్లు వచ్చాయి. రాజంపేట పార్లమెంటు స్థానం నుంచి వైసిపి అభ్యర్థి మిథున్‌రెడ్డి ముందంజలో ఉన్నారు. బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి నుంచి ఆయనకు గట్టి పోటీ ఎదురైంది. మొదట కొన్ని రౌండ్లలో ఆయన వెనుకబడ్డారు. తరువాత పుంజుకుని 81,818 ఓట్ల మెజార్టీతో ముందంజలోకి వచ్చారు. తిరుపతి నుంచి బరిలో ఉన్న తాజా మాజీ ఎంపి గురుమూర్తి మరోమారు విజయం దిశగా పయనిస్తున్నారు. అనంతపురం, హిందూపురం, కర్నూలు, నంద్యాల, చిత్తూరు పార్లమెంటు స్థానాల్లో టిడిపి అభ్యర్థులు గెలుపొందారు.

పులివెందులలో జగన్ హ్యాట్రిక్

- భారీగా తగ్గిన మెజార్టీ

ప్రజాశక్తి-పులివెందుల టౌన్ / అమరావతి బ్యూరో

వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించారు. ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యాన్ని సాధించిన జగన్ తన మెజార్టీ మాత్రం భారీగా తగ్గింది. ముఖ్యమంత్రి పీఠాన్ని రెండో సారి అధిష్టాంచాలనే పట్టుదలతో మూడో సారి బరిలోకి దిగారు. పులివెందుల నియోజకవర్గం వైఎస్ కుటుంబానికి కోటవంటిదని చెప్పవచ్చు. 2014లో తొలిసారిగా అసెంబ్లీకి పోటీ చేసిన జగన్‌మోహర్‌రెడ్డి 75,243 ఓట్ల మెజార్టీతో ప్రత్యర్థి సతీష్‌కుమార్‌రెడ్డిపై గెలుపొందారు. 2019 ఎన్నికల్లోనూ ఆయనపైనే 90110 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. తాజా ఎన్నికల్లో జగన్‌తో టిడిపి నుంచి మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పోటీపడ్డారు. ఈ సారి ఎలాగైనా లక్షపైచిలుకు మెజార్టీ సాధించాలనే పట్టుదలతో జగన్ ఉన్నారు. జగన్‌తో పాటు ఆయన సతీమణి వైఎస్ భారతి, ఇతర కుటుంబ సభ్యులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పాత, కొత్త ప్రత్యర్థుల మధ్య మళ్లీ పోరు సాగింది. ఏదేమైనా పులివెందుల్లో వైఎస్ జగన్ విజయం నల్లేరుపై నడకే అన్న చందంగా మారింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో 2019 కన్నా 28,423 ఓట్లు తగ్గాయి. 22 రౌండ్లలోనూ వైసిపి అభ్యర్థి వైఎస్ జగన్ ఆధిక్యం సాధించారు. ఆయనకు 1,16,315 ఓట్లు



రాగా, టిడిపి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డికి 54,628 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డికి 10,083 ఓట్లు వచ్చాయి. రవీంద్రనాథ్‌రెడ్డిపై జగన్ 61,687 మెజార్టీతో గెలుపొందారు.

ప్రతిపక్ష హోదా కోల్పోయిన వైసిపి

వైసిపి రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష హోదాను సైతం పొందలేకపోయింది. 151 సీట్లతో ఐదేళ్లు పాలించిన ఆ పార్టీకి ఈ ఎన్నికల్లో 11 సీట్లు మాత్రమే వచ్చాయి. 175 సీట్లున్న అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కావాలంటే 1/10 వంతు సీట్లు అవసరం ఉంటుంది. అంటే కనీసం 17 లేదా 18 సీట్లు రావాల్సి ఉంటుంది.వైసిపికి అన్ని సీట్లు రాకపోవడంతో ఇప్పటి వరకూ సభానాయకుడిగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడి హోదా కూడా పొందలేకపోయారు.





తీర్పు - 2024





సత్తా చాటిన సమాజ్‌వాదీ

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో పాలక పక్షమైన బిజెపిని కుదేలయ్యేలా చేసి సమాజ్‌వాదీ పార్టీ అగ్రభాగంలో కొనసాగుతోంది. రాత్రి 8.30గంటల సమయానికి సమాజ్‌వాదీ పార్టీ 23 సీట్లలో విజయం సాధించగా, 14 స్థానాల్లో ఆధిక్యత కొనసాగిస్తోంది. గత ఎన్నికలతో పోలిస్తే 19సీట్లు అదనంగా గెలుచుకుంది. బిజెపి 22 స్థానాల్లో గెలిచి 11 సీట్లలో ఆధిక్యతతో వుంది. కాంగ్రెస్ ఆరు స్థానాలకు పోటీ చేయగా, నాల్గింటిలో గెలవగా, రెండింటిలో ఆధిక్యతను కొనసాగిస్తోంది. రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్‌ఎల్‌డి) ఒక స్థానాన్ని గెలవగా, మరో స్థానంలో ఆధిక్యతలో వుంది. బిజెపికి ఈ ఫలితాలు తీవ్ర నిరాశను కలిగించాయి. ప్రధాని మోడీ ఎంపిగా పోటీ చేస్తున్న ఈ రాష్ట్రంలో మొత్తం సీట్లన్నీ తమకే వస్తాయని బిజెపి ధీమాగా వుంది. గత ఎన్నికల్లో బిఎస్‌పి భాగస్వామ్యంతో ఐదు సీట్లు గెలుచుకున్న ఎస్‌పి ఈసారి దారుణంగా బిజెపిని దెబ్బతీసింది.

గత ఎన్నికల్లో బిజెపి 62 సీట్లను గెలుచుకుంది. ఎస్‌పి అధినేత ములాయం సింగ్ యాదవ్ చనిపోయిన తరావ్త జరిగిన మొదటి ఎన్నికల్లో కూడా అఖిలేష్ ఏ మాత్రమూ నిరాశ పడకుండా గతం కన్నా ఎక్కువ సీట్లు రాబట్టగలిగారు. వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనారిటీలు అంటూ అఖిలేష్ సాగించిన నినాదం పార్టీకి బాగా లాభించింది. ఎన్నికలకు ముందు, తన మేనమామ శివ్‌పాల్ సింగ్ యాదవ్‌తో సయోధ్య కుదుర్చుకున్న అఖిలేష్‌కు సాంప్రదాయ ఓటర్లను తన వైపునకు తిప్పుకోవడంలో ఈ చర్య బాగా సాయపడింది. బిఎస్‌పి నుండి విడిపోయినా అది ఎస్‌పికి ఎలాంటి హాని కలిగించలేదు. కాంగ్రెస్‌కు 18 సీట్లు, తృణమూల్‌కు ఒక స్థానం ఇచ్చి మిగిలిన వాటిలో సమాజ్‌వాదీ పార్టీ పోటీ చేసింది.

తప్పు అని తేలిన ఎగ్జిట్ పోల్స్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిజెపి నేతృత్వంలోని ఎన్డీయేకు 400 దాకా సీట్లు వస్తాయని చెప్పిన ఎగ్జిట్ పోల్స్ మరోసారి తప్పు అని తేలిపోయాయి. ఎగ్జిట్ పోల్స్ పేర్కొన్నదానికి వాస్తవిక ఫలితాలకు చాలా తేడా ఉంది. ఎన్నికల వ్యూహకర్తలుగా చెప్పుకునే ప్రశాంత్ కిషోర్, ప్రదీప్ గుప్తాల జోస్యాలు అపహాస్యం పాలయ్యాయి . ప్రదీప్ గుప్తా సారథ్యంలోని యాక్సిస్ మై ఇండియా ఎన్‌డిఎకు 301 నుంచి 400 సీట్లు వస్తాయని అంచనా వేసింది. అయితే అలా రాకపోవడంతో ఛానెల్ చర్చలో గుప్తా కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఎగ్జిట్ పోల్స్‌ను మోడీ మీడియా పోల్‌గా ప్రతిపక్షాలు చేసిన విమర్శ సరైనదేనని తేలింది. ఆరు ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్‌డిఎకు 355 నుంచి 380 సీట్లు వస్తాయని అంచనా వేసాయి. ఇండియా బ్లాక్‌కు 125 నుంచి 165 సీట్లు మాత్రమే వస్తాయని చెప్పారు.. ఉత్తరప్రదేశ్‌ను బిజెపి క్లీన్ స్వీప్ చేస్తుందని చానెళ్లు ఊదరగొట్టాయి. . కానీ దీనికి భిన్నంగా ఇండియా బ్లాక్ అక్కడ గణనీయమైన విజయాలు సాధించింది. బిజెపి 70 సీట్ల వరకు గెలుస్తుందని ఛానళ్లు ప్రకటించగా, వాస్తవంగా దానికి 40లోపే వచ్చాయి. ఎస్‌పి కూటమి 40కి పైగా సీట్లతో దూసుకెళ్లింది. ఎగ్జిట్ పోల్స్ తరువాత ఊపందుకున్న స్టాక్ మార్కెట్, మంగళవారం నాడు ఫలితాలు వెలువడిన వెంటనే ఒక్కసారిగా కుప్పకూలాయి. ఈ దెబ్బకు రూ.14 లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది.

విఫలమైన ప్రధాన అంచనాలు

రిపబ్లిక్ టీవీ- పిఎంఆర్‌క్యూ ఎన్‌డిఎకి 359 సీట్లు, జన్ కీ బాత్ 362-392 సీట్లు, న్యూస్ నేషన్ 342-378 సీట్లు, భారత్ మ్యాట్రిక్స్ 353-368 సీట్లు, ఇండియా న్యూస్- డి డైనమిక్స్ 371 సీట్లు, ఎన్‌డిటివి 358 సీట్లు వస్తాయని ఇచ్చాయి.

చెల్లని మోడీ మ్యాజిక్

- మెజార్టీ ఫిగర్‌కు బిజెపి దూరం
- హిందీ రాష్ట్రాల్లో ఎదురు దెబ్బలు
- ఆదుకోని అయోధ్య రామయ్య
- గణనీయంగా పుంజుకున్న 'ఇండియా'

న్యూఢిల్లీ : సొంత బలంతో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని ఆశించిన కమలదళానికి పరాభవం తప్పలేదు. నరేంద్ర మోడీ ప్రధాని పదవిని అధిష్టించాలంటే మిత్రపక్షాల మద్దతు తప్పనిసరైంది. సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సొంతంగా 370 స్థానాలు గెలుచుకుంటుందని, ఎన్డీఏ కూటమి 400కు పైగా స్థానాలు సాధించి అఖండ విజయాన్ని సొంతం చేసుకుంటుందని బీరాలు పలికిన కమలనాథులు ఖంగుతిన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 272ని కూడా బిజెపి చేరుకోలేకపోయింది. గత ఎన్నికల్లో 353 స్థానాలు సాధించిన ఎన్డీయే కూటమి ఇప్పుడు 300 స్థానాలు గెలుచుకోవడమే కష్టమైపోయింది. మోడీ-షా ద్వయం ఇమేజ్ బిజెపికి ఓట్ల వర్షం కురిపించలేకపోయింది. కీలక రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో ఆ పార్టీని అయోధ్య రామయ్య ఆదుకోలేదు. యూపీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానాలో కాషాయ పార్టీకి ప్రజలు కషాయం తాగించి చేదు అనుభవాన్ని రుచి చూపించారు. ఈ రాష్ట్రాల నుంచి గతంలో గెలుచుకున్న స్థానాల్లో సగం స్థానాలను కూడా ఆ పార్టీ ఈసారి దక్కించుకోలేదు. గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బీహార్ రాష్ట్రాలు బిజెపి పరువు కాపాడాయి. దక్షిణాదిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆదుకున్నాయి. రాజధాని ఢిల్లీలో బిజెపి క్లీన్‌స్వీప్ చేసింది. ఈ విజయాలు లేకుంటే కేంద్రంలో ఇండియా బ్లాక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఉండేది. కాంగ్రెస్‌తో ప్రధాన పోటీ ఉన్న చోట్ల బిజెపి కొంతమేర నష్టపోయింది. గత పది సంవత్సరాల కాలంలో ఈ విధంగా కాంగ్రెస్ చేతిలో బిజెపికి ఎదురు దెబ్బలు తగలడం ఇదే మొదటిసారి.



యుపిలో సంబరాలు చేసుకుంటున్న సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలు

ఉత్తరప్రదేశ్ ఫలితాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. 80 లోక్‌సభ స్థానాలు ఉన్న ఈ రాష్ట్రంలో రామమందిర నిర్మాణం తమకు కలిసొస్తుందని, రాష్ట్రంలో క్లీన్‌స్వీప్ చేస్తామని బిజెపి నేతలు ఆశించారు. అయితే వారి కలలు కల్లలయ్యాయి. యోగి డబుల్ ఇంజిన్ మంత్రం పారలేదు. కమలదళం జోరుకు ఇండియా కూటమి కళ్లెం వేసింది. బిజెపి కంటే సమాజ్‌వాదీ-కాంగ్రెస్ బ్లాక్‌కే ఎక్కువ స్థానాలు లభించాయి. రైతు నేత చౌదరి చరణ్‌సింగ్‌కు భారతరత్న ప్రకటించడం ద్వారా రాష్ట్రీయ లోక్‌దళను ప్రతిపక్ష కూటమి నుంచి వేరుచేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. సుహేల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ, అప్నాదళ్ (సోనేలాల్), నిషాద్ పార్టీ వంటి చిన్నా చితకా పక్షాలతో జట్టు కట్టి గోదాలో దిగినా చతికిలపడాల్సి వచ్చింది. ఇప్పటి వరకూ బిజెపికి అండగా నిలిచిన గుజ్జర్లు, రాజ్‌పుట్‌లు, బ్రాహ్మణులు ఈసారి దూరమయ్యారు. మరోవైపు ఆర్థిక పరిస్థితులు, రైతు కష్టాలు వంటి అంశాలను లేవనెత్తడం ద్వారా సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీలు ఓటర్ల మెప్పు పొందాయి. మందిర నిర్మాణం జరిగిన అయోధ్యలో (ఫైజాబాద్) కూడా బిజెపి ఓటమి పాలైంది. బిజెపి పాలనలో రాజ్యాంగ, ప్రజాస్వామ్య సంస్థలను ఏ విధంగా నిర్వీర్యం చేసిందీ ప్రజలకు వివరించడంలో ప్రతిపక్షాలు విజయం సాధించాయి. కులగణన అంశం కూడా ఇండియా బ్లాక్‌కు కలిసొచ్చింది. రాయబరేలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాలుగు లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. కేరళలోని వయనాడ్ నుంచి కూడా ఆయన గెలుపొందారు. నెహ్రూ-గాంధీ కుటుంబానికి కంచుకోట అయిన అమేథీలో కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పరాజయం పాలయ్యారు. 2019 ఎన్నికల్లో యూపీలో సమాజ్‌వాదీ, బిఎస్‌పి, ఆర్‌ఎల్‌డి పార్టీలు కూటమిగా ఏర్పడి పోటీ చేసినప్పటికీ బిజెపి 62 స్థానాలు గెలుచుకుంది. 2014లో అప్నాదళ్‌తో కలిసి పోటీ చేసి 73 స్థానాలు కైవసం చేసుకుంది. అయితే ఈసారి మాత్రం బాగా నష్టపోయింది. 2022 శాసనసభ ఎన్నికల్లో ప్రారంభమైన పతనం ఇప్పుడూ కొనసాగింది. ముస్లింలు, బీసీలు..ముఖ్యంగా యాదవులు ఇండియా బ్లాక్‌కే ఓటేశారు. బిఎస్‌పికి ఓటేసే దళితులు కూడా ఈసారి ఇండియా బ్లాక్ పక్షాన నిలిచారు. 2014, 2019 ఎన్నికలతో పోలిస్తే వారణాసిలో ప్రధాని మోడీ మెజారిటీ సైతం తగ్గిపోయింది.

తమిళనాడులో ఇండియా బ్లాక్ ఘన విజయాలు నమోదు చేసింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై పరాజయాన్ని చవిచూశారు. అన్నాడిఎంకె అడ్రస్ గల్లంతైంది. మహారాష్ట్రలోనూ బిజెపి ఎత్తుగడలు పారలేదు. శివసేన, ఎన్‌సిపి వంటి ప్రధాన పార్టీలను చీల్చి రాజకీయ లబ్ధి పొందుదామని ఆశించిన ఆ పార్టీకి నిరాశ తప్పలేదు. ఏక్‌నాథ్ షిండే రూపంలో శివసేనను, అజిత్ పవార్ రూపంలో ఎన్‌సిపిని చీల్చి రాజకీయంగా లబ్ధి పొందుదామని ఆశించినా ఫలితం లేకపోయింది. ఠాక్రే నేతృత్వంలోని శివసేన, శరద్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ, కాంగ్రెస్ పార్టీలతో ఏర్పడిన మహా వికాస్ అఘాడీ మంచి ఫలితాలు సాధించింది. పశ్చిమ బెంగాల్‌లోనూ ప్రతిపక్షాలదే పైచేయి అయింది. రాష్ట్రంలో పాగా వేయాలని బిజెపి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. 2019లో ఆ పార్టీకి 18 స్థానాలు లభించగా ఈసారి సగానికి సగం తగ్గిపోయాయి. మరోవైపు అధికార తృణమూల్ కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకుంది.

రాజస్థాన్‌లో కూడా కాషాయ పార్టీకి ఎదురు దెబ్బలు తగిలాయి. గతంలో ఉన్న స్థానాలను సైతం ఆ పార్టీ నిలుపుకోలేకపోయింది. అన్నదాతల ఆగ్రహం కారణంగా హర్యానా, పంజాబ్‌లోనూ పరాజయాలను మూటకట్టుకోవాల్సి వచ్చింది. ఒడిశాలో మాత్రం బిజెపికి మంచి ఫలితాలు వచ్చాయి. ఆరు పర్యాయాలుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్ ఘోర పరాజయాన్ని మూటకట్టుకుంది. ఢిల్లీలోని మొత్తం ఏడు స్థానాలనూ బిజెపియే గెలుచుకుంది. జార్ఖండ్‌లో బిజెపి మంచి ఫలితాలే సాధించినప్పటికీ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి అర్జున్ ముండా పరాజయం పాలయ్యారు. జెఎంఎం నేత, మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌ను అరెస్టు చేయడంతో ఆగ్రహించిన గిరిజన ఓటర్లు ఇండియా బ్లాక్‌కు ఓటేశారు. గుజరాత్ నుండి దశాబ్ద కాలం తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి లోక్‌సభలో అడుగు పెట్టారు.

కర్ణాటకలో 17 చోట్ల బిజెపి, 9 స్థానాల్లో కాంగ్రెస్

బెంగళూరు : 2019 ఎన్నికలతో పోల్చుకుంటే కర్ణాటకలో అధికార కాంగ్రెస్ మెరుగుపడింది. కాంగ్రెస్ ఈసారి ఎన్నికల్లో తొమ్మిది స్థానాల్లో విజయం సాధించింది. ఇందులో 5 స్థానాలు కళ్యాణ కర్ణాటక ప్రాంతానికి చెందినవి. ఆస్తకికరంగా 2014లో కూడా సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ ఈ రాష్ట్రంలో తొమ్మిది స్థానాలు గెలుచుకుంది. మరోవైపు బిజెపికి ఈ సారి 17 స్థానాలు, జెడి(ఎస్)కు రెండు స్థానాలు లభించాయి. బీదర్, బళ్లారి, గుల్బర్గ, కొప్పల్, రాయిచూర్, దేవనగరి, హసన్, చామరజానగర్, చిక్కోడి స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. బగల్‌కోట్, బెంగుళూర సెంట్రల్, బెంగుళూరు సౌత్, బెంగుళూరు నార్త్, బెంగుళూరు రూరల్, బెల్గావి, విజయపుర, చిక్‌బళ్లాపూర్, చిత్రదుర్గ (ఎస్‌సి), దక్షిణ కన్నడ, ధర్వాడ్, హావేరి, మైసూర్, శివమొగ్గ, తుమకూరు, ఉడిపి-చిక్‌మంగళూరు, ఉత్తర కన్నడ స్థానాల్లో బిజెపి విజయం సాధించింది. జెడి(ఎస్) మాండ్యా, కోలార్ స్థానాలను దక్కించుకుంది. మొత్తం 28 స్థానాల్లో 2019లో కాంగ్రెస్‌కు కేవలం ఒక్కస్థానం మాత్రమే లభించింది. బిజెపి 25 స్థానాలను గెలుచుకుంది. అప్పుడు కాంగ్రెస్ కూటమిలో ఉన్న జెడి(ఎస్)కు ఒక్క స్థానం దక్కింది.

రాజధాని బెంగళూరులోని నాలుగు స్థానాలను బిజెపి దక్కించుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు పలికిన ఓల్డ్ మైసూర్ ప్రాంతంలోనూ ఇప్పుడు బిజెపి, జెడి(ఎస్)లు సత్తా చాటాయి. రాష్ట్ర పిసిసి అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ సోదరుడు డికె సురేష్ బెంగుళూరు గ్రామీణ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందడం ఆశ్చర్యం కలి గిస్తోంది. ఇక్కడ బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ ప్రధాని దేవగౌడ అల్లుడు డాక్టర్ మంజునాథ్ విజయం సాధించారు. ఈ సారి లోక్‌సభకు పోటీ చేసిన మాజీ ముఖ్యమంత్రులు ముగ్గు రూ విజయం సాధించడ విశేషం. కుమారస్వామి (జెడి(ఎస్)), బసవరాజ్ బొమ్మై (బిజెపి), జగదీష్ షెట్టర్ (బిజెపి)లు వరసగా మాండ్య, హావేరి, బెల్గావి స్థానాల నుంచి గెలుపొందారు. లైంగిక వేధింపుల కేసులో ఇటీవల అరెస్టయిన ప్రజ్వల్ రేవణ్ణ హసన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయాస్ పటేల్ చేతిలో ఓడారు. కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే అల్లుడు రాధా కృష్ణ దొడ్డమని సమీప బిజెపి అభ్యర్థిపై విజయంసాధించారు. రాష్ట్రం లో కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, శోభా కరండ్లేజ (బిజెపి) ధ్వరాడ, బెంగళూరు నార్త్ నుంచి విజయం సాధిం చారు. మరో కేంద్ర మంత్రి భగ్వాంథ్ కుబా బీదర్‌లో ఓటమి చెందారు.



బిజెపి మతోన్మాద ఎజెండాను తిరస్కరించిన ప్రజలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల రెండో దశ నుంచి ప్రధాని నరేంద్ర మోడీ, సంఘ్ పరివార్ విపరీతమైన మతతత్వం కూడా బిజెపికి మెజార్టీ ఇవ్వలేకపోయింది. అయోధ్యలో రామమందిరం ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలో ఓడిపోవడం బిజెపికి షాక్ ఇచ్చింది. రామ మందిర నిర్మాణం యుపిలో పెద్ద పురోగతికి దారితీస్తుందని బిజెపి భావించింది. కానీ అది విఫలమైంది. హిందీ హార్ట్‌ల్యాండ్‌గా పిలువబడే యుపి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి మతతత్వ ఎజెండాను తిరస్కరించింది. మునుపెన్నడూ లేనివిధంగా సంఘ్ పరివార్ ఎన్నికల ప్రచారాన్ని తక్కువ స్థాయి మత ప్రచారానికి వేదికగా మార్చుకుంది. ప్రవర్తనా నియమావళిని స్పష్టంగా ఉల్లంఘించినప్పటికీ, బిజెపికి కీలుబొమ్మగా కేంద్ర ఎన్నికల సంఘం ఉంది. మోడీ, ఇతరుల మత ప్రచారాన్ని చూడనట్లు ఈసి నటించింది.

'అబ్ కీ బార్ 400 పర్' నినాదంతో మోడి, బిజెపి లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగాయి. మోడి అనుకూల మీడియా తదితరుల ఒపీనియన్ పోల్స్ కూడా ఇందుకు అనుకూల పరిస్థితిని సృష్టించాయి. అయితే తొలి దశ ఓటింగ్‌తో పరిస్థితులు మారిపోయాయి. రాజస్థాన్‌తో సహా మొదటి దశలో బూత్‌లకు వెళ్లిన రాష్ట్రాల్లో నిరుద్యోగం, వ్యవసాయ సమస్యలు, అగ్నిపథ్ ప్రాజెక్ట్, ధరల పెంపు వంటి ప్రముఖ అంశాలు చర్చనీయాంశంగా మారాయని బిజెపి నాయకత్వం గ్రహించింది. ఇక పోలింగ్ శాతం తగ్గడం కూడా సంఘ్ పరివార్‌ను ఆందోళనకు గురి చేసింది.

దీంతో మోడి, బిజెపిలు పచ్చి మతతత్వం వైపు పయనించారు. ఏప్రిల్ 21న రాజస్థాన్‌లోని బాన్సువాడలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ మాట్లాడుతూ.. ప్రతిపక్షాల కూటమి అధికారంలోకి వస్తే హిందూ మహిళల తాళిబొట్టులను పాతిపెట్టి ముస్లింలకు ఇస్తామని చెప్పారు. భారతీయ సమాజానికి జిహాదీల మద్దతు ఉందని, వెనుకబడిన రిజర్వేషన్లను కట్ చేసి ముస్లింలకు ఇస్తామని తప్పుడు ప్రచారం చేశారు. ఆ తరువాత జరిగిన అన్ని ఎన్నికల ర్యాలీల్లోనూ మోడీ బాన్సువాడ ప్రసంగాన్ని పునరావృతం చేశారు. అయోధ్యలో రామ మందిరం పేరుతో ఓటు వేయాలని కోరారు. ర్యాలీల్లో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు ప్రాణ ప్రతిష్టను బహిష్కరించి రాముడిని పూజించలేదన్నారు. మోడీతో పాటు యోగి ఆదిత్యనాథ్, అమిత్ షా, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ వంటి బిజెపి నేతలు కూడా తీవ్ర స్థాయిలో మత ప్రచారం చేశారు. కానీ యుపితో సహా రాష్ట్రాల్లో, ఓటర్లు బిజెపి మతపరమైన ప్రచారాన్ని తిరస్కరించారు.

కేరళలో 18 స్థానాల్లో యుడిఎఫ్

- ఒక స్థానంలోఎల్‌డిఎఫ్, మరో స్థానంలో ఎన్‌డిఎ గెలుపు

తిరువనంతపురం : కేరళలో గత ఎన్నికల దృశ్యమే పునరావృతమైంది. ఎల్‌డిఎఫ్ ఒకే ఒక సీటును గెలుచుకోగా, యుడిఎఫ్ 18 సీట్లను కైవసం చేసుకుంది. మరోవైపు ఎన్‌డిఎ త్రిస్సూర్ నియోజకవర్గాన్ని గెలుచుకుంది. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, ఎస్‌సి, ఎస్‌టి, వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ మంత్రి కె.రాధాకృష్ణన్ అల్తూర్ నియోజకవర్గంలో విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి యుడిఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపి రమ్య హరిదాస్‌ను 19,587 ఓట్ల తేడాతో ఓడించారు. అట్టింగల్‌లో సిపిఎం, కాంగ్రెస్‌ల మధ్య గట్టి పోటీ నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి అదూర్ ప్రకాష్ 1700ఓట్ల తేడాతో సిపిఎం అభ్యర్థి వి.జాయ్‌ను ఓడించారు.

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వాయనాడ్‌లో ఘన విజయం సాధించారు. ఎల్‌డిఎఫ్ అభ్యర్థి అయిన అనీ రాజా (సిపిఐ)పై 3,64,422 ఓట్ల తేడాతో అపూర్వమైన విజయం అందుకున్నారు. 2019లో రాహుల్ గాంధీ మెజారిటీ నాలుగు లక్షల పైమాటే. అలప్పూజలో సిపిఎం సిట్టింగ్ ఎంపి ఎ.ఎం.అరిఫ్ 63,513 ఓట్ల తేడాతో సీనియర్ కాంగ్రె నేత కె.సి.వేణుగోపాల్‌పై ఓటమి చవిచూశారు. బిజెపి అభ్యర్థి, సినీ నటుడు సురేష్ గోపి త్రిస్సూర్‌లో 74,686 ఓట్లతేడాతో విజయం సాధించారు. యుడిఎఫ్‌లో ప్రధాన భాగస్వామి అయిన ముస్లిం లీగ్ పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ గెలుపొందింది. మలప్పురంలో మహ్మద్ బషీర్, పొన్నాని నుండి అబ్దుసమద్ సమదాని గెలుపొందారు. కాంగ్రెస్ నేత, రచయిత శశి థరూర్ 16077 ఓట్ల తేడాతో కేంద్ర మంత్రి రాజీవ్‌చంద్రశేఖర్‌పై గెలిచి తిరువనంతపురం సీటును తిరిగి నిలబెట్టుకోగలిగారు. సిట్టింగ్ ఎంపిలు కె.సుధాకరన్, రాజ్‌మోహన్‌లు తమ తమ సీట్లను వరుసగా కన్నూర్, కాసర్‌గోడ్‌లను తిరిగి నిలబెట్టుకోగలిగారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ.విజయరాఘవన్ పాలక్కాడ్‌లో సిట్టింగ్ ఎంపి వి.కె.శ్రీకందన్ చేతిలో ఓడిపోయారు. వడకరలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు కె.కె.శైలజపై షఫి పరంబిల్ గెలుపొందారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ థామస్ ఇజాక్, ఎలమరమ్ కరీం (సిట్టింగ్ రాజ్యసభ సభ్యులు) కూడా పతనంతిట్ట, కొజికోడ్‌లో ఓడిపోయారు. కొల్లాం సిట్టింగ్ ఎంపి, ఆర్‌ఎస్‌పి నేత ఎన్.కె.ప్రేమచంద్రన్, ఎల్‌డిఎఫ్ అభ్యర్థి ఎం.ముఖేష్ ను లక్షకు పైగా ఓట్ల తేడాతో ఓడించారు. ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును పార్టీ ఆమోదించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గం ఒక ప్రకటనలో పేర్కొంది. యుడిఎఫ్ అనుకూల ధోరణి ఈ సార్వత్రిక ఎన్నికల్లో కనబడిందని పేర్కొంది. ఒకప్పుడు సిపిఎంకు అసలు సీట్లు లేవు, 2019లో ఒకే ఒక సీటు వచ్చింది. పార్టీ అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకుంటుందని కార్యదర్శివర్గం పేర్కొంది. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత తాము అటువంటి దిద్దుబాటు చర్యలు తీసుకున్నామని, ఆ తర్వాత అసెంబ్లీలో ఎల్‌డిఎఫ్ రెండోసారి అధికారాన్ని చేపట్టిందని ఆ ప్రకటన పేర్కొంది.



విజయ సంకేతం చూపుతున్న మమత

బెంగాల్‌లో చెదిరిన బిజెపి కలలు

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో బిజెపి కలలు చెదిరిపోయాయి. గత ఎన్నికల కన్నా ఇక్కడ ఎక్కువ స్థానాలు గెలుచుకోవాలని ఆశించిన బిజెపికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు. ప్రధాని మోడీ 40 పైగా రోడ్‌షోలు, ర్యాలీలు నిర్వహించినా, కేంద్ర మంత్రులు, ఎంపిలు, సీనియర్ పార్టీ నాయకులు విరివిగా ప్రచారంలో పాల్గొన్నా ప్రజలు పట్టించుకోలేదు. మోడీ తన సభలు, రోడ్‌షోలతో రాష్ట్రంలోని అన్ని నియోజవర్గాలను చుట్టు ముట్టినా ఫలితం లభించలేదు. రాష్ట్రంలో మొత్తం 42 స్థానాల్లో టిఎంసి 29 స్థానాలను గెలుచుకుంది. బిజెపికి 12 స్థానాలు, కాంగ్రెస్‌కు ఒక్కస్థానం లభించింది. బిజెపి నుంచి బరిలోకి దిగిన ముగ్గురు కేంద్ర మంత్రులు నిషిత్ ప్రమాణిక్ (కూచ్‌బెహార్), దేబశ్రీ చౌధురి (దక్షిణ కోల్‌కతా), సుభాష్ సర్కార్ (బంకూరా) ఓటమి చెందారు. బెంగాల్‌లో ప్రముఖ బిజెపి నాయకుడిగా పేరున్న దిలీప్ ఘోష్ దుర్గాపూర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఓటమి చెందారు. కాంగ్రెస్‌కు కూడా రాష్ట్రంలో భారీ ఓటమి తప్పలేదు. రాష్ట్ర పిసిసి చీఫ్ అధిర్ రంజన్ చౌదరి బహరంపూర్ నియోజకర్గం నుంచి ఓటమి చెందారు. మరోవైపు డైమండ్ హార్బర్ నుంచి పోటీ చేసిన టిఎంసి అభ్యర్థి అభిషేక్ బెనర్జీ ఏడు లక్షల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

ఐక్యంగా బిజెపిని ఎలా ఓడించాలో రాజస్థాన్, హర్యానా చేసి చూపించాయి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రతిపక్ష పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తే బిజెపిని ఎలా ఓడించవచ్చో చెప్పడానికి రాజస్థాన్, హర్యానా ఎన్నికల ఫలితాలే ఉదాహరణ. రాజస్థాన్‌లో కాంగ్రెస్, సిపిఎం, రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ, భారత్ ఆదివాసీ పార్టీలు ఇండియా ఫోరంగా బిజెపిని వ్యతిరేకించాయి. హర్యానాలో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు ఇండియా కోసం చేతులు కలిపాయి. 25 లోక్‌సభ స్థానాలున్న రాజస్థాన్‌లో 2014, 2019లో బిజెపి క్లీన్‌స్వీప్ చేసింది. వరుసగా మూడో సారి ఎన్నికల్లో మొత్తం సీట్లను కైవసం చేసుకోవాలని బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది. గత డిసెంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్‌లో అధికారాన్ని చేజిక్కించుకోవడంతో బిజెపి విశ్వాసం కూడా పెరిగింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి కాంగ్రెస్ కళ్లు తెరిపించింది. బిజెపిని ఒంటరిగా ఎదుర్కోలేమనే నిర్ణయానికి మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ సహా రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం వచ్చింది. సిపిఎం, ఆర్‌ఎల్‌టిపి, భారత్ ఆదివాసీ పార్టీలతో సీట్ల ఒప్పందం కుదిరింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మూడు పార్టీలకు 6 శాతం ఓట్లు వచ్చాయి. బిజెపి, కాంగ్రెస్ మధ్య ఓట్ల తేడా కేవలం రెండు శాతం మాత్రమే.



రాజస్థాన్ పిసిసి చీఫ్ గోవింద్ సింగ్‌కు మిఠాయిలు తినిపిస్తున్న కాంగ్రెస్ నేతలు

నిరుద్యోగం, ధరల పెరుగుదల, అగ్నిపథ్ పథకం, వ్యవసాయ సమస్యల వంటి ప్రముఖ సమస్యలపై ఇండియా ఫోరం ఎన్నికల్లో చర్చకు ప్రజల ముందు ఉంచింది. ఏప్రిల్ 19న తొలి దశలో పోలింగ్ జరిగిన 12 స్థానాల్లో సిపిఎం గెలిచిన సికార్‌తో సహా మొత్తం 9 సీట్లు గెలుచుకున్నాయి. మొదటి దశ తరువాత, ఏప్రిల్ 21న, రాజస్థాన్‌లోని బాన్సువాడలో మోడీ తన తీవ్రమైన మత ప్రచారాన్ని ప్రారంభించారు. కానీ రెండో దశలో బాన్సువాడతో సహా మరో రెండు స్థానాలను ఇండియా ఫోరం గెలుచుకుంది. బాన్సువాడలో బిఎపి అభ్యర్థి రాజ్‌కుమార్ రౌత్ బిజెపిపై రెండున్నర లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

హర్యానాలో కూడా గత ఎన్నికల్లో బిజెపి 10 సీట్లు గెలుచుకుంది. అయితే అక్కడ కూడా ఆప్, కాంగ్రెస్ కూటమిగా ఏర్పాటుతో బిజెపి తడబడింది. రైతుల ఆందోళనకు కేంద్ర బిందువుగా ఉన్న హర్యానాలో గ్రామాల్లో బిజెపికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. వామపక్ష పార్టీలతో సహా ఇండియా ఫోరంలోని రైతు సంఘాలు, ఇతర పార్టీల మద్దతు కాంగ్రెస్, ఆప్ కూటమికి సహాయపడింది. బిజెపి ఇక్కడ కూడా ఐదు స్థానాలను కైవసం చేసుకుని, సగానికి సగం పడిపోయింది. దీంతో బిజెపికి హర్యానాలో షాక్ తగిలింది.



బిజెపికి వ్యతిరేకంగా పోరాడుతున్న రైతులు

బిజెపి పునాదులు కదిలించిన రైతులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఉత్తర భారతదేశంలో బిజెపి పునాదిని కదిలించడంలో రైతుల ఆందోళన కీలకమైంది. 2014, 2019లో బిజెపి గెలుపొందడంలో రైతు ఓట్లు కీలక పాత్ర పోషించాయి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన కనీస మద్దతు ధరకు హామీ ఇచ్చి 2014లో బిజెపి అధికారంలోకి వచ్చింది. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు బిజెపి ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలను ప్రకటించింది. 2020లో వాగ్దానాలను వెనక్కి నెట్టి, కార్పొరేట్ అనుకూల వ్యవసాయ చట్టాలను అమలు చేయడానికి ప్రయత్నించిన మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెలరేగిన ఆందోళన ఒక సంవత్సరం పాటు కొనసాగింది. కార్మిక సంఘాలు, ఇతర ఉద్యమాలు సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపాయి. అణచివేత విఫలమైన తరువాత, కేంద్రం చట్టాలను ఉపసంహరించుకోవలసి వచ్చింది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, రాజస్థాన్ వంటి రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రైతు వ్యతిరేక విధానాన్ని అనుసరించిన బిజెపి ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన దెబ్బకు అద్దం పడుతున్నాయి. ఇవన్నీ నిరంతర రైతు డిమాండ్‌తో దెబ్బతిన్న రాష్ట్రాలు. ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరీలో రైతులను, జర్నలిస్టును కారులో దూకి హత్య చేసిన కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా తేని ఎన్నికల్లో ఓడిపోయారు. ఈ కేసులో ఆయన కుమారుడు ఆశిష్ మిశ్రా నిందితుడు.



తమిళనాడులోని మధురైలో విజయ సంకేతం చూపుతున్న వెంకటేశన్



కేరళలోని అలత్తూరులో విజయం సాధించిన రాధాకృష్ణన్‌కు అభినందనలు తెలుపుతున్న కార్యకర్తలు

సిపిఎంకు నాలుగు స్థానాలు

- సికార్, అలత్తూరు, దిండిగల్, మదురైలో ఎగిరిన ఎర్రజెండా
- ఒరిస్సాలోని బోనై అసెంబ్లీ స్థానంలో విజయం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సిపిఎం నాలుగు లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది. మూడు రాష్ట్రాల్లో నాలుగు స్థానాల్లో విజయం సాధించింది. తమిళనాడులో సిపిఎం అభ్యర్థులకు భారీ మెజార్టీ లభించింది. తమిళనాడులో రెండు, కేరళ, రాజస్థాన్‌ల్లో ఒక్కొక్క స్థానం చొప్పున సాధించింది. తమిళనాడులో దిండిగల్ నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి అయిన ఆర్. సచిదానందం తన సమీప ప్రత్యర్థి అన్నాడిఎంకెకు చెందిన ఎంఎ మహ్మద్ ముబారక్ పై 4,40,051 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. పచిదానందం కు మొత్తం 6,63,026 ఓట్లు పోలవ్వగా, ముబారక్‌కు 2,22,975 ఓట్లు మాత్రమే వచ్చాయి. మదురై నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి ఎస్.వెంకటేషన్ తన సమీప ప్రత్యర్థి బిజెపికి చెందిన రామ శ్రీనివాసన్ పై 2,09,409 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ఎస్.వెంకటేషన్‌కు 4,30,323 ఓట్లు రాగా, రామ శ్రీనివాస్‌కు ఈ 2,22,914 ఓట్లు వచ్చాయి.

రాజస్థాన్‌లోని సికార్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ఎఐకెఎస్ ఉపాధ్యక్షుడు అమ్రారామ్ తన సమీప ప్రత్యర్థి బిజెపికి చెందిన సుమేనంద సరస్వతిపై 72,896 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. ఆర్య సమాజ సన్యాసిని అయిన ఆమె 2014, 2019 ఎన్నికల్లో వరుసగా ఇక్కడ గెలుస్తూ వచ్చారు. ఈ సారి ఇండియా బ్లాక్ బలపరిచిన అమ్రారామ్ చేతిలో ఆమె ఓడిపోయారు. అమ్రారామ్‌కు మొత్తం 6,59,300 ఓట్లు రాగా, సరస్వతికి 5,86,404 ఓట్లు వచ్చాయి. కేరళలో అలత్తూరు నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి కె రాధా కృష్ణన్ తన యుడిఎఫ్‌కు చెందిన తన సమీప ప్రత్యర్థి రమ్య హరిదాస్‌పై 19,587 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాధాకష్ణన్‌కు 4,03,447 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి రమ్య హరిదాస్‌కు 3,83,336 ఓట్లు వచ్చాయి.



తమిళనాడులోని దిండిగల్‌లో విజయం సాధించిన సచిదానందంకు మిఠాయిలు తినిపిస్తున్న మహిళలు


ఒరిస్సాలో బోనై స్థానంలో సిపిఎం విజయం



ఒరిస్సాల్లో బోనై అసెంబ్లీ స్థానాన్ని సిపిఎం కైవసం చేసుకుంది. వరుసగా మూడు సార్లు విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టింది. సిపిఎం అభ్యర్థి లక్ష్మణ్ ముండా 23,439 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. లక్ష్మణ్ ముండాకు 81,008 ఓట్లు రాగా, బిజెడి అభ్యర్థి భీమ్‌సేన్ చౌదరికి 57,569 ఓట్లు వచ్చాయి. ఈ అసెంబ్లీ స్థానంలో ఇప్పటి వరకు 2004, 2014, 2019 మూడు సార్లు గెలవగా, ఇప్పుడు కూడా గెలిచి హ్యాట్రిక్ నమోదు చేసుకుంది.



రాజాస్థాన్‌లోని సిఖార్‌లో విజయ సంకేతం చూపుతున్న రైతాంగ ఉద్యమ నేత అమ్రారామ్



'ఇండియా' విజయోత్సవాల సందర్భంగా స్టాలిన్‌ను కలిసిన తమిళనాడు పిసిసి అధ్యక్షులు కె.సెల్వపెరుతగై తదితరులు

తమిళనాట 'ఇండియా' క్లీన్‌స్వీప్

- సిట్టింగ్‌లందరూ విజయదుందుభి
- రెండు చోట్ల సిపిఎం గెలుపు
- పొద్దుపోయే వరకూ కౌంటింగ్

ప్రజాశక్తి - చెన్నయ్ (తిరుపతి బ్యూరో)

లోక్‌సభ ఎన్నికల్లో పుదిచ్చేరితో సహా తమిళనాడులో డిఎంకె నేతృత్వంలోని ఇండియా ఫోరం ప్రభంజనం సృష్టించింది. సిట్టింగ్‌లందరూ విజయదుందుభి మోగించారు. మంగళవారం పొద్దుపోయే వరకూ కౌంటింగ్ కొనసాగుతూనే ఉంది. సిపిఎం రెండు, సిపిఐ రెండు స్థానాలను కైవసం చేసుకున్నాయి.

పుదుచ్చేరితో పాటు రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 19న పోలింగ్ జరిగిన విషయం విదితమే. ఇండియా ఫోరం పుదుచ్చేరితో పాటు పది స్థానాలు కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, విసికే రెండేసి చొప్పున, ఎండిఎంకె, ఇండియన్ ముస్లీం లీగ్, కొంగునాడు మక్కల్ దేశీయ కర్చిలు తలా ఒకచోట పోటీచేశాయి. డిఎంకె అభ్యర్థులు 21 చోట్ల బరిలో నిలిచారు. డిఎంకెకు మద్దతుగా స్టాలిన్ వారసుడు ఉదయనిధి స్టాలిన్, సోదరి ఎంపి కన్నిమొలై రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేశారు. అన్నా డిఎంకెకు మద్దతుగా ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి పళనిస్వామి, డిఎండికె ప్రధాన కార్యదర్శి హేమలత ప్రచారం నిర్వహించారు. బిజెపి కూటమికి మద్దతుగా ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా సుడిగాలి పర్యటన చేశారు. పోలైన ఇవిఎంలను 45 రోజుల పాటు స్ట్రాంగ్‌రూముల్లో ఉంచి మంగళవారం కౌంటింగ్ నిర్వహించారు. అన్నాడిఎంకె, బిజెపి ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది.

దక్షిణ చెన్నయ్‌లో తెలంగాణా మాజీ గవర్నర్ తమిళ సై, కోయంబత్తూరులో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు అన్నామలై ఓటమిని చవిచూశారు. డిఎంకె కూటమి పుదిచ్చేరితో కలిపి 40 సీట్లను కైవసం చేసుకుని జైత్రయాత్ర కొనసాగించింది. సిట్టింగ్ ఎంపిలు తమ హవాను కొనసాగించారు. డిఎంకెకు చెందిన ఉత్తర చెన్నయ్ డాక్టర్ కళానిధి వీరస్వామి, దక్షిణ చెన్నయ్ తంగపాండ్యన్, సెంట్రల్ చెన్నయ్ దయానిది మారన్, శ్రీ పెరంబదూరులో సిఆర్ బాలు, అరక్కోణంలో జగత్‌రక్షన్, మధురైలో సిపిఎం సిట్టింగ్ ఎంపి సు వెంకటేశన్ తదితరులు విజయం సాధించారు. దిండిగల్‌లో తొలిసారిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సచ్చిదానందన్ విజయం సాధించారు. నాగపట్నంలో సిపిఐ నుంచి సెల్వరాజు, తిరుప్పూర్‌లో సిపిఐ సిట్టింగ్ ఎంపి సుబ్బరాయన్ గెలుపొందారు. సినీ నటి రాధిక బిజెపి నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు.

మరో నలుగురు బందీలు మృతి

- ఇజ్రాయిల్ వెల్లడి

గాజా, జెరూసలేం : ఇజ్రాయిల్ నుంచి హమాస్ గతేడాది అక్టోబరు 7న అపహరించుకువెళ్లినవారిలో ఇప్పటికీ వారి బంధీలో ఉన్నవారిలో మరో నలుగురు చనిపోయినట్లు ఇజ్రాయిల్ సైన్యం మంగళవారం ప్రకటించింది. నెలల కిందటే ఖాన్ యూనిస్ ఆపరేషన్ సమయంలో వీరు మరణించినట్లు తెలిసిందని ఇజ్రాయిల్ సైనిక ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ హగారీ తెలిపారు. అయితే వారి మృత దేహాలు మాత్రం హమాస్ అదుపులోనే వున్నాయని తెలిపారు. గత 8 మాసాలుగా సాగుతున్న దాడుల్లో గాజాలో బందీలుగా వున్న వారిని సురక్షితంగా విడిపించాలంటే అమెరికా ప్రతిపాదించిన కాల్పుల విరమణ ప్రతిపాదనకు అంగీకరించేలా ఈ వీడియోతో ఇజ్రాయిల్ ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. గాజాలో 80 మంది బందీలు జీవించి వున్నారని, మరో 43 మంది అవశేషాలు వున్నాయని భావిస్తున్నారు. మరోవైపు హమాస్‌ను పూర్తిగా మట్టుబెట్టేవరకు తాము సైనిక కార్యకలాపాలు కొనసాగిస్తునే వుంటామని ఇజ్రాయిల్ నాయకత్వం పట్టుబడుతోంది. అయితే, జూన్ 3వ తేదీ రాత్రి చనిపోయారని ప్రకటించిన ఆ నలుగురు ఇంకా జీవించే వున్నారని, చనిపోలేదని హోస్టేజ్ ఫోరమ్ వెల్లడించింది. ఇకనైనా ఈ పరిస్థితులను రూపుమాపేందుకు సమయం ఆసన్నమైందని హోస్టేజ్ ఫోరమ్ ఒక ప్రకటనలో పేర్కొంది. తక్షణమే కొత్త కాల్పుల విరమణ ప్రణాళికను ఆమోదించాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆ గ్రూపు కోరింది. నవంబరులో వారం రోజుల పాటు సాగిన బందీల మార్పిడి సందర్భంగా దాదాపు వందమంది విడుదలయ్యారు. సెంట్రల్ గాజాలోని డేర్ ఎల్ బాలాహ్‌లో నిర్వాసితులైన పాలస్తీనియన్లు తలదాచుకున్న వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ దాడి జరపడంతో 8 మంది మరణించారు.

ఓటమి పాలైన కేంద్ర మంత్రులు

- రైతులను కారుతో తొక్కించి చంపిన అజయ్ మిశ్రాకు తగిన శాస్తి
- ఘోరంగా ఓడిపోయిన వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్ల నినాదంతో బరిలోకి దిగిన ఎన్డీయే కూటమికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. మోడీ కేబినెట్‌కు చెందిన పది మంది దాకా మంత్రులు ఓటమి పాలయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథిలో కేంద్ర మంత్రి.స్మృతి ఇరానీ అమేథీలో రెండవసారి పోటీ చేసి ఓడిపోయారు. కాంగ్రెస్‌కు చెందిన కిషోరి లాల్ శర్మ ఆమె పై 1,67,196 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మరో కేంద్ర మంత్రి అర్జున్ ముండా జార్ఖండ్‌లోని కుంతి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కాలి చరణ్ ముండా చేతిలో1,49,675 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. మరో కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కేరళలోని తిరువనంతపురం నుంచి పోటీ చేసి కాంగ్రెస్‌కు చెందిన తన ప్రత్యర్థి శశి థరూర్ చేతిలో ఓడిపోయారు.

యుపిలోని ఖేరీ నియోజకవర్గంలో మూడేళ్ల క్రితం కారుతో తొక్కించి అయిదుగురు రైతులను అమానుషంగా పొట్టనబెట్టుకున్న కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన కేంద్ర మంత్రి అజయ్ కుమార్ మిశ్రాకు తగిన శాస్తి జరిగింది. ఆయనను మంత్రి పదవి నుంచి తప్పించాలని రైతు సంఘాలు అనేక సార్లు డిమాండ్ చేసినా మోడీ ప్రభుత్వం బేఖాతరు చేశారు. ఈ ఎన్నికల్లో ఆయనకు టిక్కెట్టు ఇవ్వొద్దన్న విజ్ఞప్తిని పెడచెవిన పెట్టారు. దీంతో ప్రజలే ఓటు ద్వారా ఆయనకు తగిన బుద్ధి చెప్పారు. ఖేరీ నియోజకవర్గంలో ఎస్‌పి అభ్యర్థి ఉత్కర్ష్ వర్మ 'మధుర్స చేతిలో 34,329 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

మూడో స్థానంలో కేంద్రమంత్రి

రాజస్థాన్‌లోని బార్మర్ నియోజకవర్గంలో కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ సహాయ మంత్రి కైలాష్ చౌదరి మూడో స్థానానికి పరిమితం అయ్యారు. అక్కడ కాంగ్రెస్ అభ్యర్థి ఉమీద రామ్ బెనివాల్ విజయం సాధించారు. రెండో స్థానంలో స్వతంత్ర అభ్యర్థి రవీంద్ర సింగ్ భట్టి నిలవగా కేంద్ర మంత్రి కైలాష్ చౌదరి మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్ కూడా ఓటమి చవి చూశారు. మురుగన్ పై డిఎంకె అభ్యర్థి ఎ. రాజా 2,40,585 ఓట్ల మెజార్టీతో గెలిచారు.ముజఫర్‌నగర్ నియోజకవర్గంలో కేంద్ర మంత్రి సంజీవ్ కుమార్ బల్యాన్ ఓటమి చవి చూశారు.



అజయ్‌కుమార్ మిశ్రా



స్మృతిఇరానీ



అర్జున్ ముండా

జమ్మూకాశ్మీర్‌లో ఇద్దరు మాజీ ముఖ్యమంత్రుల ఓటమి


జమ్మూకాశ్మీర్‌లో ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు ఓటమి చవి చూశారు. బారాముల్లా నుంచి మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, పిడిపికి కంచుకోటగా ఉన్న అనంత్‌నాగ్ నుంచి మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ ఓటమి చెందారు. ఒమర్ అబ్దుల్లా సమీప స్వతంత్ర అభ్యర్థి అబ్దుల్ రషీద్‌పై 2,04,142 ఓట్ల తేడాతో ఓటమి చెందారు. మెహబూబా ముఫ్తీ తన సమీప నేషనల్ కాన్ఫెరెన్స్ అభ్యర్థి అల్తాఫ్ అహ్మద్‌పై 2,81,794 ఓట్ల తేడాతో ఓటమి చవి చూశారు.అనేక మంది మహిళలపై అత్యాచారం, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న జెడిఎస్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణ కర్ణాటకలోని హసన్ లోక్‌సభ స్థానంలో ఓటమి చెందారు. ప్రజ్వల్ రేవణ్ణ (6,30,339)పై కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయాస్ ఎం. పటేల్ (6,72,988) 42,649 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బిజెపి అభ్యర్థులైన ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్ పూర్‌లో మేనకా గాంధీ, తమిళనాడులోని చెనై సౌత్‌లో తమిళసై సౌందరరాజన్, తమిళనాడులోని కొయంబత్తూర్ నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ఓటమి చవి చూశారు.



ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ

ఎవరేమన్నారు..

ఎన్నికలతోనే ప్రజాస్వామ్య పరిఢవిల్లుతోంది : ప్రధాని మోడీ




ఎన్నికల వల్లే మన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది. రాష్ట్రాల్లో ఎన్‌డిఎకు గొప్ప విజయం దక్కింది. 1962 తర్వాత ఏ ప్రభుత్వం కూడా మూడోసారి అధికారంలోకి రాలేదు. సబ్ కా సాథ్.. సబ్‌కా వికాస్.. నినాదంతోనే మేం మూడుసార్లు అధికారంలోకి వచ్చాం. ఒడిషాలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటవుతుంది. ఎపి, ఒడిషా రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు. ఎపిలో చంద్రబాబు నేతృత్వంలో గొప్ప గెలుపు సాధించాం. తెలంగాణలో మా సీట్లు రెండింతలు పెరిగాయి. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, ఢిల్లీలో దాదాపు క్లీన్ స్వీప్ చేశాం. సార్వత్రిక ఎన్నికలు.. మన ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు. ప్రతి ఓటరుకూ అభినందనలు.

చారిత్రాత్మక విజయమిది : తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

బిజెపి ధనబలాన్ని విచ్ఛిన్నం చేసి ఇండియా కూటమికి విజయం కట్టబెట్టిన ప్రజానీకానికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ అధికార దుర్వినియోగానికి పాల్పడినా, సంఘ్ పరివార్‌కు అనుకూలంగా మీడియా పెద్ద ఎత్తున ప్రచారం సాగించినా అవేవీ తమిళనాట చెల్లుబాటు కాలేదని ఆయన అన్నారు. విద్వేష ప్రచారాలతో ప్రజల మధ్యన చీలికలు తీసుకొచ్చి లబ్ధి పొందాలనుకునే శక్తులకు ఈ తీర్పు గుణపాఠం అని ఆయన పేర్కొన్నారు. ఈ విజయం తన తండ్రి, డిఎంకె వ్యవస్థాపకులు కళైంగర్ కరుణానిధికి అంకితమిస్తున్నట్లు స్టాలిన్ తెలిపారు. ప్రజలందరి మనస్సుల్లో చెరగని ముద్ర వేసిన కరుణానిధి వేసిన బాటలోనే తాము ప్రభుత్వ పాలన సాగిస్తున్నామని ఆయన చెప్పారు. అందువల్లే తమిళ ప్రజానీకం ఇండియాకు ఇంతటి గొప్ప విజయాన్ని అందించారని తెలిపారు. సైద్ధాంతిక పోరాటంలో కరుణానిధి చూపిన బాటలో నడుస్తూ మరిన్ని విజయాలు సాధిస్తామని ఆయన తెలిపారు.

నేడు 'ఇండియా' నాయకుల భేటీ : ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్



నేడు ఢిల్లీలో ఇండియా వేదిక నాయకులు భేటీ కానున్నాం. ఇప్పటికే మల్లికార్జున ఖర్గే, సీతారాం ఏచూరితో మాట్లాడాను. 'ఇండియా' వేదిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందనుకోవడం లేదు. ఈ భేటీ తరువాత కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటాం. ఉత్తర్‌ప్రదేశ్‌లో వచ్చిన ఫలితాలు 'ఇండియా'కు కొత్త మార్గనిర్దేశం చేశాయి. పలు స్థానాల్లో బిజెపి విజయం సాధించినప్పటికీ.. అనేక చోట్ల గతంతో పోలిస్తే మెజార్టీ మాత్రం అతి తక్కువగా వచ్చింది.

రాజ్యాంగాన్ని రక్షించడంలో తొలి విజయం : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ




ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసమే యుద్ధం చేశాం. మా పోరాటాన్ని ప్రజలు స్వాగతించారు. ఎన్నికలకు ముందు మా పార్టీ బ్యాంక్ అకౌంట్లు సీజ్ చేశారు. ముఖ్యమంత్రులను జైలుకు పంపారు. ప్రభుత్వ యంత్రాంగాలన్నిటినీ ఇండియా నేతలపై ఉసి గొల్పి కక్ష సాధింపు చర్యలుకు దిగారు. అయినా..ఇండియా ఫోరం, కాంగ్రెస్ కార్యకర్తలు అద్భుతంగా పోరాటం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా వేదిక అద్భుతంగా పోరాడింది. రాజ్యాంగాన్ని కాపాడటంలో తొలి విజయం సాధించాం. మోడీని దేశ ప్రజలు తిరస్కరించారు. ఇండియా వేదిక నేతలకు కృతజ్ఞతలు. ఈ ఎన్నికలు ప్రభుత్వ వ్యవస్థలపై, నిఘా సంస్థలపై చేసిన యుద్ధంగా భావిస్తాం.

ఒడిషా అసెంబ్లీ ఎన్నికల్లో బిజెడికి ఘోర పరాభవం

న్యూఢిల్లీ : ఒడిషా అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిజెడి ఘోర పరాభవం పాలైంది. రాష్ట్రంలో మొత్తం 147 అసెంబ్లీ స్థానాలు ఉండగా బిజెపి 78 స్థానాల్లో విజయం సాధించింది. బిజెడి 51 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్ 14 స్థానాల్లో విజయం సాధించింది. ఇతరులు నాలుగు స్థానాల్లో జయకేతనం ఎగురవేశారు. దీంతో 2000 నుంచి ఒడిషాలో అధికారంలో ఉన్న బిజెడి ఈ దఫా తీవ్ర ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొంది. ఎన్‌డిఎలో భాగస్వామిగా లేకపోయినా పార్లమెంటులో పలు సందర్భాల్లో మోడీ సర్కార్‌కు పరోక్షంగా మద్దతు ఇవ్వడం, రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నా బిజెపి ప్రభుత్వంపై పెద్దగా పోరు సల్పకుండా బిజెడి అధినేత నవీన్ పట్నాయక్ వ్యవహరించారు. మోడీ సర్కార్‌ను గద్దె దించడమే లక్ష్యంగా ఏర్పడిన ఇండియా ఫోరంలోనూ ఆయన జట్టు కట్టలేదు. ఈ నేపథ్యంలో బిజెపి ఒడిషాపై దృష్టి కేంద్రీకరించింది. ఈ పరిణామాలకు ప్రభుత్వ వ్యతిరేకత కూడా తోడు అవ్వడంతో నవీన్ పార్టీ ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది.

ఉప సమరంలో బిజెపికి 11 కాంగ్రెస్‌కు 6 స్థానాలు ..


దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లోని 25 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించారు. లోకసభ ఎన్నికలతో పాటు ఈ స్థానాలకు ఈ ఉప ఎన్నికలు జరిగ్గా, మంగళవారం ఫలితాలను ప్రకటించారు. బిజెపి 11 స్థానాల్లోనూ, కాంగ్రెస్ 6 స్థానాల్లో విజయం సాధించాయి. హిమాచల్ ప్రదేశ్‌లో ఆరు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో నాలుగుస్థానాల్లో అధికార కాంగ్రెస్ విజయం సాధించింది. రెండిండిని బిజెపి సొంతం చేసుకుంది. సుజనపూర్ లాహౌల్-స్పిటి, గాగ్రెట్, కుట్లెహర్ నియోజక వర్గాల్లో కాంగ్రెస్ గెలుపు సాధించగా, ధర్మశాల, బర్సార్‌ల్లో బిజెపి విజయం సాధించింది.



గుజరాత్‌లో జరిగిన ఐదు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల్లోనూ బిజెపి విజయం సాధించింది. పోర్‌బందర్, మనవ డార్, ఖంభాత్, వఘోడియా, విజాపూర్ స్థానాలను బిజెపి దక్కించుకుంది. జార్ఖండ్ లోని గాండీ నియోజవర్గ ఉప ఎన్నికల్లో జెఎంఎం అభ్యర్థి, మాజీ ముఖ్య మంత్రి హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్ విజయం సాధించారు. పశ్చిమ బెంగాల్‌లోని భగబంగోల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో టిఎంసి అభ్యర్థి రేయత్ హుస్సేన్ గెలుపు సొంతం చేసుకున్నారు. తెలంగాణలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ నారాయణ విజయం సాధించారు. రాజస్థాన్‌లోని బగిదొర నియోజకవర్గంలోని జరిగిన ఉప ఎన్నికల్లో భారత్ ఆదివాసీ పార్టీ (బిఎపి) అభ్యర్థి జైకృష్ణ పటేల్ విజయం సాధించారు. కర్ణాటకలోని షోరాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాజా వేణుగోపాల్ నాయక్ విజయం సాధించారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నో ఈస్ట్‌కు జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి విజయం సాధించింది. ఇదే రాష్ట్రంలోని దద్రౌల్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో ఎస్‌పి అభ్యర్థి విజయం సాధించారు. బీహార్‌లోని అగాన్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో సిపిఐ(ఎంఎల్) అభ్యర్థి శివ్ ప్రకాశ్ రంజన్ విజయం సాధించారు.

చంద్రుని ఆవల ఉపరితలంపై నమూనాలతో భూమికి చాంగే-6 పయనం

బీజింగ్ : చంద్రునికి ఆవల ఉపరితలంపై దిగి రాళ్ళు, మట్టి నమూనాలను తీసుకుని చాంగే-6 రోదసీ నౌక తిరిగి భూమికి పయనమైందని చైనా మంగళవారం తెలిపింది. ఆదివారం చంద్రునిపైకి సురక్షితంగా దిగిన ఈ నౌక అక్కడి నమూనాలను సేకరించి చైనా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం భూమికి తిరిగి పయనమయ్యే క్రమంలో ముందుగానే నిర్దేశించి కక్ష్యలోకి ప్రవేశించిందని చైనా రోదసీ సంస్థ తెలిపింది. రోదసీ వాహక నౌకలోనే అమర్చిన కంటెయినర్‌లో ఈ నమూనాలను తీసుకువస్తున్నారు. ఈ నెల 25న చైనాలోని ఇన్నర్ మంగోలియా ప్రాంత ఎడారుల్లో రోదసీ నౌక దిగిన వెంటనే ఈ కంటైనర్‌ను రీ ఎంట్రీ క్యాప్సూల్‌లోకి మారుస్తారు. భూమికి కనిపించని చంద్రుని ఉపరితలంపై చేపట్టే కార్యకలాపాలు ఎప్పుడూ మరింత క్లిష్టంగానే వుంటాయి. చాంగే చంద్రుని అన్వేషణ కార్యక్రమంలో ఈ మిషన్ ఆరవది.



బడికి వేళాయె ...

వేసవి సెలవులు ముగుస్తున్నాయి
ఎన్నో ఆటలు నేర్చాము
ఎన్నో నీతి కథలు చదువుకున్నాం
పెద్దల మాట వింటున్నాం
అమ్మమ్మ గోరు ముద్దలు తిన్నాము
తాతయ్య మంచి పొడుపులు విన్నాం
అల్లరి చేయకుండా, పోరు పెట్టకుండ
అమ్మ, నాన్నకు విశ్రాంతి నిచ్చాము
కొత్త కొత్త పాఠాలు నేర్చాము
వేసవి సెలవులలో మంచిని పెంచాము
చెడుకు దూరం అయ్యాము
సోదరుల్లా మెలిగాము
సోదరిమణులను గౌరవించాము
అందరం కలసి బడికి వెళతాము
కొత్త వారితో జత కడతాము
బడికి వేళ అవుతోంది
చక్కగా ముస్తాబై ఆనందంగా వెళతాము
మళ్ళీ వేసవిలో కలుస్తాము



- కనుమ ఎల్లారెడ్డి,
ఆస్టిన్, అమెరికా,
93915 23027.


మ్యూజియానికి వెళ్లాం

హాయ్ ఫ్రెండ్స్,

మేమంతా మంచి స్నేహితులం. ఈ వేసవి సెలవుల్లో మేము కాకినాడలోని పురావస్తుశాఖ మ్యూజియమ్‌ను చూడటానికి వెళ్ళాము. ఇక్కడ ఆదిమానవుడు ఉపయోగించిన రెండు లక్షల యాభై వేల సంవత్సరాల నాటి శిలలు, రాతిపనిముట్లు ఉన్నాయి. అలాగే ఐదువందల నుంచి వెనక్కి ఐదువేల సంవత్సరాల నాటి .శిల్పాలు, వివిధ రాతి పనిముట్లు, తాళపత్ర గ్రంథాలు చూశాం. ఇంకా శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి వస్తువులు, బుద్ధుని కాలంలో భోజనం చెయ్యటానికి ఉపయోగించిన మట్టి పాత్రలు చూశాం. ఇంకా యుద్ధానికి ఉపయోగించిన ఖడ్గాలు, వగైరా ఎన్నో భౌతిక ఆనవాళ్ళు సందర్శించాం. పిల్లలూ, మీరూ కూడా ఈ మ్యూజియం చూడండి. కాకినాడలో కొళాయి చెరువు పార్కు మెయిన్ గేటు నుండి రైల్వేస్టేషన్ వయా పశువుల ఆసుపత్రి వీధిలో ఈ మ్యూజియమ్ ఉంది.


సిహెచ్. ప్రణీత, సిహెచ్ మోక్షిత, డి. తక్ష, డి. నిహిర,
కాకినాడ .







వై.వి.ఎం.ప్రైజీ,
9వ తరగతి,
శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం స్కూల్,
కడప.





టి. దైవిక,
9వ తరగతి,
విజయవాడ.



కె.రూపా తన్మయి,
8వ తరగతి,
శ్రీ చైతన్య స్కూలు,
నర్సాపూర్.





వి నిదీష్ రెడ్డి,
6వ తరగతి,
డీజీ పేట,
సిఎస్ పురం మండలం,
ప్రకాశం జిల్లా.





జీవన the family

పచ్చదనమే ముద్దు.. ప్లాస్టిక్ వద్దే వద్దు ...

జీవజాతి మనుగడకు పర్యావరణమే మూలాధారం. అభివృద్ధి పేరుతో దానిపై మానవాళి యుద్ధం చేస్తోంది. కాలుష్యానికి కారణమవుతోంది. విచక్షణా రహితంగా చెట్ల నరికివేత, ప్లాస్టిక్ వినియోగం, పరిశ్రమల నుంచి వచ్చే విష వాయువులు, వ్యర్థాలతో భూతాపం పెరుగుతోంది. మనుషుల తప్పిదాలతో భూమి, వాయు, జల కాలుష్యాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈనెల ఐదో తేదీన అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, వన్ ఎర్త్ వన్ లైఫ్ సంస్థల ఆధ్వర్యంలో ఎంబివికె కేంద్రంలో 'పర్యావరణం–పరిరక్షణ' అనే అంశంపై డ్రాయింగ్ పోటీలు జరిగాయి. 3 నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులను జూనియర్స్, సబ్ జూనియర్స్, సీనియర్స్‌గా విభజించి పోటీలు నిర్వహించారు. 'చేయి చేయి కలుపుదాం... ప్రకృతిని కాపాడుకుందాం.. వైరస్‌లను నివారిద్దాం', మొక్కలను పెంచండి.. పర్యావరణాన్ని రక్షించండి', 'భూతాపాన్ని నియంత్రిద్దాం... విపత్తుల నుంచి బయటపడతాం', 'అడవులను కాపాడుకుందాం.. విపత్తుల నుంచి జన జీవనాన్ని రక్షిద్దాం', 'పంచభూతాల సమాహారమే పర్యావరణం', 'కాలుష్యపు కాసారాన్ని ఆపుదాం... కలుషితాలను తరిమికొడదాం', 'భవిష్యత్తు తరాలకు చక్కటి పర్యావరణాన్ని అందించేందుకు కృషిచేద్దాం', 'పెరుగుతున్న కాలుష్యం... పర్యావరణంలో అసమతుల్యత', 'తరిగిపోతున్న పచ్చదనం... భవిష్యత్తు తరాలకు ప్రమాదకరం' అంటూ పర్యావరణానికి జరుగుతున్న విఘాతంపై తమ చిట్టిచేతులతో పిల్లలు తాము గీచిన చిత్రాల ద్వారా తీవ్రతను అద్దం పట్టేలా చూపించారు. ఎన్నడూ లేని విధంగా భానుడి ప్రతాపానికి విలవిల్లాడిన పరిస్థితులు, భూగోళమంతా మండిపోతున్న ఉదంతాలను ప్రస్ఫుటించేలా తమ కుంచెలకు పదును పెట్టారు. 'కొమ్మా ఉయ్యాలా... కోనా జంపాలా... అడవి తల్లీ నువ్వు సల్లగుండాల' అంటూ కొందరు అడవుల ప్రాముఖ్యత గురించి సరికొత్తగా చూపించే ప్రయత్నం చేశారు. మనిషితోపాటుగా ప్రకృతిలోని వన్యప్రాణులు సైతం అంతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యతను కూడా గుర్తుచేశారు. పోటీల ప్రారంభానికి ముందూ, చివరగా అతిథులు, నిర్వాహకులు 'పర్యావరణ పరిరక్షణ'పై తమ సందేశాలను అందజేశారు. యు.సుశీల పవర్‌పాయింట్ ద్వారా వివరించారు.

28 ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాం



ప్రపంచ మానవాళిని కబళిస్తున్న కాలుష్యంపైనా, పర్యావరణ పరిరక్షణపైనా విద్యార్థినీ విద్యార్థులకు సమగ్రమైన అవగాహన ఉంది. కాలుష్య రూపాలు– నివారణా పద్ధతులపైనా కూడా పిల్లల్లో ఉన్న అవగాహనను మేము గమనించాం. మేము ఊహించిన దానికంటే అత్యుత్తమ ప్రతిభా పాటవాలను కనబర్చారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని తమ ఆకాంక్షను ఈ చిత్రలేఖనం పోటీల ద్వారా నిరూపించారు. ఇలాంటి కార్యక్రమాలు 28 వరకూ నిర్వహించాం.

– అనుమకొండ సునీల్ కుమార్, అధ్యక్షులు,
ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్

ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం



పంచభూతాలైన గాలి, నింగి, నేల, నీరు, నిప్పు ఇవన్నీ కాలుష్యపు కాసారంలో నలుగుతున్నాయి. పీల్చే గాలి మొదలు, ప్రతి ఒక్కటీ కలుషితం అవుతోంది. జీవ వైవిధ్యం కొరవడుతోంది. మానవాళికి ముప్పు తరుముకొస్తోంది. కాలుష్యాన్ని తరిమి... భవిష్యత్తు తరాల వారికి చక్కటి పర్యావరణాన్ని అందించేందుకు సమిష్టి కృషి అవసరం. ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పడినప్పుడే పర్యావరణాన్ని నిజంగా పరిరక్షించిన వాళ్ళం అవుతాం. ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. వాటికి ప్రత్యామ్నాయంగా స్టీల్, క్లాత్ వాడాలి.

– యు. సుశీల, బోటని లెక్చరర్,
ఎకో ఫ్రెండ్లీ క్లబ్

ప్రభుత్వాలూ కారణమే!



2024 పర్యావరణ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా సౌదీ అరేబియాలోని రియాద్‌లో నిర్వహిస్తున్నారు. భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తి... ఈ మూడు థీమ్‌లతో ఈ కార్యక్రమం జరుగుతోంది. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వాలే నాశనం అవ్వడానికి కారణమవుతుండటం బాధాకరం. పర్యావరణాన్ని కాపాడుకోడానికి భావిభారత పౌరులైన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనటం ఎంతో ముదావహం.

– టి. క్రాంతికిరణ్,
మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం

గార్డెనింగ్‌తో పర్యావరణ పరిరక్షణ



పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. మొక్కల్ని నాటడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించుకోవడానికి కృషి చేయాలి. ప్రతి ఇంట్లో ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో గార్డెనింగ్ చేయటానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మానవ మనుగడకు ఆధారమైంది పర్యావరణం. దానిని కాపాడాల్సిన భావిభారత పౌరులే. వంటింటి వ్యర్థాలతో మనం కంపోస్ట్ చేయటం ద్వారా కార్పొరేషన్‌కు భారం తగ్గించొచ్చు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల పుట్టిన రోజులకు మొక్కలు పంచి పెట్టడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు బీజం వేయాలి.

– ఏలూరి లీలాకుమారి, వన్ ఎర్త్ వన్ లైఫ్


చిత్రలేఖనం పోటీల్లో విజేతలు వీరే...

దాదాపు 200 మంది చిన్న పిల్లలు పర్యావరణం పరిరక్షణ అంశంపై పోటీల్లో పాల్గొనగా 29 మంది బహుమతులు గెల్చుకున్నారు. ఫోరం ఫర్ ఆర్టిస్ట్ బాధ్యులు అరసవిల్లి గిరిధర్, మల్లిక్, స్ఫూర్తి శ్రీనివాస్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ మహిళా విభాగం నాయకురాలు అరసవిల్లి సంధ్య ముఖ్య అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. ఎంబివికె బాధ్యులు యు.వి.రామరాజు తదితరులు పాల్గొన్నారు.

యడవల్లి శ్రీనివాసరావు

దలాల్ స్ట్రీట్‌లో కల్లోలం

- రూ.31లక్షల కోట్ల సంపద ఆవిరి
- సెన్సెక్స్ 4300 పాయింట్ల పతనం
- చరిత్రలోనే అతిపెద్ద నష్టం
- మదుపరి విలవిల
- ఎగ్జిట్ పోల్స్ అంచనాలు చేరని బిజెపి



ముంబయి : దలాల్ స్ట్రీట్‌లో అల్లకల్లోలం చోటు చేసుకుంది. సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో బిజెపి ఎగ్జిట్ పోల్స్ అంచనాలను చేరకపోవడం మార్కెట్లను తీవ్ర నిరాశకు గురి చేసింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం బిఎస్ఇ సెన్సెక్స్ 4300 పాయింట్ల పైగా పతనమయ్యింది. స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే ఎన్నికల ఫలితాల వేళ అత్యంత భారీ నష్టాలతో ముగియడం ఇదే తొలిసారి. ఉదయం ప్రారంభం నుంచే మార్కెట్లు నేల చూపులు చూశాయి. ఎన్నికల ఫలితాలు కొనసాగుతున్న క్రమంలో మార్కెట్లు మరింత ఎరుపెక్క సాగాయి. ఏ సమయంలోనూ పతనం ఆగలేదు. ఓ దశలో సెన్సెక్స్ ఆరు శాతం పైగా క్షీణించడంతో ఇన్వెస్టర్లు రూ.45లక్షల కోట్ల విలువ కోల్పోయారు. సెన్సెక్స్ ఉదయం 2,000 పాయింట్లకు పైగా నష్టంతో 76,286 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో రికార్డు స్థాయిలో 6,200 పాయింట్ల పైగా క్షీణించి 70,234 వద్ద కనిష్ఠానికి దిగజారింది. తుదకు 4,390 పాయింట్లు లేదా 5.74 శాతం పతనంతో 72,079కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 1,379 పాయింట్లు లేదా 5.93 శాతం నష్టంతో 21,884 వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో దాదాపు 1,900 పాయింట్ల మేర పతనమై 21,281 కనిష్టానికి పడిపోయింది. ఫలితం చూస్తుండగానే బిఎస్ఇ మార్కెట్ కాపిటలైజేషన్ 29.9 లక్షల కోట్లు హరించుకుపోయి.. రూ.396 లక్షల కోట్లకు పరిమితమయ్యింది.

3,340 స్టాక్స్ 25% క్షీణత

సెన్సెక్స్–30 సూచీలో ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్, ఎల్అండ్‌టి, ఇండుస్‌ఇండ్ బ్యాంక్, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, రిలయన్స్, ఐసిఐసిఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ సూచీలు 6 శాతం నుంచి 15 శాతం వరకు పతనమయ్యాయి. హెచ్‌యూఎల్, నెస్లే ఇండియా, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్, ఏషియన్ పెయింట్స్, సన్ ఫార్మా షేర్లు మాత్రమే లాభాల్లో స్థిరపడ్డాయి. బిఎస్‌ఇలో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు సైతం ఇంట్రాడే ట్రేడింగ్‌లో 12 శాతం వరకు నష్టపోగా.. తుదకు 8 శాతం పతనంతో ముగిశాయి. బిఎస్ఇలో 3,340 స్టాక్స్ ఏకంగా 25 శాతం మేర క్షీణించాయి. కేవలం 498 స్టాక్స్ మాత్రమే స్వల్ప లాభాలను నమోదు చేశాయి. 694 స్టాక్స్ లోహర సర్క్యూట్‌ను తాకాగా.. 292 స్టాక్స్ 52 వారాల కనిష్టానికి దిగజారగా.. మరో 100 స్టాక్స్ యథాతథంగా నమోదయ్యాయి.

బిజెపి అనుకూల మీడియా సంస్థలు, ఏజెన్సీల ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వాస్తవ ఫలితాలకు, ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఉండటం మార్కెట్లలో ఆందోళనలు రేపాయని బ్రోకర్లు పేర్కొన్నారు. ఎన్‌డిఎకు 350 మేర స్థానాలు రావొచ్చనే అంచనాలు వాస్తవ రూపంలో 300 కూడా దాటకపోయే సారికి అమ్మకాల ఒత్తిడితో సూచీలు తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నాయని విశ్లేషించారు. మరోవైపు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు మించి ఇండియా కూటమి మెరుగైన ఫలితాలను సాధించడం విశేషం.

కుప్పకూలిన అదానీ, అంబానీ స్టాక్స్

మార్కెట్ల కల్లోలంలో అదానీ, అంబానీ స్టాక్స్ కుప్పకూలాయి. అదానీ గ్రూపులోని కీలక కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ 19.62 శాతం పతనమై రూ.2,930కి పడిపోగా.. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ స్టాక్ 21 శాతం నష్టపోయి రూ.1,251 వద్ద పరిమితమయ్యింది. ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ 7.5 శాతం పతనమయ్యింది. రిలయన్స్ సూచీల్లో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్ల సంపద రూ.1.27 లక్షలు తుడుచుకు పెట్టుకుపోయింది. జూన్ 3న బిఎస్ఇలో రిల్ షేర్ రూ.3,029కు చేరి.. 20.44 లక్షల కోట్ల మార్కెట్ విలువ నమోదు చేసింది. తాజాగా ఇది రూ.18.99 లక్షల కోట్లకు పడిపోయింది.

కంపెనీ	పతనం (%)
అదానీ పోర్ట్స్ అండ్ సెజ్	21.40%
అదానీ ఎనర్జీ సొల్యూషన్స్	20%
అదానీ ఎంటర్‌ప్రైజెస్	19.07%
అదానీ పవర్	17.55%
అంబుజా సిమెంట్స్	16.10%
అదానీ టోటల్ గ్యాస్	18.53%
అదానీ గ్రీన్ ఎనర్జీ	19.43%
ఎన్‌డిటివి	19.25%
ఎసిసి	15.01%
అదానీ విల్మర్	9.99%

టిడిపి శ్రేణుల హల్‌చల్

- వైసిపి నాయకుల ఇళ్లు, కార్యాలయాలపై దాడులు

ప్రజాశక్తి – యంత్రాంగం

ఎన్నికల ఫలితాల అనంతరం టిడిపి నాయకులు హల్‌చల్ చేశారు. వైసిపి నాయకుల ఇటిపైనా, వారి కార్యాలయాలపైనా దాడులకు పాల్పడ్డారు. కూటమి విజయం ఖరారుతో టిడిపి శ్రేణులు కక్ష సాధింపు చర్యలు చేపట్టాయి. భద్రతా సిబ్బంది కళ్లు గప్పి చట్ట వ్యతిరేక పనులు చేశాయి. రాష్ట్రంలో అక్కడక్కడ దాడులతో ఉద్రిక్తత చోటుచేసుకున్నాయి.

కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని మాజీ మంత్రి పేర్ని నాని ఇంటి వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. రామానాయుడు సెంటర్ వద్ద ఉన్న పేర్ని నాని ఇంటిపై కొందరు టిడిపి, జనసేన కార్యకర్తలు రాళ్ళు విసిరారు. మాజీమంత్రి రజిని కార్యాలయంపై రాళ్లు రువ్వారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కార్యాలయంపై కూడా దాడి జరిగింది. కార్యాలయంలోని కుర్చీలు, కిటికీ అద్దాలు, కంప్యూటర్లు పగిలిపోయాయి. గేటు వద్ద ఉన్న కటౌట్లను కూల్చివేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోను కింద పడేసి పగులగొట్టారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో మెరకవీధిలోని వైఎస్ఆర్‌సిపి ప్రధాన కార్యాలయం, బస్ స్టాండ్ సమీపంలోని అన్న క్యాంటీన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు అన్న క్యాంటీన్ భవనంలోని వస్తువులు ధ్వంసం చేశారు. విశాఖ రుషికొండపై వైసిపి ప్రభుత్వం నిర్మించిన భవనాలపై మంగళవారం ఉదయం ఎన్నికల ఫలితాలు వెలువడుతుండగానే టిడిపి జెండాలు ఎగరడం కలకలం రేపింది.

ఎన్నికల ఫలితాలు కూటమికి సానుకూలంగా వస్తుండడంతో కొంతమంది వ్యక్తులు భద్రతా సిబ్బంది కళ్లుగప్పి భవనాలపైకి చేరారు. టిడిపి జెండాలు ఎగరవేసి హల్‌చల్ చేశారు.

టీమిండియాకు తొలి పరీక్ష

- నేడు ఐర్లాండ్‌తో తొలి పోరు
- రాత్రి 8.00గం॥ల నుంచి



న్యూయార్క్: టి20 ప్రపంచకప్‌లో టీమిండియా నేడు తొలి పరీక్షను ఎదుర్కోనుంది. న్యూయార్క్‌లోని నసావు కౌంటీ స్టేడియంలో జరిగే గ్రూప్–ఎ తొలి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా ఐర్లాండ్‌తో తలపడనుంది. గ్రూప్‌లో ఈ రెండు జట్లు తొలి లీగ్‌లో తలపడడం ఇదే ప్రథమం. ఈ గ్రూప్‌లో ఉన్న అమెరికా జట్టు తొలి లీగ్ మ్యాచ్‌లో కెనడాపై భారీ విజయాన్ని నమోదు చేసుకొని అగ్రస్థానంలో ఉంది. ఈక్రమంలో టీమిండియా తన తొలి లీగ్ మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై తప్పక గెలవాల్సిన ఉంది. మరోవైపు భారతజట్టు తన రెండో గ్రూప్ లీగ్ మ్యాచ్‌ను 9న పాకిస్తాన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ టికెట్లన్నీ ఇప్పటికే హాట్‌కేకుల్లా అమ్ముడైన సంగతి తెలిసిందే. టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లోనూ పటిష్ఠంగా కనబడుతోంది. ఐర్లాండ్‌పై ఏమాత్రం అశ్రద్ధ చూపినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. కోహ్లి, రోహిత్ శర్మ, జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్‌తోపాటు ఆల్‌రౌండర్లు జడేజా, హార్దిక్ పాండ్యా బ్యాటింగ్‌లో రాణించాల్సి ఉంది. ఇక బౌలింగ్‌లో బుమ్రా, అర్ష్‌దీప్, సిరాజ్, చాహల్ రాణిస్తే భారత్‌కు గెలుపు నల్లేరుమీద నడకే.

ఉగాండాపై ఆఫ్ఘనిస్తాన్ గెలుపు

టి20 ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు బోణీ కొట్టింది. మంగళవారం ఉగాండాపై 125పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. గ్రూప్–సి లీగ్ మ్యాచ్‌లో భాగంగా ఉగాండాతో జరిగిన మ్యాచ్‌లో ఫారూఖీ బౌలింగ్‌లో ఐదు వికెట్లతో చెలరేగడంతో ఆఫ్ఘన్ విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘన్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదువికెట్ల నష్టానికి 183పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. పవర్‌ప్లే 6 ఓవర్లు ముగిసేసరికి ఆఫ్ఘన్‌జట్టు 66 పరుగులు చేసింది. ఓపెనర్ గుర్బాజ్(76), జద్రాన్ (70) తొలివికెట్‌కు 14.3ఓవర్లలో 154పరుగుల పునాదిని వేశారు. ఆ తర్వాత నబీ(14నాటౌట్) రాణించినా.. నజ్మతుల్లా(2), గులాబుద్దీన్(4), అజ్మతుల్లా(5) నిరాశపరిచారు. ఉగాండా బౌలర్లు కాస్మజ్, మసాబాకు రెండేసి, రాంజానీకి ఒక వికెట్ దక్కాయి. అనంతరం ఆఫ్ఘన్ బౌలర్ ఫారూఖీ(5/9) దెబ్బకు ఉగాండా జట్టు 58పరుగులకే ఆలౌటైంది. నవీన్, రషీద్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఫారూఖీకి లభించింది.

సెమీస్‌కు గాఫ్, స్వైటెక్

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్



కోకా గాఫ్



స్వైటెక్

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్ సెమీఫైనల్లోకి టాప్‌సీడ్ ఇగా స్వైటెక్, అమెరికా సంచలనం కోకా గాఫ్ ప్రవేశించారు. మంగళవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో స్వైటెక్ 6–0, 6–2తో సునాయాసంగా వోంద్రుసోవా(చెక్)ను చిత్తుగా ఓడించి సెమీస్‌కు చేరింది. మరో క్వార్టర్స్‌లో అమెరికా సంచలనం గాఫ్ సృష్టించింది. క్వార్టర్‌ఫైనల్లో అన్స్ జబీర్‌పై తొలి సెట్‌లో ఓడినా.. ఆ తర్వాత రెండు సెట్లలో విజయం సాధించి సెమీస్‌కు చేరింది. మంగళవారం జరిగిన క్వార్టర్స్‌లో 3వ సీడ్ గాఫ్ 4–6, 6–2, 6–3తో అన్స్ జబీర్(ట్యునీషియా)పై విజయం సాధించింది. గత ఏడాది యుఎస్ ఓపెన్ టైటిల్ నెగ్గి తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను కైవసం చేసుకున్న గాఫ్ అదే జోరుకు ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌లోనూ చూపింది. దీంతో వరుసగా రెండో ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ సెమీస్‌కు చేరింది. గురువారం జరిగే సెమీస్‌లో టాప్‌సీడ్ ఇగా స్వైటెక్(పోలండ్)తో తలపడనుంది.

సెమీస్‌కు సిన్నర్..

ఇక పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లోకి 2వ సీడ్, ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్ ప్రవేశించాడు. మంగళవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో సిన్నర్ 6–2, 6–4, 7–6(7–3)తో 10వ సీడ్, డిమిట్రోవ్(బల్గేరియా)ను చిత్తుచేశాడు. తొలిరెండు సెట్‌లను సునాయాసంగా నెగ్గిన సిన్నర్‌కు మూడోసెట్‌లో అనూహ్య ప్రతిఘటన ఎదురైంది. అయినా సిన్నర్ తన అనుభవాన్నంతా రంగరించి ఈ మ్యాచ్‌ను కైవసం చేసుకున్నాడు. ఇక క్వార్టర్‌ఫైనల్లోకి 4వ సీడ్, జర్మనీకి చెందిన ఆండీ జ్వెరేవ్ ప్రవేశించాడు. ఐదుసెట్ల హోరాహోరీ పోరులో జ్వెరేవ్ 13వ సీడ్ రూనె(డెన్మార్క్)ను ఓడించాడు. హోరాహోరీగా సాగిన ప్రి క్వార్టర్స్ పోటీలో జ్వెరేవ్ 4–6, 6–1, 5–7, 7–6(7–4), 6–2తో రూనేను ఓడించాడు. క్వార్టర్‌ఫైనల్లో జ్వెరేవ్ 11వ సీడ్ డి–మినర్(ఆస్ట్రేలియా)తో తలపడనున్నాడు.



లక్ష్యసేన్, ప్రియాన్షు శుభారంభం

ఇండోనేషియా ఓపెన్

జకార్తా: ఇండోనేషియా ఓపెన్‌లో భారత షట్లర్లు శుభారంభం చేశారు. మంగళవారం జరిగిన సింగిల్స్ పోటీల్లో లక్ష్యసేన్, ప్రియాన్షు రాజవత్‌తోపాటు మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ–గాయత్రి గోపీచంద్ జంట విజయం సాధించారు. లక్ష్యసేన్ 21–12, 21–17తో సునేయమా(జపాన్)పై, ప్రియాన్షు 21–17, 21–12తో భారత్‌కే చెందిన హెచ్ఎస్ ప్రణయ్‌పై గెలిచి రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లారు. మరో సింగిల్‌లో కిరణ్ జార్జి మూడుసెట్ల హోరాహోరీ పోరులో వెంగ్(చైనా) చేతిలో పోరాడి ఓడాడు. కిరణ్ జార్జి 21–11, 10–21, 20–22తో వెంగ్ చేతిలో ఓడాడు. ఇక మహిళల డబుల్స్‌లో త్రీసా–గాయత్రి జంట 21–15, 21–11తో చైనీస్ తైపీ జంట చేతిలో వరుససెట్లలో నెగ్గి రెండోరౌండ్‌కు చేరారు. ఇక మహిళల సింగిల్స్‌లో నేడు పివి సింధు చైనీస్ తైపీకి చెందిన వాంగ్–సూతో, ఆకర్షీ కశ్యప్ థాయ్‌లాండ్‌కు చెందిన ఇంటనాన్‌తో తొలిరౌండ్‌లో పోటీపడనున్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68